# తెలుగు బైబిలు అనువాదాలు : భాషాపరిశీలన

పరిశోధన

ప్రత్తిపాటి ముత్తయ్య

పర్యవేక్షణ

పరిమి రామనరసింహం

తెలుగులో పిఎచ్. డి. పట్టా కొరకు
యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వారికి సమర్పించిన
సిద్ధాంతగ్రంథం

నవంబరు 1996

# *telugu baibilu anuvādālu : bhāṣā pariśīlana*


*Researcher*
*PRATHIPATI MUTHAIAH*

*Supervisor:*
*PARIMI RAMANARASIMHAM*



*Thesis Submitted to the University of Hyderabad*
*for the award of the Degree of*
***DOCTOR OF PHILOSOPHY***
***in TELUGU***

*November 1996*

Department of Telugu
School of Humanities
University of Hyderabad
HYDERABAD 500 046

Date: 12 ~~November~~ December 1996

This is to certify that I, PRATHIPATI MUTHAIAH, have carried out the research work embodied in the present thesis for the full period prescribed under Ph.D. Ordinance of the University.

I declare to the best of my knowledge that no part of the thesis was earlier submitted for the award of research degree of any University.

PRATHIPATI MUTHAIAH
Regn. No. 5846

12/12/96
P. RAMANARASIMHAM
Research Supervisor

18/12

Head
Department of Telugu

Dr R. SRIHARI
Professor and Head
Department of Telugu
University of Hyderabad
Central University Post
HYDERABAD 500 134

Dean
School of Humanities
University of Hyderabad

DEAN
SCHOOL OF HUMANITIES,
University of Hyderabad,
Hyderabad-500 134.

DEDICATED

to

THE UNITED BIBLE SOCIETIES,

WILLIAM CAREY

and

THE BIBLE SOCIETY OF INDIA

# కృతజ్ఞతలు

పరిశోధనలో చేరినది మొదలు నేటిదాకా తమ అమూల్యమైన కాలాన్ని వినియోగించి ఎప్పటికప్పుడు విలువైన సలహాలనిస్తూ, సిద్ధాంత గ్రంథానికి రూపు దిద్ది పర్యవేక్షించిన మా గురుదేవులు పరిమి రామనరసింహం గారికి,

పరిశోధన సమస్య ఎంపికలో సహాయపడిన నా ఎమ్. ఫిల్. గురువుగారు ముదిగొండ వీరభద్రయ్య గారికి, తెలుగు శాఖ అధ్యక్షులు రవ్వా శ్రీహరి గారికి ఇతర అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి,

చారిత్రిక భాషా సమస్యలను వివరించిన మానవీయ విభాగం డీన్ కె. కె. రంగనాథాచార్యులు గారికి,

హెబ్రీ భాషా విషయాలను వివరించిన బాబూరావు గారికి, గ్రీకు భాషా విషయాలను వివరించిన ఫా. జోజి రెడ్డి (ఎస్.జె) గారికి,

బైబిల్ సొసైటి ఆఫ్ ఇండియా, బెంగుళూరు లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసిన ట్రాన్స్‌లేషన్ డిపార్ట్‌మెంట్ డైరెక్టరు జి. డి. ఎ. ప్రసాద్ గారికి,

క్రైస్తవ సాహిత్య, భాషా విషయాలపై పరిశోధన చేసేవారికి దిక్సూచిగా ఉపకరించే సమాచార నిధి వంటి గ్రంథాన్ని రచించి నా పరిశోధన మార్గాన్ని సుగమం చేసిన మా మాస్టారు కృపాచారి గారికి,

పరిశోధన కాలంలో అనేక భాషాశాస్త్ర సందేహాలను తీర్చిన మహామహులు భద్రిరాజు కృష్ణమూర్తి గారికి, కొత్తపల్లి వీరభద్ర రావు గారికి, తూమాటి దొణప్ప గారికి, బూదరాజు రాధాకృష్ణ గారికి, చేకూరి రామారావు గారికి, బి. రామకృష్ణారెడ్డి గారికి, కేతు విశ్వనాథరెడ్డి గారికి, జి. ఉమామహేశ్వర రావు గారికి,

అనువాద సిద్ధాంతపరమైన సమస్యలను వివరించిన బాపూజీ గారికి, ఉదయ నారాయన సింగ్ గారికి, గోవిందరాజ్ భట్టరాయ్ గారికి, కృపానందం గారికి,

క్షేత్ర పరిశీలన దశలో పలు విధాలుగా సహాయపడిన ఆయా గ్రంథాలయాల సిబ్బందికి, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ గ్రంథాలయంలోని తెలుగు బైబిలు గ్రంథాలకు సంబంధించిన సమాచారాన్ని ఉత్తరాల ద్వారా అందించి ఆ గ్రంథాలయపు బైబిలు సొసైటిస్ విభాగాధికారి ఎలెన్ ఎఫ్. జెన్సన్ గారికి,

కొలకలూరి ఇనాక్ గారికి, అక్కిరెడ్డి గారికి, ఎండ్లూరి సుధాకర్‌అన్నకు, గాబ్రియేల్, ఆశీర్వాదం గార్లకు, ఆదరంగా పలకరిస్తూ అనేక సందర్భాలలో సహాయపడిన చరిత్ర శాఖ అధ్యక్షులు ఎ. రామకృష్ణ గారికి,

వాత్సల్యాన్ని పంచియిచ్చే సీతాదేవి, ఆశీర్వాదం గార్లకు, మా మేడం లీలాకుమారి గారికి,

బి. చంద్రశేఖర రావు, చింతా వెంకటేశ్వర రావు, ప్రసన్న కుమార్ అన్నలకు, బైబిలు వాక్యాలను ఓపికతో శ్రద్ధగా కార్డులమీద రాసిపెట్టిన ఎస్తేర్ రాజకుమారికి, మేరి రాణికి, మరీ ముఖ్యంగా బాలూకి, నారికి, దినకర్‌కి, బుజ్జికి,

సిద్ధాంత గ్రంథాన్ని ముచ్చటగా కంప్యూటర్ మీద తీర్చిదిద్దిన మిత్రులు రాజేశ్వర శర్మ గారికి,

ఎన్నోవిషయాలలో సహకరించిన మురళికి, రెవరెండ్స్. థియోఫిలస్,జెర్మియా, అరుణ్ రావు, మరనాత రావు, ఎక్టర్ మోజెస్, ఫాదర్. జోజయ్య, అరుళ్‌రాజాగార్లకూ, హైయ్యర్ పాల్, సామ్యూల్ పాస్టర్లకూ, విన్సెంట్ బండారు గారికి

నా నేపాలీ కుటుంబ మిత్రులైన గోవిందరాజ్ భట్టరాయ్, అంజనా అవస్తి, జయరాజ్ అవస్తి గార్లకు,

కలకత్తా (సెరంపూరు) లో సహాయపడిన సునీల్ ఖాను గారికి, గ్రేస్ అక్కకు,

పరిశోధన కాలంలో ఫెలోషిప్ రూపంలో ఆర్థిక సహాయం అందించిన యు. జి. సి. వారికి, కేంద్రీయ విశ్వవిద్యాలయ అధికార్లకు, నా స్నేహితులందరికి,

మా కుటుంబ సభ్యులందరికి, మా అమ్మ రామతులసమ్మకు, నాన్న ప్రత్తిపాటి సాహెబ్‌కూ,

నా

నమస్సుమాంజలులు.



# విషయ సూచిక


| | |
|---|---|
| 1. పరిచయం | 1 |
| 2. తెలుగు బైబిలు అనువాదాల చరిత్ర | 23 |
| 3. తెలుగు బైబిలు అనువాదాలు : చారిత్రకవర్ణనాత్మక భాషాంశాలు | 47 |
| 4. మత పరిభాష : సమానార్థకత్వ విశ్లేషణ | 83 |
| 5. వాక్యగత సమస్యలు | 165 |
| 6. పర్యాలోకనం | 201 |
| ఉపయుక్త గ్రంథ సూచి | 209 |

# మొదటి అధ్యాయం

# పరిచయం

# 1. పరిచయం

## తెలుగు

తెలుగు ద్రావిడ భాషా కుటుంబంలోని మధ్య ద్రావిడ ఉపకుటుంబానికి చెందినది. జనసంఖ్యలో భారత దేశంలోని భాషలలో దీనిది రెండవ స్థానం. నేటి జనాభా దాదాపు ఎనిమిది కోట్లు. ఈ భాషలో ప్రధానంగా నాలుగు ప్రాంతీయ మాండలిక భేదాలున్నాయి. "అవి: (1) పూర్వ మండలం (కళింగ దేశం : శ్రీకాకుళ, విశాఖపట్నం జిల్లాలు), (2) దక్షిణ మండలం (రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు), (3) ఉత్తర మండలం (తెలంగాణా; మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లో కోస్తా రాయలసీమలను ఆనుకొన్న తాలూకాలు ఆయా భాషా మండలాల్లో కలుస్తాయి), (4) మధ్యమండలం (ఉభయ గోదావరులు, గుంటూరు, కృష్ణా జిల్లాలు)." (కృష్ణమూర్తి 1979 : 398). ఈ భాషకు చారిత్రకంగా అంధ్ర, ఆంధ్ర, అంధక, తెనుంగు, తెనుఁగు, తెలుంగు, తెలుఁగు, త్రిలింగ, వడగు, వడుగ, జెంతూ, జెంతియో మొదలైన పేర్లున్నాయి. వీనిలో అంధ్ర, ఆంధ్ర, త్రిలింగ అనేవి సంస్కృత పదాలు కాగా అంధక అనేది ప్రాకృత భాషా పదం. వడగు, వడుగ తమిళ పదాలు. జెంతూ, జెంతియో అనేవి స్పానిష్ భాషా పదాలు. వీటిలో త్రిలింగ శబ్దం ఈ భాషా వ్యవహార ప్రాంతంలో గల శ్రీశైలం, ద్రాక్షారామం, కాళేశ్వరం అనే మూడు శైవ క్షేత్రాలలోని శివలింగాల పరంగా ఏర్పడ్డదని పదమూడవ శతాబ్దికి చెందిన విద్యానాథుడు తన *ప్రతాపరుద్రీయం*లో పేర్కొన్నాడు. తమిళంలో వడక్కు అంటే ఉత్తరదిక్కు అని అర్థం. తమిళ దేశానికి ఉత్తరాన గల భాష అనే అర్థంలో వడగు, వడుగ అనే తమిళ పదాలు ఏర్పడ్డాయి. స్పానిష్ భాషా పదాలైన జెంతూ, జెంతియోలను గురించి దొణప్ప గారు ఈ విధంగా తెలిపారు: "జెంతు: తెలుఁగు వాఁడు. తెలుఁగు భాష - బు. జెంతియ: క్రైస్తవేతరుఁడు; అవిశ్వాసి. స్పా. జెంతీల్: క్రైస్తవేతరుఁడు. బుడతకీచుల వ్రాఁతలలో 'జెంతు' పదము హిందువులు అనునర్థమున ప్రయుక్తము. తెలుఁగను పరిమితార్థమున ప్రయుక్తమగుట

ఇంగ్లీషు రికార్డులయందే. విలియం బ్రౌను తన నిఘంటువునకు వ్రాసిన ఉపోద్ఘాతములో తెలుగు భాష అను నర్థములో 'జెంతు' మాటను పలు తడవలు వాడినాఁడు." (దొణప్ప 1972: 273) తెలుఁగు త్రిలింగ శబ్ద భవమని చెప్తూ పధ్నాలుగవ శతాబ్దికి చెందిన లాక్షణికుడు విన్నకోట పెద్దన తన కావ్యాలంకార చూడామణిలో ఇట్లా అన్నాడు:

> ధర శ్రీపర్వత కాళే
> శ్వర దాక్షారామ సంజ్ఞ వఱలు త్రిలింగా
> కరమగుట నంధ్ర దేశం
> బరుదారఁ ద్రిలింగదేశమనఁ జనుఁ గృతులన్
> తత్త్రిలింగ పదము తద్భవంబగుటచేఁ
> దెలుఁగు దేశమనఁగఁ దేట పడియె
> వెనుకఁ దెనుఁగు దేశమును నండ్రు కొందఱు
> బ్యాస పంచగతులఁ బరఁగుచుండు.

'తెనుఁగు' దిగ్వాచి అని, (తమిళంలో 'తెన్' అంటే దక్షిణం. తెలుగులో కూడా, తెమ్మెర, తెన్నేరు వంటి పదబంధాలలో తెన్ అంటే దక్షిణం అనే అర్థం.) దక్షిణ దేశపు భాష అనే అర్థంలో వాడబడిందనీ, ల-న ల వినిమయం వల్ల తెనుఁగు తెలుఁగుగా మారిందని గంటి జోగిసోమయాజి గారు వివరించారు. (జోగిసోమయాజి 1947 : 29-32)

తెలుగు అజంత భాష. పాశ్చాత్యులు ఈ భాషను Italian of the East అని కొనియాడారు.

## బైబిలు

బైబిలు అనే పదానికి 'అనేక పుస్తకాల సముదాయం' అని అర్థం. గ్రీకు భాష లో 'బిబ్లస్'(Biblus) అంటే పుస్తకం. దీనికి బహువచన రూపం 'బిబ్లియా'(Biblia). "బైబిలు అనే పేరు అధికారికంగా క్రీ.శ.5వ శతాబ్దంలో గ్రీకు గుళ్ళలోని ఫాదరీలు నామకరణం చేసినట్టు తెలుస్తుంది." (కృపాచారి 1988 : 68) బైబిలులో ఉన్న మొత్తం 'పుస్తకా'ల సంఖ్య 66. వీటిని రెండు విభాగాలుగా చేసి మొదటి 39 పుస్తకాలను పాత నిబంధన అని, తక్కిన 27 పుస్తకాలను కొత్తనిబంధన అని పేర్లు పెట్టారు. క్రీ.శ. 1250 వ సంవత్సరంలో స్టీవెన్సు అనే పండితుడు అధ్యాయ విభజన చేయగా

క్రీ.శ 1555 లో కార్డినల్ హ్యూగో మూలగ్రంథ వాక్య విధేయంగా ఆంగ్ల బైబిలు లోని వాక్యభాగాలకు క్రమసంఖ్యలను నిర్దేశించాడు.

బైబిలు గ్రంథ రచన పశువుల పలుచని చర్మాల (vellum) పైన, అల్లిన జమ్ము (papyrus) పైన రాశారు. బైబిలు లోని కొన్ని వాక్యాలు ఈవిషయాన్ని నిర్ధారిస్తాయి. ఉదాహరణకు పశుచర్మం మీద రాసినట్లుగా ఎజ్రా 1:2 లోనూ, ఎస్తేరు 6:1 లోనూ, రెండవ తిమోతి 4:13 లోనూ, లూకా 4:20 లోనూ; అల్లిన జమ్ము మీద రాసినట్లుగా రెండవ యోహాను 12 లోనూ, నిర్గమ 24:4 లోనూ, యెషయా 19:6 లోనూ కనిపిస్తుంది. ఈజిప్టులో క్రీస్తు పూర్వం 4000 సంవత్సరాల నుండి ఈ లేఖన పద్ధతి వాడుక లోఉంది. బైబిలు లోని మొదటి భాగాన్ని (పాతనిబంధన) హెబ్రీ భాషలో రాసినప్పటికి, ఎజ్రా 4:8, 6:18, 7:12-16; యిర్మియా :10:11; దానియేలు: 2:4, 7:28 లలో కొంత కల్దీయ మాండలికమైన అరమెయిక్ కూడా కలిసింది. రెండవ భాగాన్ని (కొత్తనిబంధన) గ్రీకు భాషలో రాశారు.

ఈ బైబిలు గ్రంథం లోని పుస్తకాలను ప్రొటెస్టంటు, కాథలిక్ శాఖల వారు వేరువేరుగా గ్రహించారు. ఇందువల్ల ఈ రెండుశాఖల బైబిలులలోని పుస్తకాల లో కొన్ని తేడాలు కనిపిస్తున్నాయి.

ప్రొటెస్టంటు శాఖ వారి పాతనిబంధనలోని పుస్తకాలపేర్లు:

1. ఆదికాండము (Genesis)
2. నిర్గమకాండము (Exodus)
3. లేవీయ కాండము (Leviticus)
4. సంఖ్యాకాండము (Numbers)
5. ద్వితీయోపదేశ కాండము (Deuteronomy)
6. యెహోషువ (Joshua)
7. న్యాయాధిపతులు (Judges)
8. రూతు (Ruth)
9. సమూయేలు మొదటి గ్రంథము (I Samuel)
10. సమూయేలు రెండవ గ్రంథము (II Samuel)
11. రాజులు మొదటి గ్రంథము (I Kings)
12. రాజులు రెండవ గ్రంథము (II Kings)

13. దినవృత్తాంతములు మొదటి గ్రంథము (I Chronicles)
14. దినవృత్తాంతములు రెండవ గ్రంథము (II Chronicles)
15. ఎజ్రా (Ezra)
16. నెహెమ్యా (Nehemiah)
17. ఎస్తేరు (Esther)
18. యోబు గ్రంథము (Job)
19. కీర్తనల గ్రంథము (Psalms)
20. సామెతలు (Proverbs)
21. ప్రసంగి (Ecclesiastes)
22. పరమగీతము (Song of Solomon)
23. యెషయా గ్రంథము (Isaiah)
24. యిర్మీయా గ్రంథము (Jeremiah)
25. విలాప వాక్యములు (Lamentations)
26. యెహెజ్కేలు (Ezekiel)
27. దానియేలు (Daniel)
28. హోషేయ (Hosea)
29. యోవేలు (Joel)
30. ఆమోసు (Amos)
31. ఓబద్యా (Obadiah)
32. యోనా (Jonah)
33. మీకా (Micah)
34. నహూము (Nahum)
35. హబక్కూకు (Habakkuk)
36. జెఫన్యా (Zephaniah)
37. హగ్గయి (Haggai)
38. జెకర్యా (Zechariah)
39. మలాకి (Malachi)

ప్రొటెస్టంటు శాఖ వారి కొత్త నిబంధనలోని పుస్తకాల పేర్లు:

1. మత్తయి సువార్త (Matthew)

2. మార్కు సువార్త (Mark)
3. లూకా సువార్త (Luke)
4. యోహాను సువార్త (John)
5. అపోస్తలుల కార్యములు( The Acts)
6. రోమీయులకు పత్రిక(Romans)
7. కొరింథీయులకు మొదటి పత్రిక (I Corinthians)
8. కొరింథీయులకు రెండవ పత్రిక (II Corinthians)
9. గలతీయులకు పత్రిక (Galatians)
10. ఎఫెసీయులకు పత్రిక (Ephesians)
11. ఫిలిప్పీయులకు పత్రిక (Philippians)
12. కొలస్సీయులకు పత్రిక(Colossians)
13. థెస్సలోనికయులకు మొదటిపత్రిక (I Thessalonians)
14. థెస్సలోనికయులకు రెండవ పత్రిక(II Thessalonians)
15. తిమోతికి మొదటి పత్రిక( I Timothy)
16. తిమోతికి రెండవ పత్రిక (II Timothy)
17. తీతుకు పత్రిక (Titus)
18. ఫిలేమోనుకు పత్రిక (Philemon)
19. హెబ్రీయులకు పత్రిక (Hebrews)
20. యాకోబు పత్రిక (James)
21. పేతురు మొదటి పత్రిక ( I Peter)
22. పేతురు రెండవ పత్రిక ( II Peter)
23. యోహాను మొదటి పత్రిక (I John)
24. యోహాను రెండవ పత్రిక (II John)
25. యోహాను మూడవ పత్రిక (III John)
26. యూదా పత్రిక (Jude)
27. ప్రకటన గ్రంథము (Revelation)

కాథలిక్ శాఖ వారి పాత నిబంధన లోని పుస్తకాల పేర్లు:

1. ఆదికాండము
2. నిర్గమకాండము

3.లేవీయకాండము
4.సంఖ్యాకాండము
5.ద్వితీయోపదేశకాండము
6. యెహోషువ
7.న్యాయాధిపతులు
8.రూతు
9.సమూవేలు మొదలిగ్రంథము
10.సమూవేలు రెండవ గ్రంథము
11.రాజులు మొదలిగ్రంథము
12.రాజుల రెండవ గ్రంథము
13.రాజుల దినచర్య మొదలి గ్రంథము
14.రాజుల దినచర్య రెండవ గ్రంథము
15. ఎజ్రా
16. నెహెమ్యా
17.తోబీతు
18.యూదితు
19.ఎస్తేరు
20.మక్కబీయులు మొదలి గ్రంథము
21.మక్కబీయులు రెండవ గ్రంథము
22.యోబుగ్రంథము
23.కీర్తనలు
24.సామెతలు
25.ఉపదేశకుడు
26.పరమగీతము
27.సొలోమోను జ్ఞాన గ్రంథము
28.సీరాపుత్రుడైన యేసు జ్ఞాన గ్రంథము
29.యెషయా
30.యిర్మియా
31.విలాప గీతాలు
32.బారూకు

33.యెహెజ్కేలు
34.దానియేలు
35.హోషయ
36.యోవేలు
37.ఆమోసు
38.ఓబద్యా
39.యోనా
40.మీకా
41.నహూము
42.హబక్కూకు
43.జెఫన్యా
44.హగ్గయి
45.జెకర్యా
46.మలాకి

కాథలిక్ శాఖ వారి కొత్త నిబంధనలోని పుస్తకాలపేర్లు

1. మత్తయి సువార్త
2. మార్కుసువార్త
3. లూకాసువార్త
4. యోహాను సువార్త
5. అపోస్తలుల చర్యలు
6. రోమీయులకు వ్రాసిన 1వ లేఖ
7. కొరింతీయులకు వ్రాసిన 2వ లేఖ
8. గలతీయులకు వ్రాసిన లేఖ
9. ఎఫెసీయులకు వ్రాసిన లేఖ
10. ఫిలిప్పీయులకు వ్రాసిన లేఖ
11. కొలొస్సీయులకు వ్రాసిన లేఖ
12. తెస్సలోనిక ప్రజలకు వ్రాసిన 1వ లేఖ
13. తెస్సలోనిక ప్రజలకు వ్రాసిన 2వ లేఖ
14. తిమోతికి వ్రాసిన 1వ లేఖ

15. తిమోతికి వ్రాసిన 2వ లేఖ
16. తీతుకు వ్రాసిన లేఖ
17. ఫిలేమోనుకు వ్రాసిన లేఖ
18. హెబ్రీయులకు వ్రాసిన లేఖ
19. యాకోబు వ్రాసిన లేఖ
20. పేతురు వ్రాసిన 1వ లేఖ
21. పేతురు వ్రాసిన 2వ లేఖ
22. యోహాను వ్రాసిన 1 వ లేఖ
23. యోహాను వ్రాసిన 2 వ లేఖ
24. యోహాను వ్రాసిన 3 వ లేఖ
25. యూదావ్రాసిన లేఖ
26. యోహాను వ్రాసిన దర్శన గ్రంథము

కాథలిక్ శాఖ వారి తెలుగు బైబిలు లో పాతనిబంధనను 'పూర్వ నిబంధనము', కొత్తనిబంధనను 'నూత్ననిబంధనము' అంటారు. పాత, కొత్త నిబంధనలలోని 66 గ్రంథాలను ప్రామాణిక గ్రంథాలుగా యూదులు క్రీ.శ.మొదటి శతాబ్దంలోనే నిర్ధారించారు. పాత నిబంధనలో కొన్ని పుస్తకాలు అప్రమాణికాలు (Apocripha) గా కూడా నిర్ణయించారు. అవి:

1. మొదటి ఎస్ద్రాసు (I Esdras)
2. రెండవ ఎస్ద్రాసు (II Esdras)
3. తోబితు (Tobit)
4. జూదితు (Judith)
5. ఎస్తేరు (Rest of Esther)
6. సొలోమోను జ్ఞానం (Wisdom of Soloman)
7. సిరాకు కుమారుడైన ఏసు జ్ఞానం (Ecclesiasticus)
8. బారూకు(Baruch)
9. ముగ్గురు పవిత్ర బాలల పాటలు (Songs of the three holy children)
10. సూసన్న చరిత్ర (History of Susanna)
11. బేలు, డ్రాగనుల చరిత్ర(The History of Bel and Dragan)

12.మనస్సేను ప్రార్థన (Prayer of Manasses)

13. మక్కబీయులు మొదటి గ్రంథం. ( I Maccabees)

14. మక్కబీయులు రెండవ గ్రంథం. ( II Maccabees)

పై గ్రంథాలలోనించి రోమన్ కాథలిక్ శాఖ వారు1546 వ సంవత్సరం జరిగిన 'ట్రెంట్ సమావేశం' లో కొన్ని గ్రంథాలను స్వీకరించారు.1995 ఆరంభానికి బైబిలు 2123 ప్రపంచభాషలలో అనువాదం చేయబడింది.

## అనువాదం

'అనువాదం' సంస్కృతభాష నుంచి తెలుగులోకి ఆదానంగా వచ్చిన తత్సమ రూపం. అనువాద శబ్దం వద్- అనే ధాతువుకు అను అనే ఉపసర్గ -అ అనే ప్రత్యయం చేరి ఏర్పడింది. పూర్వం గురువులు బోధించిన పాఠాన్ని శిష్యులు తిరిగి అదే విధంగా పలకటం ద్వారా నేర్చుకునేవారు. ఇల్లా ఒకరు చెప్పినదాన్ని అదే విధంగా పలకటాన్ని అనువాదం అనేవారు. కాని నేడు ఇది ఆ అర్థంలో వాడబడటంలేదు. దీనికి సమానార్థకమైన ఆంగ్ల పదం *translation* కూడా చారిత్రకంగా ఇటువంటి అర్థ విపరిణామాన్ని పొందింది. ఈ ఆంగ్ల పదం లాటిను భాష నుంచి వచ్చింది. లాటిను భాషలో *trans* అంటే 'ఒకచోటినించి మరొక చోటికి' (across), *latus* అంటే 'తీసుకువచ్చినది' (carried) అని అర్థం (*The American Heritage Dictionary of the English Language*). అనువాదానికి *తర్జుమా*, *భాషాంతరీకరణ* అనే పదాలను కూడా సమానార్థకాలుగా వాడుతారు.

అనువాదం అంటే ఒక భాషలో ఒకరు చెప్పిన/రాసిన విషయాన్ని మరొక భాషలో చెప్పటం/రాయటం. ఇది భిన్న మాండలికాల మధ్య కూడా జరగవచ్చు. ఏ భాష నుంచి అనువాదం చేస్తున్నామో ఆభాషను మూలభాష(source language) అనీ, ఏ భాషలోకి అనువాదం చేస్తామో ఆ భాషను లక్ష్యభాష (target language) అని అంటారు.

### అనువాద నిర్వచనాలు

అనువాద సిద్ధాంత ప్రతిపాదకులు, అనువాద పరిశీలకులు అనువాదానికి అనేక నిర్వచనాలు ఇచ్చారు. వాటిలో కొన్ని ఇవి:

> "Translation is an operation performed on lan guages: a process of substituting a text in one language for a text in another." (Catford 1965 : 1)

'అనువాదం అనేది భాషల మీద జరిపే ఒక ప్రయోగం. ఒక భాషలో ఉన్న గ్రంథాన్ని మరొక భాషలోని గ్రంథం తో ప్రత్యమ్నాయీకరించే ప్రక్రియ'.

> "...the replacement of textual material in one language (SL)by equivalent textual material in another language (TL) "(Catford 1965:20)

అనువాదం అంటే మూలభాషలోని ఒక పాఠం స్థానంలో లక్ష్య భాషలో దానికి సమానార్థమైన పాఠ్యాన్ని ఉపయోగించటం

> "Translating consists in reproducing in the receptor language the closest natural equivalant of the source-language message, first in terms of meaning and secondly in terms of style" (Nida 1974:12)

'అనువాదం అంటేమూలభాషలోని విషయాన్ని అర్థానికి మొదటి ప్రాధాన్యాన్ని, శైలికి రెండవ ప్రాధాన్యాన్ని ఇస్తూ లక్ష్య భాషలోని అత్యంత సన్నిహిత సమానార్థక రూపంలోనూ ఆ భాషకు సహజమైన పద్ధతిలోనూ చెప్పటం.'

> " ... a craft consisting in the attempt to replace a written message and / or statement in one language by the same message and / or statement in another language." (New mark 1961:7)

'అనువాదం ఒక భాషలోని లిఖితసమాచారాన్ని మరొక భాషలోకి మార్చటం.'

> ".......translation' is the neutral term used for all tasks where the meaning of expressions in

> one language (the `source' language) is turned into the meaning of another (the `target' language) whether the medium is spoken, written or signed. (Crystal 1987:344)

ఒకభాష (మూలభాష) లో అభివ్యక్తమైన అర్థాన్ని మరొక భాష ( లక్ష్య భాష) లో లిఖిత రూపంలోగాని, వాగ్రూపంలోగాని, సంజ్ఞారూపంలో గానివ్యక్తంచేయటం అనే పనిని తెలిపే తటస్థ పదం 'అనువాదం'.

ఇలా అనేక నిర్వచనాలున్నాయి. అనువాదంలో భాష, భావం అత్యంతసహజంగా ఉండేటట్లు అనువాదకుడు ప్రయత్నించాలి. మూలవిధేయం అంటూ కృత్రిమ వాక్య నిర్మాణాలకు తావివ్వకూడదు. మూలభాషలో ఉన్నపారిభాషిక పదాలకు, జాతీయాలకు, నుడికారాలకు లక్ష్య భాషలో సన్నిహిత సమానార్థకాలను ఎన్నుకొని ప్రయోగించాలి. పదాలు (వాక్యాలు కూడా) భావాలకు వాహకాలు. అనువాదంలో అతి దగ్గర సమానార్థకాన్ని ఎన్నుకోటం అనేది ప్రధానమైన అంశం. ఇందులో పదానికి పదం అనే ఏకారపు పెడివాదానికి తావివ్వకూడదు. రెండు భాషలకు చెందిన సంస్కృతులను నుడికారాలను సాధికారంగానూ, పూర్తిగానూ అవగాహన చేసుకోగల్గిన వ్యక్తి మాత్రమే అనువాదకుడుగా రాణించగలడు. అందరికీ అర్థమయ్యేరీతిలో భాష సరళంగాఉండేట్లు కూడా అతడు జాగ్రత్త పడాలి. అనువాదంలో లక్ష్య భాషా వాక్యనిర్మాణాన్ని, సాంస్కృతిక, సాధారణ భాషా సమస్యలకు సన్నిహిత సమానార్థకాలను సహజత్వం కోల్పోకుండా ఉండేటట్లు చూసుకోవాలి. అనువాదానికి ఉద్దిష్ట పాఠకులను వారి స్థాయిని గుర్తించాలి. చక్కని నుడికారం, పాఠకులను చదివించ గలిగే శైలి కూడా ముఖ్యమైన అంశాలు.

## మత గ్రంథ అనువాదం

మతగ్రంథాలను అనువాదం చేయటం కత్తి మీద సాము వంటిది. విస్తృతమైన శాస్త్రవిజ్ఞానం, విభిన్న భాషలలో విశేషమైన పాండిత్యం కార్య దీక్ష, ఆ మతం పట్ల విశ్వాసం, నిశితదృష్టి ఈ పనికి ఎంతో ముఖ్యమైన అంశాలు. ఈమతగ్రంథానువాద ప్రక్రియ సాహిత్యానువాదంలో ఒక ప్రత్యేక వర్గానికి చెందుతుంది. పవిత్ర లేఖనాలు (The Holy Scrip-

tures) గద్యంలో రాసినా, పద్యంలో రాసినా ప్రత్యేక పరిభాషను కలిగి ఉండటం సర్వ సాధారణం. ఈ కారణం వల్లనే మత గ్రంథాలు ఇతర సాహిత్య గ్రంథాలకంటే ప్రత్యేకంగా పరిగణించ బడతాయి. ఈ గ్రంథాలలోని శైలి తనదైన వైశిష్ట్యాన్ని సంతరించుకొని ఉంటుంది. భాషకు, సమాజానికి, పర్యావరణానికి, వస్తువులకు, మతానికి చెందిన సంస్కృతులు ఇందులో ప్రముఖ పాత్రను కలిగిఉంటాయి.మూల గ్రంథంలోని 'మతపరిభాష'కు గల అర్థం విషయంలో ఎట్టి పరిస్థితులలోను రాజీ పనికి రాదు.

మత గ్రంథానువాదంలో అర్థానికి, వ్యవహార ప్రయోగానికి (pragmatics) సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. అర్థం తెలిసి వ్యవహార ప్రయోగంతెలియకున్నా, కేవలం వ్యవహార ప్రయోగం మాత్రమే తెలిసి అర్థగత పుష్టి లేకున్నా ఆ అనువాదం నిర్జీవం. అర్థం ప్రాణం వంటిది. వ్యవహార ప్రయోగం శరీరం. అనువాదకుడు ఒకచోట ఉన్న విజ్ఞానాన్ని మరొక చోటికి చేరవేసే బట్వాడా బంట్రోతు. సాహిత్య, సాంకేతిక, ఇతర అనువాదాల కంటె మత గ్రంథ అనువాదంలో ఈ రెండింటి పట్ల ఎక్కువ శ్రద్ధ అవసరం. వీటిలో ఏది లోపించినా ఆ అనువాదానికి అంగ వైకల్యం కలిగినట్లే. ఇవి మత గ్రంథ అనువాదకులు, అట్టి అనువాదం చేయించే వారు గుర్తుంచుకో వలసిన అతి ముఖ్యమైన అంశాలు

అనువాద దృష్టితో వాఙ్మయాన్ని ప్రధానంగా నాలుగు విభాగాలుచేయవచ్చు. అవి: అ) శాస్త్ర గ్రంథాలు, ఆ) మత గ్రంథాలు, ఇ) మత సిద్ధాంత ప్రచార గ్రంథాలు, ఈ) సాహిత్య గ్రంథాలు. వీటిలో శాస్త్ర గ్రంథాలు కేవలం శాస్త్రాంశాలను వస్తునిష్ఠతో వివరిస్తాయి. ఉదా. వైద్య గ్రంథాలు. మతగ్రంథాలు కేవలం మత సిద్ధాంతాలను మాత్రమే వివరిస్తాయి. ఇందులో కొంతమేరకు శాస్త్రాంశాలు కూడా ఉండవచ్చు. ఉదాహరణకు, మతగ్రంథాలలో వచ్చే సామాజిక నీతి పరమైన - దొంగతనం తప్పు అనీ, అసత్యం కూడదని చెప్పే అంశాలను గ్రహించవచ్చు. అటువంటి అంశాలను కొన్ని చిన్నచిన్న పిట్టకథల సాయంతో చెప్పటం కూడా జరుగుతుంది. ఉదా. బైబిలు, భగవద్గీత, ఖురాను, ఉపనిషత్తులు, పిటకాలు, మొదలైనవి. మతసిద్ధాంత ప్రచార గ్రంథాలు ఒక కథను ఆలంబనంగా చేసుకొని మత సిద్ధాంతాలను ఆనుషంగికంగా, ప్రస్తావిస్తాయి. ఉదా: మహాభారతం. సాహిత్య గ్రంథాలు కేవల కథా/ వస్తు ప్రాధాన్యంతో

నిర్మించ బడతాయి. ఉదా: రామాయణం.(తర్వాత కాలంలో ఇది మతంలో ప్రధానమైన గ్రంథం కావటం అనేది మరొక అంశం).

## అధ్యయన ప్రణాళిక

అనువాదాల ఎంపిక:

భారతదేశంలో లభ్యం అవుతున్న తెలుగు బైబిలు అనువాదాలలో భాషా పరమైన మార్పులు కల్గిన అనువాదాలు *పాత నిబంధన* కు 10 *కొత్త నిబంధన*కు 19 ఉన్నాయి.వాటిని మాత్రమే ఈ అధ్యయనానికి ఎంపిక చేసుకోటం జరిగింది. వాటిలో పాశ్చాత్యుల అనువాదాలు (అగస్టస్ డెస్ గ్రాంజెస్: 1812, విలియం కేరీ 1818 ), దేశీయ పండితుల అనువాదాలు (ఫాదర్ పూదోట జోజయ్య 1990, చలం 1966, కొండవీటి వెంకటకవి 1973), సంస్థలు చేయించినఅనువాదాలు (బైబిలు సొసైటి ఆఫ్ ఇండియా 1913, డబ్ల్యు.బి.టి.సి.ఇండియా,బెంగుళూరు 1993.) ఉన్నాయి ఈ అనువాదాలలో సవరణలు చేసిన వాటిని - అంటే ఒక అనువాదాన్ని సవరణలతో పునర్ముద్రించిన సందర్భంలో వాటిని ప్రత్యేక అనువాదాలుగా స్వీకరించటం జరిగింది. ఈ అనువాదాలకు మూల గ్రంథంగా రివైజ్డ్ స్టాండర్డ్ వెర్షన్ (1971) గ్రహించటం జరిగింది.

### అధ్యయనానికి గ్రహించిన అనువాదాల పట్టిక

*పాత నిబంధన*

| సంకేతం | సం. | అనువాదం | ప్రచురణ |
|---|---|---|---|
| OT(1) | 1821 | విలియం కేరీ | సెరంపూర్ మిషనరీస్, సెరంపూర్ |
| OT(2) | 1857 | గోర్డన్ మరియు హ్రైవెల్ | మద్రాసు సహాయక బైబిలు సొసైటి, మద్రాసు |
| OT(3) | 1881 | ---- | మద్రాసు సహాయక బైబిలు సొసైటి, మద్రాసు |
| OT (4) | 1884 | ---- | మద్రాసు సహాయక బైబిలు సొసైటి, మద్రాసు |
| OT (5) | 1890 | ---- | మద్రాసు సహాయక బైబిలు సొసైటి, మద్రాసు |
| OT (6) | 1904 | ---- | మద్రాసు సహాయక బైబిలు సొసైటి, మద్రాసు |
| OT (7) | 1913 | ---- | మద్రాసు సహాయక బైబిలు సొసైటి, మద్రాసు |
| OT (8) | 1984 | ---- | గ్రేస్ మినిస్ట్రీస్, సికింద్రాబాద్ |
| OT (9) | 1990 | పూదోట జోజయ్య | ఆంధ్ర క్యాతలిక్ బైబులు సంఘము. |
| OT (10) | 1990 | ఆర్.ఆర్.కే.మూర్తి | లివింగ్ బైబిల్స్ ఇండియా, సికింద్రాబాద్ |

## కొత్త నిబంధన

| సంకేతం | సం. | అనువాదం | ప్రచురణ |
|---|---|---|---|
| NT(1) | 1812 | అగస్టస్ డెస్ గ్రాన్జెస్ | సెరంపూర్ మిషనరి ప్రెస్, సెరంపూర్ |
| NT(2) | 1818 | విలియం కేరి | సెరంపూర్ మిషనరి ప్రెస్, సెరంపూర్ |
| NT(3) | 1818 | ఎ ఎడ్వర్డ్ ప్రిచెట్ | బ్రిటిష్ అండ్ ఫారెన్ బైబిల్ సొసైటి, లండన్ |
| NT(4) | 1860 | .... | మద్రాసు సహాయక బైబిల్ సొసైటి, మద్రాసు |
| NT(5) | 1862 | .... | మద్రాసు సహాయక బైబిల్ సొసైటి, మద్రాసు |
| NT(6) | 1881 | .... | మద్రాసు సహాయక బైబిల్ సొసైటి, మద్రాసు |
| NT(7) | 1881 | ఎల్.జావెట్, డి.డౌని మరియు ఆర్.ఆర్.విలియమ్స్ | ఎడిసన్ అండ్ కో., మద్రాసు |
| NT(8) | 1890 | .... | మద్రాసు సహాయక బైబిల్ సొసైటి, మద్రాసు |
| NT(9) | 1904 | .... | మద్రాసు సహాయక బైబిల్ సొసైటి, మద్రాసు |
| NT(10) | 1913 | .... | మద్రాసు సహాయక బైబిల్ సొసైటి, మద్రాసు |
| NT(11) | 1966 | చలం | శ్రీ రమణాస్థాన్ పబ్లికేషన్స్, తిరువణ్ణామలై |
| NT(12) | 1973 | కొండవీటి వెంకటకవి | ఆంధ్ర కతోలిక పరిశుద్ధ గ్రంథానువాద సంఘము, గుంటూరు. |
| NT(13) | 1976 | .... | గుడ్‌న్యూస్ లిటరేచర్ సెంటర్, సికింద్రాబాద్ |
| NT(14) | 1979 | జి.ఆర్.లారన్ | గాస్పల్ లిటరేచర్ క్రూసేడ్, కాకినాడ |
| NT(15) | 1984 | .... | గ్రేస్‌మినిస్ట్రీస్, సికిందరాబాదు |
| NT(16) | 1989 | .... | ట్రినిటేరియన్ బైబిల్ సొసైటి, లండన్ |
| NT(17) | 1990 | బిషప్ గాలి బాలి, ఫా.పాలిబండ్ల విలియం, సిస్టర్ ఏరువ ఇగ్నేషియస్, తదితరులు | ఆంధ్ర క్యాతలిక్ బైబులు సంఘము |
| NT(18) | 1993 | .... | వరల్డ్ బైబిల్ ట్రాన్స్‌లేషన్ సెంటర్ ఇండియా, బెంగుళూరు. రెవ. ఫా. డి. థామస్ |
| NT(19) | 1969** | రెవ. ఫా. డి. థామస్ | సెయింట్ జాన్స్ ప్రెస్, నెల్లూరు. |

** కాలానుపూర్వి క్రమం ప్రకారం ఈ అనువాదం పన్నెండవ సంఖ్య గా రావలసి ఉంది. కాని ఈ అధ్యయనం దాదాపుగా పూర్తికావస్తున్న దశలో ఇది లభ్యం కావటం వల్ల దీనికి చివరి సంఖ్య ఇవ్వటం జరిగింది.

## తెలుగు బైబిలు గ్రంథ వాక్యాల ఎంపిక:

ఈ పరిశోధనకు పాతనిబంధన గ్రంథంనుండి ఆదికాండము, కొత్త నిబంధన గ్రంథం నుండి లూకా సువార్తలను ఎంపిక చేసుకోటం జరిగింది. కారణం: ఆదికాండము పాత, కొత్త నిబంధనలకు పునాది. ఇది మోషే అనే రాజకుమారుడు రాసినది. బైబిలులో ఇది మొట్టమొదటి పుస్తకం. అలాగే,

లూకాసువార్తకు ఒక ప్రత్యేకత ఉంది. అది: లూకా అనే డాక్టరు శాస్త్రీయ దృష్టితో ఆధునిక సమాజానికి తగినట్లుగా దీన్ని రాయటం. అనువాదకులు ఎక్కువమంది *లూకా సువార్తనే* అనువాదం చేయటం గమనార్హం.

అధ్యయన వాక్యాలు

*ఆదికాండము* లోని1535 వాక్యాలనుండి, *లూకాసువార్త* లోని 1149 వాక్యాలనుండి ప్రతి 20 వాక్యాలకు ఒక వాక్యం చొప్పున మొత్తం 135 అధ్యయన వాక్యాలను (పాత నిబంధన లోనించి 77 , కొత్త నిబంధన లోనించి 58 ) ఎంపిక చేసుకున్నాను. ఇల్లా ఎంపిక చేసుకోటంలో systematic random sampling method అనే గణాంకశాస్త్ర (statistics) పద్ధతి అనుసరించబడింది. ఈ పద్ధతి ప్రకారం మొదటి మెట్టు వాక్యరాశి లోనుండి ఇన్ని వాక్యాలకు ఒక అధ్యయన వాక్యం అని నిర్ణయించుకోటం జరుగుతుంది. ఇక్కడ ప్రతి ఇరవై వాక్యాలకు ఒక అధ్యయన వాక్యం అని నిర్ణయించుకోటం జరిగింది.రెండవ మెట్టు వాక్యరాశిని ఇరవయ్యేసి వాక్యాలుగా విభజించటం. తర్వాతి మెట్టు ఒకటి నించి ఇరవైలో ఒక అంకెను 'లాటరీ' ద్వారా ఎంచుకోటం. ఇక్కడ ఆరు అనే అంకె ఎంచుకోబడింది. ఇరవయ్యేసి వాక్యాలుగా విభజించబడిన వాక్యరాశి లోని ప్రతి ఆరవ వాక్యాన్ని అధ్యయన వాక్యంగా గ్రహించటం తర్వాతి మెట్టు. ఇల్లా గ్రహించిన ఆరవ వాక్యాలన్నీ కలిసి అధ్యయన సామగ్రి అవుతాయి ఇవే అధ్యయన వాక్యాలు. ఇక్కడ మొదటి వాక్యం ఆరవ వాక్యం కాగా రెండవ వాక్యం 26వ వాక్యం అవుతుంది. ఈ విధంగా తక్కిన వాక్యాలు ఏర్పడతాయి.

ఈ విధంగా గ్రహించబడిన మూలవాక్యాలు పాత *నిబంధన* లోవి 77 కాగా పది పాత *నిబంధన* అనువాదాలనించి 77 X 10 = 770 అనువాద వాక్యాలు వస్తాయి. అల్లాగే *కొత్త నిబంధన* లోని మూలవాక్యాలు 58 కాగా 19 *కొత్త నిబంధన* అనువాదాలనించి 58 X 19 = 1102 అనువాద వాక్యాలు వస్తాయి. అంటే ఈ అధ్యాయనానికి గ్రహించిన మూల వాక్యాలు 77+ 58 = 135 కాగా అధ్యయన సామగ్రి అయిన అనువాద వాక్యాలు 770 + 1102 = 1872 అవుతాయి.

మూలవాక్యాలను అధ్యయనంలో OT-1; OT-2; OT-3 ...OT-77 అని, NT-1; NT-2; NT-3 ...NT-58 అని సూచించటం జరిగింది. అవి ఈ కింది పట్టికలో పొందుపరచబడ్డాయి.

## అధ్యయన వాక్యాలకు (అధ్యయనానికి గ్రహించిన మూలవాక్యాలకు) ఆంగ్ల బైబిలు లోని ప్రామాణిక క్రమసంఖ్యల పట్టిక

(ఆంగ్ల బైబిలు లోని మూలవాక్యాల క్రమసంఖ్య లోని మొదటి అంకె అధ్యాయ సంఖ్యనూ, రెండవ అంకె ఆ అధ్యాయంలోని వాక్య సంఖ్యనూ తెలియజేస్తాయి. ఉదా: 8:22 అంటే ఎనిమిదవ అధ్యాయంలోని ఇరవైరెండవ వాక్యం అని గ్రహించాలి.)

*పాత నిబంధన* OT *(ఆదికాండము):*

| | | |
|---|---|---|
| OT-1 : 1:6 | OT-2 : 1:26 | OT-3 : 2:15 |
| OT-4 : 3:10 | OT-5 : 4:6 | OT-6 : 4:26 |
| OT-7 : 5:20 | OT-8 : 6:8 | OT-9 : 7:6 |
| OT-10 : 8:2 | OT-11 : 8:22 | OT-12 : 9:20 |
| OT-13 : 10:11 | OT-14 : 10:31 | OT-15 : 11:19 |
| OT-16 : 12:7 | OT-17 : 13:7 | OT-18 : 14:9 |
| OT-19 : 15:5 | OT-20 : 16:4 | OT-21 : 17:8 |
| OT-22 : 18:1 | OT-23 : 18:20 | OT-24 : 19:9 |
| OT-25 : 19:29 | OT-26 : 20:11 | OT-27 : 21:13 |
| OT-28 : 21:33 | OT-29 : 22:19 | OT-30 : 23:15 |
| OT-31 : 24:15 | OT-32 : 24:35 | OT-33 : 24:55 |
| OT-34 : 25:8 | OT-35 : 25:28 | OT-36 : 26:13 |
| OT-37 : 26:33 | OT-38 : 27:19 | OT-39 : 27:39 |
| OT-40 : 28:13 | OT-41 : 29:11 | OT-42 : 29:31 |
| OT-43 : 30:16 | OT-44 : 30:36 | OT-45 : 31:13 |
| OT-46 : 31:33 | OT-47 : 31:53 | OT-48 : 32:18 |
| OT-49 : 33:6 | OT-50 : 34:6 | OT-51 : 34:26 |
| OT-52 : 35:15 | OT-53 : 36:6 | OT-54 : 36:26 |
| OT-55 : 37:3 | OT-56 : 37:23 | OT-57 : 38:7 |
| OT-58 : 38:27 | OT-59 : 39:17 | OT-60 : 40:14 |
| OT-61 : 41:11 | OT-62 : 41:31 | OT-63 : 41:51 |
| OT-64 : 42:14 | OT-65 : 42:34 | OT-66 : 43:6 |
| OT-67 : 44:2 | OT-68 : 44:22 | OT-69 : 45:8 |
| OT-70 : 45:28 | OT-71 : 46:20 | OT-72 : 47:6 |
| OT-73 : 47:26 | OT-74 : 48:15 | OT-75 : 49:13 |
| OT-76 : 49:32 | OT-77 : 50:20 | |

*క్రొత్తనిబంధన* NT *(లూకా సువార్త )*

| | | | |
|---|---|---|---|
| NT-1 : 1:6 | NT-2 : 1:26 | NT-3 : 1:46 | NT-4 : 1:66 |
| NT-5 : 2:6 | NT-6 : 2:26 | NT-7 : 2:46 | NT-8 : 3:14 |

| | | | |
|---|---|---|---|
| NT-9 : 3:34 | NT-10 : 4:16 | NT-11 : 4:36 | NT-12 : 5:12 |
| NT-13 : 5:32 | NT-14 : 6:13 | NT-15 : 6:33 | NT-16 : 7:4 |
| NT-17 : 7:24 | NT-18 : 7:44 | NT-19 : 8:14 | NT-20 : 8:34 |
| NT-21 : 8:54 | NT-22 : 9:18 | NT-23 : 9:38 | NT-24 : 9:58 |
| NT-25 : 10:16 | NT-26 : 10:36 | NT-27 : 11:14 | NT-28 : 11:34 |
| NT-29 : 11:54 | NT-30 : 12:20 | NT-31 : 12:40 | NT-32 : 13:1 |
| NT-33 : 13:21 | NT-34 : 14:6 | NT-35 : 14:26 | NT-36 : 15:11 |
| NT-37 : 15:31 | NT-38 : 16:19 | NT-39 : 17:8 | NT-40 : 17:28 |
| NT-41 : 18:11 | NT-42 : 18:31 | NT-43 : 19:8 | NT-44 : 19:28 |
| NT-45 : 19:48 | NT-46 : 20:20 | NT-47 : 20:40 | NT-48 : 21:13 |
| NT-49 : 21:33 | NT-50 : 22:15 | NT-51 : 22:35 | NT-52 : 22:55 |
| NT-53 : 23:4 | NT-54 : 23:24 | NT-55: 23:44 | NT-56 : 24:8 |
| NT-57 : 24:28 | NT-58 : 24:48 | | |

*పాత నిబంధన* గ్రంథానికి OT , *కొత్తనిబంధన* గ్రంథానికి NT అనే ఆంగ్ల అక్షరాలు సంకేతాలుగా వాడబడ్డాయి. అనువాదాలన్నిలకి క్రమసంఖ్యలిచ్చి, 15-16 పుటలలోని పట్టికలో సూచించిన విధంగా OT(1), OT(2), OT(3) ... OT(10) అనే సంకేతాలతో *పాత నిబంధన* అనువాదాలు, NT(1), NT(2), NT(3) .. NT(19) అనే సంకేతాలతో *కొత్త నిబంధన* అనువాదాలూ సూచించటం జరిగింది. దీనిని బట్టి OT(1)-16 అంటే *పాత నిబంధన ఆదికాండము* కు మొదటి అనువాదంలోని పదహారవ అధ్యయన వాక్యం. దానికి సమమైన బైబిలు వాక్య క్రమ సంఖ్య 12:7 అనగా పన్నెండవ అధ్యాయంలోని ఏడవ వాక్యం. NT(3)-13 అంటే *కొత్త నిబంధన లూకా* సువార్త మూడవ అనువాదం లోని పదమూడవ అధ్యయన వాక్యం. దానికి సమమైన బైబిలు వాక్య క్రమ సంఖ్య 5:32 అనగా ఐదవ అధ్యాయంలోని ముప్పైరెండవ వాక్యం.

### క్షేత్ర పరిశీలన

ఈ పరిశోధనకు క్షేత్ర పరిశీలనలో సామగ్రిసేకరణ కొరకు సందర్శించిన గ్రంథాలయాలు: కడప - సి.పి.బ్రౌను మెమోరియల్ ట్రస్టు గ్రంథాలయం; కలకత్తా - నేషనల్ లైబ్రరీ, ఏషియాటిక్ సొసైటీ; గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాల గ్రంథాలయం, జిల్లా కేంద్ర గ్రంథాలయం, నాగార్జున విశ్వవిద్యాలయ గ్రంథాలయం; తిరుపతి - శ్రీవెంకటేశ్వర

విశ్వవిద్యాలయ గ్రంథాలయం, నెల్లూరు - సెయింట్ జాన్స్ ప్రెస్ లైబ్రరి, పూనా - యూనియన్ బిబ్లికల్ సెమినరి, బెంగుళూరు - ఇండియా ఫర్ క్రైస్టు మినిస్ట్రీస్, బైబిలు సొసైటి ఆఫ్ ఇండియా, యునైటెడ్ థీయొలాజికల్ కళాశాల గ్రంథాలయం, మద్రాసు - తమిళనాడు ఆర్కైవ్సు గ్రంథాలయం, ఓరియంటల్ మాన్యుస్క్రిప్టు లైబ్రరీ, కన్నెమెర లైబ్రరీ, గురుకుల థీయొలాజికల్ కళాశాల గ్రంథాలయం,మద్రాసు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హిందుస్తాన్ బైబిలు ఇన్‌స్టిట్యూట్ , రాజమండ్రి - గౌతమీ గ్రంథాలయం, తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, రామ పట్నం - బాప్టిస్టు థియొలాజికలసెమినరి విజయవాడ - ఆంధ్రలొయోలా కళాశాల గ్రంథాలయం, ఠాగూర్ స్మారక గ్రంథాలయం, విశాఖపట్టణం - ఆంధ్రా విశ్వవిద్యాలయ గ్రంథాలయం, హుగ్లీ - సెరంపూర్ కళాశాల గ్రంథాలయం, సెరంపూర్ కేరీ లైబ్రరీ, హైదరాబాదు, సికింద్రాబాదు - ఆంధ్ర క్రైస్తవ వేదాంత కళాశాల గ్రంథాలయం, అమృత వాణి గ్రంథాలయం, ఉస్మానియా విశ్వ విద్యాలయ గ్రంథాలయం, తెలుగు విశ్వవిద్యాలయ గ్రంథాలయం, నగర కేంద్ర గ్రంథాలయం, శ్రీకృష్ణదేవరాయ భాషానిలయం, సెయింట్ జాన్స్ సెమినరి, మరి కొన్ని ప్రముఖ గ్రంథాలయాలు.

## అధ్యయన ప్రణాళిక

ఈ సిద్ధాంత గ్రంథం ఆరు అధ్యాయాలుగా విభజించబడింది.

మొదటి అధ్యాయం పరిచయానికి సంబంధించింది. దీనిలో తెలుగుభాష, బైబిలు, అనువాదం, అనువాద నిర్వచనాలు, మతగ్రంథ అనువాదం మొదలైనవి స్థూలంగా పరిచయం చేయబడ్డాయి. ఇక్కడ పరిశోధన కు సంబంధించిన అధ్యయన ప్రణాళిక కూడాఉంది.

రెండవ అధ్యాయం అనువాదాల చరిత్ర. ఇందులో హెబ్రీ, గ్రీకు, ఆంగ్ల బైబిలు అనువాదాల చరిత్రలలోని ముఖ్యఘట్టాలను మాత్రమే పరిచయం చేసి, తెలుగు బైబిలు అనువాదాల చరిత్రను వివరంగా చర్చించటం జరిగింది. బ్రిటిషు అండ్ ఫారిన్ బైబిలు సొసైటి వారి కేటలాగులో లేని కొన్ని అనువాదాలను క్షేత్ర పరిశీలనలో వెలికి తీసి అనువాద చరిత్రను అందినంతవరకు సమగ్రం చేయటం జరిగింది.

మూడవ అధ్యాయంలో చారిత్రక భాషాశాస్త్రాన్ని దృష్టిలో ఉంచుకొని, బూదరాజు రాధాకృష్ణ, యం. కందప్ప శెట్టి, కె.కె.రంగనాథాచార్యులు గార్ల పరిశోధనల ఫలితంగా శాసనాలలోని తెలుగు భాష చారిత్రక విశేషాలు ఎలా తెలుగు బైబిలు అనువాదాలలో ప్రతిబింబిస్తున్నాయో సమీక్షించటం జరిగింది. ఈ అధ్యాయంలో వెలువడిన భాషావిశేషాంశాలు తెలుగు భాషా చరిత్రలో శాసన భాషకు - కావ్యభాషకు మధ్య వారధిలా నిలుస్తాయి.

నాల్గవ అధ్యాయంలో పదస్థాయికి సంబంధించిన చర్చఉంది. ఈ పదస్థాయిని మతపరిభాషకు మాత్రమే పరిమితం చేసి, ఏది సరైన సమానార్థకమో గుర్తించటానికి అనువాద సిద్ధాంతాలు ఆధారంగా ఒక పట్టిక రూపొందించబడింది. ఈ పట్టికలో రూపం, వ్యవహార ప్రయోగం, అర్థం, సమానార్థకత అనే నాలుగు ప్రధాన శీర్షికలకింద ముప్పయిమూడు కొలమానాలను (parameters) తయారు చేసి, మత పరిభాషను పరీక్షించి సరైన సమానార్థక పదాన్ని సూచించటం జరిగింది. ఈ పట్టికను రూపొందించేటప్పుడు మతగ్రంథానువాద సమస్యలు, సాధారణ అనువాద సమస్యలు దృష్టిలో పెట్టుకోటం జరిగింది.

ఐదవ అధ్యాయంలో తెలుగుబైబిలు అనువాదాలలో బైబిలు వాక్యానికి సంబంధించిన చర్చ ఉంది. మూల వాక్యానికి అనువాదం చేసిన వాక్యం సామాన్య వాక్యమా? సంశ్లిష్టవాక్యమా? సంయుక్తవాక్యమా? అనే చర్చ ఉంది.

వాక్య నిర్మాణానికి సంబంధించినే అనువాద సిద్ధాంతాలను దృష్టిలో పెట్టుకొని తెలుగుబైబిలు వాక్యాలను మూడు రకాలుగా వర్గీకరించటం జరిగింది. అవి: అ) మూల భాషావాక్యనిర్మాణానికి విధేయంగా వచ్చిన వాక్యాలు, ఆ) లక్ష్య భాషావాక్యనిర్మాణానికి విధేయంగా వచ్చిన వాక్యాలు, ఇ) మిశ్రమ విధానాన్ని అనుసరించిన వాక్యాలు.

ఆరవఅధ్యాయం లోని పర్యాలోకనంతో సిద్ధాంత గ్రంథం ముగుస్తుంది.

# రెండవ అధ్యాయం

# తెలుగు బైబిలు అనువాదాల చరిత్ర

# 2. తెలుగు బైబిలు అనువాదాల చరిత్ర

## బైబిలు అనువాదాల చరిత్ర

పాశ్చాత్య దేశాలలోని అనువాద వాఙ్మయానికి పునాది బైబిలు అనువాదం. హెబ్రీ, గ్రీకు భాషలనుండి చేసిన మొదటి అనువాదాలను immediate translations అని అంటారు. హెబ్రీ, గ్రీకు భాషలనుండి కాక ఇతర భాషలనుండి చేసిన అనువాదాలను mediate translations అని అంటారు. ఉదా: లాటిను భాషనుండి తెలుగు భాషలోనికి 1969లో వచ్చిన కాథలిక్ అనువాదం.

బైబిలు అనువాదాల చరిత్ర లోని కొన్ని ముఖ్య ఘట్టాలు:

** సెప్టువజింట్ అనువాదం: యూదుల మాతృభాష హెబ్రీ ఐనప్పటికి, రాజకీయ కార్యకలాపాలకు గ్రీకు భాషను వాడేవారు. అందువల్ల, గ్రీకు భాషలో కూడా బైబిలు ఉండాలనే ఉద్దేశం కలిగి ఐగుప్తు రాజైన టోలమీ క్రీ.పూ. 285-247 ఒక్కొక్క గోత్రానికి ఆరుగురు చొప్పున పన్నెండు గోత్రాల నుండి విద్వాంసులను ఎన్నుకున్నాడు. ఆ డెబ్బైరెండు మంది చేత పాతనిబంధన గ్రంథాన్ని హెబ్రీ భాష నుండి గ్రీకు భాషలోకి అనువాదం చేయించాడు. ఆ ప్రతులను అలెగ్జాండ్రియా పట్టణంలోని యూదా పండితులకు పంపించాడు. ఆ డెబ్బైరెండు మందిలో డెబ్బై మంది చేసిన అనువాదాలు ఒకే రకంగా ఉండటంవల్ల వారు దానిని వ్యవహార యోగ్యమైనదిగా భావించి అంగీకరించారు. దీనికే సెప్టువజింట్ అనువాదం అనే పేరు వచ్చింది.

** థియొడోషన్ అనువాదం (The version of Theodotion)

** సిమ్మాకస్ అనువాదం (The version of Symuachus)

పై మూడు అనువాదాలు గ్రీకు భాషలో పాతనిబంధన గ్రంథానికి సంబంధించినవి.

ఇతర భాషలలో వచ్చిన అనువాదాలు:

** పెషిట్టో (Peshitto) సిరియన్ భాషలోకి చేసిన అనువాదం

** హార్క్లెయియన్ (Harcleian) సిరియన్ భాషలోకి చేసిన అనువాదం

** క్యురెటోనియన్ లేవస్ (Curetonian-Lews) సిరియన్ భాషలోకి చేసిన అనువాదం

* పాలస్తీను సిరియను భాషలోకి చేసిన అనువాదం (The Palestianian Syrian)

* ఇటల అనువాదం (Itala)

* వల్గేటు అనువాదం (vulgate)

* ఐతియోఫియా అనువాదం

* గోథకు అనువాదం

* అర్మేనియను అనువాదం

* పర్షియను అనువాదం

* స్లావనిక్ అనువాదం

* ఆంగ్లో సాగ్సను అనువాదం (Anglo-saxon)

* మార్టిన్ లూథర్ అనువాదం (జర్మనీ భాషలో - 1522 )

ఆంగ్లబైబిలు అనువాద చరిత్రలోని కొన్ని ముఖ్య ఘట్టాలు

* జాన్ విక్లిఫ్ (John Wycliff ) అనువాదం - 1384

* విలియం టిండేలు (William Tyndale) అనువాదం - 1525

* మైల్సు కవర్డేలు (Miles Coverdale) అనువాదం - 1535

* థామస్ మాథ్యూ (Thomas Matthew) అనువాదం - 1537

* ది గ్రేట్ బైబిల్ - 1538

* ది జెనివా బైబిల్ - 1557

* ది బిషప్సు బైబిల్ అనువాదం (The Bishop's Bible)-1568

* రిమ్సు(Rheims), డోవాయి (Dowai) ల అనువాదం - 1610

* ది కింగ్ జేమ్సు ఆథరైజ్డ్ వెర్షన్ - 1611

* ది ఇంగ్లిష్ రివైజ్డ్ వెర్షన్ - 1885
* ది అమెరికన్ స్టాండర్డ్ వెర్షన్ -1901
* ది రెవైజ్‌డ్ స్టాండర్డ్ వెర్షన్ - 1901
* ది న్యూటెస్టమెంట్ ఆఫ్ ది బైబిల్ - 1903
* ది కంప్లీట్ బైబిల్ (ఏన్ అమెరికన్ వెర్షన్) - 1913
* ది హోలి బైబిల్ - 1944
* ది కామన్ బైబిల్ (ది రివైజ్డ్ స్టాండర్డ్ వెర్షన్) - 1946
* ది న్యూ వరల్డ్ బైబిల్ - 1950
* ది ఆథెంటిక్ న్యూటెస్టమెంట్ - 1955
* ది యాంప్లి ఫైడ్ బైబిల్ - 1958
* ది న్యూటెస్టమెంట్ ఇన్ మోడరన్ ఇంగ్లిష్ - 1958
* ది హోలీబైబిల్ - 1959
* ది న్యూ ఇంగ్లిష్ బైబిల్ - 1961
* ది జెరుసలేమ్ బైబిల్ - 1966
* టుడేస్ ఇంగ్లిష్ బైబిల్ (గుడ్ న్యూస్ బైబిల్) - 1966
* ది న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిల్ - 1970
* ది లివింగ్ బైబిల్ - 1971
* ది హోలీ బైబెల్ (న్యూ ఇంటర్నేషనల్ వెర్షన్) - 1974

## తెలుగు బైబిలు అనువాదాల చరిత్ర

### బెంజమిన్ షూల్జ (Benjamin Schultze 1719 - 1742) అముద్రిత అనువాదం

చారిత్రకంగా తెలుగుబైబిలు అనువాద సాహిత్యానికి ఆద్యుడు బెంజమిన్ షూల్జ. జర్మనీ నుంచి భారత దేశానికి వచ్చిన ముగ్గురు మిషనరీల (మత ప్రచారకులు) లో షూల్జ ఒకరు. ఈయనతో పాటు నికోలస్ ధాల్ (Nicholas Dhall) కేయిస్టన్ మాచర్ (keisten Machar) కూడా వచ్చారు. ఈయన డేనిష్ లూథరన్ మిషనరి. 1727 నాటికి కొత్తనిబంధన తెలుగులో తర్జుమాను పూర్తిచేశారు.

ఆ తర్వాత పాత నిబంధన అనువాదాన్ని చేపట్టి ఆ పనిని 1732 నాటికి

పూర్తిచేసి ముద్రణకై 'హాలే' నగరానికి పంపించారు. ఈనగరం జర్మనీలో ఉంది. ఆప్రతి ఇప్పటికీ ముద్రణకి నోచుకోలేదు. బహుశా ఆఅనువాదం లోని భాష కృతకంగా ఉండటంవలన కావచ్చు.

షూల్జికి హిందీ, తమిళ భాషలలో కూడా మంచి పరిచయం ఉంది. ఈయన తమిళభాషలో బైబిలు అనువాదం చేశారు. జిగెన్‌బాగు అనువాదంచేసిన తమిళ కొత్త నిబంధనను సరిచేసి 1722 లో షూల్జి ప్రచురించారు. పాతనిబంధనలో 'రూతు'గ్రంథం వరకు పూర్తిచేసి జిగెన్‌బాగు 1719లో కాలధర్మం చెందారు. షూల్జి మిగిలిన పాతనిబంధన నంతా (32 గ్రంథాలు) 1728 నాటికి పూర్తి చేసారు.

'ప్రభువు ప్రార్థన' (Lord's Prayer) ను ఎనిమిది భాషలలో అనువాదం చేశారు. వీటిని తాళపత్రాలపైన రాశారు. 1727లో ట్రాంక్విబార్ నుంచి మద్రాసుకు వచ్చి క్రైస్తవ విజ్ఞానాభివృద్ధి సమాజం (Society for Propagating of Christian Knowledge-1698) వారికోసం ఒక ఇంగ్లీషుమిషను ప్రారంభించారు.

షూల్జి ఇతర రచనలు : అ) *మోక్షానికి కొంచ్చు పొయ్యే దోవ* (Via Sive ordo salvtis-1746) దీనిలో రెండు వేర్వేరు పుస్తకాలు ఉన్నాయి. ఆ) *సత్యమైనవేదంలో వుండే జ్ఞాన వుపదేశాల యొక్క సంక్షేపం.*(Catechismus Telugiousminor-1747). ఇ) *బుద్ధి కలిగిన తెలుగు వాండ్ల లోపల వొకడొకడికి పుణ్యాపు దోవ చూపించ్చెనూరుజ్ఞాన వచనాల యొక్క చిన్న పుస్తకం* (Mores vitamque Christiano dignam delineantes-1747) ఈ) *వక గురువు ఆ ఇరు బ్రాహ్మల యొక్క నడమన కూచ ' ండి ఎండ్లతోను వక్కొడి ఆకాసమున్ను భూమిని ప్రప్పించిన పెద్ద స్వామి మీద ప్రసంగించ్చి తక ' మిదె* (Colloquim Religiosissimusm - 1747) ఉ) *'గ్రమాటికా తెలుగిక'* (Gramatica Telugica - 1728) అనే తెలుగు వ్యాకరణం రాశారు. తెలుగు రాని వారికి ఉపయోగ పడేవిధంగా ఈ వ్యాకరణం రచించటం విశేషం. ఈ వ్యాకరణం ఆనాటి మద్రాసు తెలుగుభాషకు అద్దం పడుతుంది.

### ఫిలిప్ ఫేబ్రియసు (Philip Fabrious - 1742)

*ఈయన 1742 లో* జర్మనీ దేశం నుంచి మతప్రచారానికై వచ్చిన

లూథరన్ మిషనరీ. తెలుగు, తమిళ భాషలు నేర్చుకొని ఆభాషలలో బైబిలు అనువాదం చేశారు. కొంత కాలం మద్రాసులో ఉండి, ఆ తర్వాత కొన్ని రాజకీయ కారణాలవల్ల పులికాట్ కు వెళ్ళారు. ఈయన చేసిన అనువాదం అసంపూర్ణం, అముద్రితం, అలభ్యం. ఈయన జీవన పద్ధతినిబట్టి ఆ కాలపు ప్రజలు ఈయనను 'సన్యాసి అయ్యర్' అని వ్యవహరించేవారు.

కెప్టెన్ డాడ్స్ **(Captain Dodds-1795)**

కెప్టెన్ డాడ్స్ ఈస్టిండియా కంపెనీలో ఆఫీసరు ఉద్యోగానికై స్కాట్లాండు దేశంనుంచి భారత దేశానికి వచ్చిన ప్రభుత్వ ఉద్యోగి. ఈయన తెలుగు, తమిళ భాషలలో బైబిలు అనువాదం చేశారు. 1795 సెప్టెంబరు నెలలో తన తల్లికి రాసిన లేఖ ద్వారా ఆయన జెంటు [Gentoo] భాషలోకి బైబిలును అనువాదం చేసేపనిలో నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తున్నది.

> "It will give you satisfaction, I am sure to be informed, that I am engaged, at present, in translating a part of the Holy Scripture into the Gentoo Language, for the use, I hope of my fellow-men in this country" (Hooper J.S.M 1963:87)

కెప్టెన్ డాడ్స్ ఈ లేఖ రాసిన వారం రోజులకే జ్వరపీడితులై చనిపోయారు. ఈ అనువాదం కాలగర్భంలో కలిసిపోయింది.

విలియంకేరీ **(William Carey-1805)**

కేరీ క్రైస్తవ మత ప్రచారానికై ఇంగ్లాండు నుండి భారత దేశానికి వచ్చిన బాప్టిస్టు మిషనరీ.1793 జూన్13న ఇంగ్లాండు నుండి బయలుదేరి, 1793 నవంబరు 11న కలకత్తా సమీపంలో ఉన్న సెరంపూరు (శ్రీరామపురం) చేరారు.కేరీ హెబ్రీ, గ్రీకు, లాటిను, ఫ్రెంచి, డచ్చి భాషలలో పండితుడు. బెంగాలి, సంస్కృతం, మరాఠీ మొదలైన భాషలలో కూడా ప్రావీణ్యం గడించి కలకత్తా పోర్టు విలియం కళాశాలలో అధ్యాపకునిగా చేరారు. కేరీ బెంగాలి వచన వాఙ్మయ పితామహుడు. బైబిలు లోని మత్తయి సువార్తను *Mangal*

*samachar matyer rachita* అనే పేరుతో 1800లో అచ్చువేశారు. ఈ పుస్తకం బెంగాలి భాషలో అచ్చు అయిన మొట్టమొదటి వచన రచన. పూర్తికొత్తనిబంధన గ్రంథం 1801 లో అచ్చు అయింది దీనికి మూలం గ్రీకు బైబిలు అన్ని తరగతుల ప్రజలను దృష్టిలోఉంచుకొని అతి సులభమైన రీతిలో *కథోపకథన్* (Kathopakathan) అనే వ్యావహారిక వచన గ్రంథాన్ని సంకలనం చేసి 1801లోసెరంపూర్ లో ముద్రించారు. కొత్త నిబంధనను విలియంకేరి, ఫెలెక్స్‌కేరి, రామ్ రామ్‌బసు, థామస్ ఫౌంటైన్ కలిసి అనువాదం చేశారు. కాని, ఇది కేవలం కేరి పేరు మీదనే ఉంది. కేరి భారతీయ భాషల లోకి చేసిన అనువాద కార్యక్రమంలో దాదాపు ముప్పైమంది దేశీయ పండితులు సహాయపడ్డారు. *కథోపకథన్* బెంగాలి భాషనేర్చుకునే విదేశీయులకూ, స్థానికులకూ బాగా ఉపయోగ పడుతుంది. ఈ పుస్తకంలో బెంగాలి ప్రజల ఆచార వ్యవహారాలూ, సంప్రదాయాలూ భావనలూ, అనుదిన సంభాషణలుగా మొదలైనవి ఉన్నట్లు రెవరెండ్ జేమ్సు అన్నారు.

> This book has thrown much light on manners, customs, social ideas, daily dialogues etc. (Sunil Kumar Chettargy - 1991:12)

కేరి, బెంగాలీ, మరాఠీ, సంస్కృతం, పంజాబీ, తెలుగు, భోతని, కన్నడ భాషలకు వ్యాకరణాలు రాశారు. బెంగాలీ, మరాఠీ, భోతని, సంస్కృతం మొదలైన భాషలలో నిఘంటువులుతయారు చేశారు. ఆరు సంపుటాల అముద్రిత ప్రతి సెరంపూరు కళాశాల లోని కేరి గ్రంథాలయంలో ఉంది. కేరి బహుభాషాపదకోశంనొకదాన్ని తయారుచేశారు. దీనిలో సంస్కృతం, పంజాబి, కశ్మీరి, నేపాలి, మైథిలి, బెంగాలి, ఒరియా,మరాఠి, గుజరాతి కన్నడ, తెలుగు మొదలైన భాషా పదాలున్నాయి.

కేరి అస్సామీ, బెంగాలీ, హిందీ హిందుస్తాని, ఒరియా, పంజాబీలలో బైబిలును పూర్తిగా అనువాదం చేశారు. అవధి, బెలూచి, భేతనరి, భుగొలి, బికనిక, బ్రిజ్ భాష, డోగ్రి, గడ్వాలి, గుజరాతి, హారతి, జయపూరి, క్నేజి, ఖాసీ, కుమాని, కొంకణి, కన్నడ, మగధి, మణిపురి, మార్వారి, ముల్తానీ, నేపాలి, పాల్పా, పర్షియన్, పుస్తు,తెలుగు భాషలలోకొత్తనిబంధనను కొన్ని భాషలలో పూర్తిగానూ,కొన్ని భాషలలో కొన్ని భాగాలుకొత్త నిబంధనను

ప్రచురించారు. చైనీస్, మలై, అర్మేనియన్ భాషలలో ఇతరులచేత ప్రచురించారు. ఈ వివరాలు *Willam carey and Awakening in India* (Sunil Kumar Chettargy 1991:12 ) అనే గ్రంథంలో రాశారు. కేరి 1805 లో సెరంపూర్ మిషనరీల తోడ్పాటుతో తెలుగు బైబిలు అనువాదం 1811 నాటికి పూర్తి చేశారు. 1812లో ముద్రణ ప్రారంభించి, కొంత పూర్తి అయ్యే దశలో భయంకరమైన అగ్ని ప్రమాదం సంభవించి అచ్చు వేసిన కొన్ని కాగితాలు ముద్రించవలసిన రాతప్రతితో సహా అన్నీ కాలి బూడిద అయ్యాయి. అయినప్పటికీ పట్టు వదలక దీక్షతో తెలుగు బైబిలు అనువాద కార్యక్రమం ఆరంభించి 1818 నాటికి పూర్తిచేసి, అచ్చువేశారు. 1821నాటికి మోషే పంచ గ్రంథాల అనువాదం పూర్తి అయినట్లు 'పదవ సెరంపూర్ మెమోరియల్ రికార్డు'లలో నమోదు చేయబడి ఉంది

భారతీయభాషలలో వచ్చిన బైబిలు ముద్రణలు, వ్యాకరణ, నిఘంటు, బహుభాషా పదకోశరచన, ఈ సాహిత్యం అంతా జాషువా మార్షమన్, విలియంవార్డు, కేరీల సమష్టి కృషిఫలం.వీరిలో మార్షమన్ భాషాశాస్త్రవేత్త, అనువాదంలో ఆరితేరినవారు. విలియంవార్డు ముద్రణాసాంకేతిక నైపుణ్యంకలవారు. ఈ ముగ్గురిని *సెరంపూర్ ట్రయో* అంటారు.

### అగస్టస్ డెస్ గ్రాంజెస్ మరియు జార్జి క్రేన్ ( **Augustus Des Granges and George Crane - 1812)**

వీరు గ్రీకు భాషనుండి చేసిన అనువాదమే తెలుగులో అచ్చయిన తొలి బైబిలు. ఇది 1812 లో అచ్చయింది. డెస్ గ్రాంజెస్ మత ప్రచారార్థం లండను మిషనరి సొసైటి ద్వారా 1805 లో భారతదేశానికి వచ్చారు. కొంతకాలం మద్రాసులో గడిపి, ఆ తరువాత విశాఖపట్టణం వచ్చారు. అప్పుడు విశాఖపట్టణం కలెక్టరుగా ఉన్న విలియం బ్రౌను సహకారంతో ఈయన మత ప్రచారం చేశారు. బైబిలు అనువాదంలో జార్జి క్రేన్‌తో కలిసి పనిచేశారు. అనువాదంలో వీరికి క్రైస్తవమతం స్వీకరించిన తెలుగు బ్రాహ్మణ పండితుడు 'ఆనంద రాయరు'* సహాయాన్ని అందించారు. ఆనంద రాయరు తమిళ,

ఆనందరాయరుమహారాష్ట్ర బ్రాహ్మణులు.వీరుటిప్పుసుల్తాను దర్బారులో ఉద్యోగి. టిప్పుసుల్తానుమరణాంతరంఇంగ్లీషు వారి దగ్గర పనిచేశారు.సత్యాన్వేషణలో, రోమన్

తెలుగు భాషలలో దిట్ట. ఈ రెండు భాషలలో బైబిలును అనువాదం చేశారు. బ్రిటిష్ అండ్ ఫారిన్ బైబిల్ సొసైటి అనుబంధ సంస్థ కలకత్తా కరస్పాండింగ్ కమిటి ఆర్థిక సహాయంతో కొత్త నిబంధనలోని అపోస్తలుడైన పౌలు కొరింథీయులకు రాసిన మొదటి పత్రిక వరకూ పూర్తి చేశారు. 1810 జూలై 12న డెస్ గ్రాంజెస్ చనిపోయారు. కానీ, అప్పటికి మొదటి మూడు సువార్తలు మాత్రమే ముద్రణకు సిద్ధంగా ఉన్నాయి. అనువాదకుల గౌరవార్థం మత్తయి, మార్కు, లూకా సువార్తలను ఎటువంటి మార్పులు లేకుండా కలకత్తా కరస్పాండింగ్ కమిటి సెరంపూర్ వారు 1812 లో అచ్చువేశారు. ఇది తెలుగు భాషలో అచ్చయిన మొట్టమొదటి సువార్తల గ్రంథం.

## చార్లెస్ ఫిలిప్ బ్రౌను (Charles Philip Brown-1798)

1798 నవంబరు 10 న రెవరెండ్. డేవిడ్ బ్రౌను, ఫ్రాన్సిస్ కౌలే దంపతులకు కలకత్తాలో చార్లెస్ ఫిలిప్ బ్రౌను జన్మించారు. డిసెంబరు 2 న బాప్తీస్మం పొందారు. ఈయన తల్లిదండ్రులు ఇంగ్లాండు కు చెందినవారు. మతప్రచార, ఉద్యోగ నిమిత్తమై ఇండియాకు వచ్చారు. బ్రౌను తండ్రి 1812 జూన్ 4 న ఇండియాలో మరణించారు. ఆయన మరణానంతరం బ్రౌను ఇంగ్లాండు కు వెళ్ళి విద్యాభ్యాసం చేసి, మళ్ళీ తిరిగి 1817 ఆగష్టు 4 న మద్రాసు కు వచ్చారు. వెలగపూడి కోదండరామయ్య పంతులు అనే కళాశాల అధ్యాపకుని దగ్గర తెలుగు భాషనభ్యసించారు. 1820 లో బ్రౌను కడప జిల్లాలో కలక్టరు దగ్గర అసిస్టెంటు ఉద్యోగానికి చేరి, ఆ మరుసటి సంవత్సరమే రెండు పాఠశాలలను స్థాపించారు. 1822 అక్టోబరు 26న కడప నుండి మచిలీపట్నం బదిలీ అయ్యారు. కొంతకాలం తర్వాతమూడేళ్ళు సెలవు పెట్టి మళ్ళీ ఇంగ్లాండు వెళ్ళారు. 1837 ఆగస్టులో

---

కాథలిక్ క్రైస్తవమత గురువువల్ల ప్రభావితుడై కాథలిక్ ఆచారం ప్రకారం జ్ఞానస్నానం(Baptism) పొందారు. (ఇది క్రైస్తవమతంలో చేర్చుకునే టప్పుడు చేసే శుద్ధి కరణ అచారం-పవిత్ర జల ప్రోక్షణ). ఆ తర్వాత, ట్రావంకోరు వెళ్ళి, అక్కడ ప్రొటెస్టంటు శాఖలో చేరారు. వీరు బైబిలులో కొన్ని పుస్తకాలు అనువాదంచేశారు. మతేతర సంస్థలలో లాభసాటి ఉద్యోగం పొందే సామర్థ్యం ఉన్నప్పటికీ, మిషనరీలతో కలిసి పనిచేయడానికే ఇష్టపడి,1808 మే నెలలో మిషనరీ సంస్థలో చేరారని జాన్ స్టెర్లింగ్ మోరే హూపర్‌లు తెలిపారు(Hooper - 1963:89).

భారతదేశానికి తిరుగు ప్రయాణం కట్టి, 1838 జనవరి 7న మద్రాసు చేరుకున్నారు. ఈ ప్రయాణంలోనే రాబర్ట్ కాల్డ్‌వెల్‌తో పరిచయం ఏర్పడింది. మద్రాసు వస్తూనే పార్సీ అనువాదకునిగా ఉద్యోగంలో చేరారు. అదే సంవత్సరంలో *లూకా సువార్త* ను అనువాదం చేసి ప్రచురించారు.1850 నాటికి అనేక 'పుస్తకాలు' అనువాదం చేశారు. అవి: *మోషే పంచగ్రంథం, యెహోషువా, న్యాయాధిపతులు, దినవృత్తాంతములు రెండవ గ్రంథము* లో కొంత భాగం, *ఎజ్రా, యోబు, పరమగీతము* మొదలైనవి. 1851వ సం. లో *కీర్తనలు LXVII* అనే చంపూ కావ్యాన్ని (దీన్ని చంపూ కావ్యం అని వ్యవహరించినవారు జానమద్ది హనుమచ్ఛాస్త్రి[1992 : 52 ].) , 1853వ సం. లో *పౌలుచరిత్రము* (దీన్ని హనుమచ్ఛాస్త్రి గారు బ్రౌను రచనల పట్టికలో ప్రదర్శించి, 'తెలుగు లిపిలో ఉన్న సంస్కృత పద్యకావ్యం' అని పేర్కొన్నారు. [హనుమచ్ఛాస్త్రి 1992 : 53 ].) అనువదించి ప్రచురించారు.

ఇంకా, *విలాప వాక్యాలు, యిర్మియా* లో కొంత భాగం, *దానియేలు, కొత్తనిబంధనలో మత్తయి నుండి రోమా వరకూ* అనువాదం చేశారు. సువార్తలకు సంబంధించిన అనువాద ప్రణాళిక, అనువాదం చిత్తుప్రతి లండన్ లోని బైబిల్ హౌస్ గ్రంథాలయంలో ఉంది.

బ్రౌన్ 1853 వ సం. లో బైబిలు అనువాదాన్ని మద్రాసు సహాయక బైబిలు సొసైటీకి సమర్పించారు. దీని అపరిష్కృత (tentative) ప్రతిని 1855 లో ప్రచురించారు. దీనిలో *ఆదికాండము* మొదలినించి 37:50 వరకు, సామెతలు మొదలినించి 10:10 వరకు, *కీర్తనలు* 113 నుంచి 116 వరకు, *మలాకీ, మార్కు, ఎఫెసీయులు* ఉన్నాయి.

"బైబిలును ఆంధ్రీకరించటానికి దొరగారు సంస్కృత, బెంగాలీ, తమిళ, మరాఠీ, కన్నడ భాషలలోని అనువాదాలను సంప్రదించేవారు. వీటిని గ్రీకు, హీబ్రూ పాఠాలతో సరిపోల్చి చూసేవారు. ఈ అనువాద క్రమంలో జీతమిచ్చి, సమర్థులైన నేటివులను నియమించారు. వారే ఈ ఆంధ్రీకరణాన్ని పరిసమాప్తం చేశారు." అని ఈ అనువాదాన్ని గురించి ఆరుద్ర అన్న మాటలు ఇక్కడ స్మరించదగినవి. (ఆరుద్ర 1990 : 216)

క్రైస్తవ మత సాహిత్యానికే కాక తెలుగు భాష లోని ప్రాచీన సాహిత్యానికి కూడా బ్రౌన్ చేసిన సేవ ఎంతో మంది పండితుల మన్ననలను పొందింది.

"తెలుగు భాషా సాహిత్యములకై, తన జీవిత కాలమంతయు కృషి చేసిన సి. పి. బ్రౌను దొర (1798 - 1884) వలన కలిగినంత లాభము తెలుగునకు మరి ఏ పాశ్చాత్యుని వలనను కలుగలేదనుట సత్యదూరము కాదు. ప్రబంధముల పాఠములను నిర్ణయించుట మొదలు అచ్చునకు వీలగునట్లు తెలుగు లిపిని సంస్కరించునంతవరకు అతని ప్రభావము తెలుగుపై కలదు. .... అంతకు పూర్వము తెలుగు భాషలో 'కాంబెల్' 'విలియం బ్రౌన్' మొదలైన వారు కృషి చేసిననూ, సి. పి. బ్రౌన్ తెలుగు భాషా సాహిత్యముల యందు తనకున్న మక్కువ యందు వారిని మించెను..... అతడు తెలుగులో కృషిచేసి అలంకరించిన ప్రతి రంగమునను ఆతని ప్రభావము పడెను". (వీరభద్రరావు 1986 : 125-126)

తెలుగు బైబిలు అనువాద విషయంలోనే కాక తెలుగు భాషా సాహిత్యాలకు ఎంతో కృషి చేసిన ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ తన 87వ యేట(12.12.1884) కాలధర్మం చెందారు.

జాన్ గోర్డన్ మరియు ఎడ్వర్డ్ ప్రిచెట్ **(John Gordon and Edword Prichett 1818)**

1812 సంవత్సరంలో ప్రిచెట్ లండన్ మిషనరి సంస్థ ద్వారా విశాఖపట్టణం వచ్చారు. ఈయన డెస్ గ్రాంజెస్‌కు సహాయ పడటానికి వచ్చిన మిషనరి. ప్రిచెట్ కంటె ముందే జాన్ గోర్డన్ భారత దేశానికి వచ్చారు. ప్రిచెట్, గోర్డన్‌లు ఉభయులు ఆనందరాయరు సహాయంతో బైబిలు అనువాదం చేయగా 1818 లో మద్రాసు సహాయక బైబిలు సొసైటి ప్రచురించింది. 1824 లో ప్రిచెట్, 1828 లో గోర్డన్ మరణించారు. పై అనువాదాన్నె 1829 లో పునర్ముద్రించారు.

గోర్డన్, ప్రిచెట్ ఇద్దరూ ఇంగ్లీషు నుండి పాతనిబంధనను అనువాదం చేశారు. దీనిలో అవసరమైన చోట్ల జాన్ గోర్డన్ అనుబంధాలు ఉన్నాయి. రిచర్డ్ డి. జాన్ స్టన్ (Richard D.Johnston), జాన్ గోర్డన్ కుమారుడైన జె.డబ్ల్యుగోర్డన్ దీనిలో ఉన్న తప్పులు సవరించారు. ఇది మూడు సంపుటాలుగా వెలువడింది. అవి: అ) మొదటి సంపుటి (1851) లో *ఆది కాండము నుండి యెహోషువా వరకు;* ఆ) ద్వితీయ సంపుటి (1852) *లో న్యాయాధిపతులు నుండి యోబు వరకు;* ఇ) తృతీయసంపుటి(1854)

కీర్తనలు గ్రంథం నుండి మలాకీ వరకూ. 1854 లో పాతనిబంధన గ్రంథం అచ్చు అయింది.1845 లో కీర్తనలు గ్రంథం అచ్చు అయింది. వీటిని మద్రాసు సహాయక బైబిలు సొసైటి వారు ప్రచురించారు.

## జాన్ రీడ్ (John Reed - 1841)

రీడ్ లండన్ మిషనరి. ఈయన బళ్ళారి ప్రాంతంలో మతప్రచారం చేశారు. రీడ్ *ఆదికాండము* అనువాదం చేశారు. 1841 లో మద్రాసు సహాయక బైబిలు సొసైటి వారు దీన్ని ప్రచురించారు. దీనిమీద ఇ.పోర్టర్ (విశాఖపట్టణంలోఉన్న మరొక లండను మిషనరీ) సంతకంకూడాఉంది

అదేకాలంలో ఒక తాత్కాలిక ప్రతి *మోషే పంచగ్రంథము మొదటి దిన వృత్తాంతములు, రెండవ దినవృత్తాంతములు* కలిపి ఒకే సంపుటిగా వెలువడింది. దీనిమీద అభిప్రాయాలను కోరుతూ అన్ని క్రైస్తవ మత సంస్థలకూ దీని ప్రతులను పంపించారు దీనిలో *ఆదికాండము, నిర్గమకాండము* లో 20 అధ్యాయాలు జాన్ గోర్డన్ అనువదించినవి. *మోషేపంచగ్రంథము* ఎడ్వర్డ్‌ప్రిచెట్ అనువాదం చేసినది. దీనిని జాన్ రీడ్, విలియం హోవెల్ అనే లండన్ మిషనరీలు సవరించారు.

## నెవెల్ (Ne well 1841)

నెవెల్ అమెరికన్ మిషనరీల అండతో కొత్తనిబంధనకు మరొక అనువాదం సిద్ధంచేశారు. *మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్తలు, అపోస్తలుల కార్యాలు, రోమాపత్రిక* మొదలైనవాటిని 1844 లో మద్రాసు సహాయక బైబిలు సొసైటీ ప్రచురించింది. నెవెల్ సహచరులు కూడా పాతనిబంధనలోని *సంఖ్యాకాండము, ద్వితీయోపదేశ కాండము, దినవృత్తాంతములు*మొదలైన గ్రంథాలు అనువాదం చేశారు. వాటిని కూడా ఈ సంస్థ ప్రచురించింది.

## అనువాద సవరణ కమిటీ 1835

1835 లో తొలి అనువాద సవరణ కమిటీ ఏర్పడింది.వీరు ఎడ్వర్డ్ ప్రిచెట్, జాన్ గోర్డన్ తయారు చేసిన సామగ్రితో 1839 లో కీర్తనల గ్రంథాన్ని సవరించి ప్రచురించారు. *మార్కు, లూకా, యోహాను సువార్తలు*

1844 లోనూ మద్రాసు సహాయక బైబిలు సొసైటీ, నిర్గమకాండము ను ప్రచురించింది. ఇదే సంవత్సరం బైబిలుకు తెలుగు-ఇంగ్లీషు ద్విభాష (Dig lot Edition) గ్రంథం వెలువడింది. దీనిలో లూకా, యోహాను సువార్తలున్నాయి.దీని ప్రతిలండన్‌లోని బ్రిటీషు గ్రంథాలయంలో ఉంది.

## అనువాద సవరణ కమిటీ 1844

1844 లో మళ్ళీ కొత్త సవరణ కమిటీ ఏర్పడి, ఎడ్వర్డ్ ప్రిచెట్ అనువాదం ఆధారంగా ప్రయోగాత్మక అనువాదం ఒకటి చేశారు. 1853 లో అమెరికన్ బాప్టిస్టు తెలుగు మిషను కోసం మద్రాసు మిషన్ ప్రెస్ వారు సువార్తా సామరస్యం ( A Gospel Harmony) అనే పుస్తకాన్ని ప్రచురించారు. 1854 లో రెవరెండ్, మెస్సర్స్ గార్డెన్ ప్రిచెట్ లు చేసిన అనువాదాన్ని బ్రిటిష్ అండ్ ఫారిన్ బైబిల్ సొసైటీ (1804 లో స్థాపితం) స్వర్ణోత్సవ సందర్భంగా అచ్చు వేశారు. మరికొన్ని అనువాద భాగాలను మద్రాసు సహాయక బైబిలు సొసైటీ అచ్చువేసింది.

1854లో మద్రాసు సహాయక బైబిలు సొసైటి వారు మత్తయి సువార్తను ప్రచురించారు. 1856 లో పి.బక్లాండ్ గ్రీకు భాషనుండి తెలుగులోకి కొత్త నిబంధన ను అనువాదం చేశారు. 1861 లో *లూకా సువార్త ,అపోస్తలుల కార్యాలు* లను మద్రాసు సహాయక బైబిలు సొసైటీ ప్రచురించింది.

## జాన్ హే, జె.యస్ వార్డ్‌లా ( John Hay, J.S.Ward law 1856)

రెండవ సవరణ కమిటీ (1844) లో మూలగ్రంథ నిర్ణయంలో అభిప్రాయ భేదాలు వచ్చి, అనువాదం నత్తనడక నడిచింది. గ్రీకు గ్రంథాన్ని ఆధారంగా చేసుకొని అనువాదం చేయాలని కమిటీ తీర్మానించి, బ్రిటిష్ అండ్ ఫారిన్ బైబిల్ సొసైటీకి ఒక లేఖ రాసింది. ఈ అనువాద కమిటీలో ముఖ్యులైన జె.యస్. వార్డ్‌లా, జాన్ హే (లండన్‌మిషనరీలు) కొత్త నిబంధన అనువాదంలో కొంత స్వతంత్రతను పాటించి అనువాదాన్ని పూర్తి చేశారు. పాత నిబంధన అనువాద సవరణ విషయంలో కమిటీ లోని ఇతర సభ్యులతో సహకరించారు. ఇది 1856 లో అచ్చుఅయింది. దీనిలో అవసరమైన చోట్ల పాదసూచికలు, వ్యాఖ్యానం ఉన్నాయి. దీనిని అనువాదకుల కోసం లండన్ మిషన్ ప్రెస్, విశాఖపట్టణం వారు ప్రచురించారు.

**విలియం హోవెల్ (William Howell)**

విలియం హోవెల్ 1858లో *The book of Common Prayer* ను తెలుగులోకి అనువదించగా క్రైస్తవ జ్ఞాన ప్రచార సమాజం (Society for Propagating of Christian Knowledge[SPCKj]) వారు దీన్ని ప్రచురించారు. (*Historical Catalogue of Printed Christian Scriptures in the Languages of Indian Sub-Continent* p.438).

ఇదే మూల గ్రంథానికి మరొక తెలుగు అనువాదం ఉన్నట్లుగాను అది 1849లో మద్రాసులోని అమెరికన్ మిషన్ ప్రెస్ వారిచేత *A Teloogoo translation from the book of Common Prayer ... Consisting of the portions in ordinary use* అనే పుస్తకం ప్రచురించబడినట్లుగాను *Historical Catalogue of Printed Christian Scriptures in the Languages of Indian Sub-Continent* అనే గ్రంథంలో 437 వ పుటలో కనిపిస్తుంది

**కొత్త సవరణ కమిటీ (1865)**

1865 లో ఒక కొత్త అనువాద సవరణ కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో వివిధ క్రైస్తవ మత ప్రచారక సంస్థల ప్రతినిధులు ఉన్నారు. వారు: జె. చాంబర్లిన్ (J.Chamberlain) (ఆర్కాట్ మిషన్ ఆఫ్ ద అమెరికన్ డచ్ ఫార్మ్‌డ్ చర్చి) లేమన్ జేవెట్ (Lyman Jewett) ( (ఏ.బి.ఎమ్.యు.), ఎం. రత్నం (M.Ratnam) (సి.ఎం.ఎస్.), ఏ.ఎచ్.ఆర్డెన్ (A.H.Arden) (సి.ఎం.ఎస్.), జే.క్లే (J.Clay) (ఎస్.పి.జి.), పి.పి.జనార్ధన్ (P.P.Janardhan) (ఎల్.ఎమ్.ఎస్.), ఎడ్విన్ లేవిస్ (ఎల్.ఎమ్.ఎస్.), (Edwin Lewis).

1872 వరకు ఈ కమిటీ పని చాలా మందకొడిగా సాగింది. ఈ కమిటి వారందరు మొట్టమొదటి సారి 1873 లో సమావేశమైనారు. దీనికి జాన్ హే ప్రధాన సవరణ కర్త. హే తన పూర్తి సమయాన్ని ఈ అనువాద సవరణ పనికే కేటాయించారు. దశలవారీగా అనేక సార్లు అనువాద సవరణ జరిగింది. ఈ సవరణ కమిటీ కొత్తనిబంధనకు ఒక తాత్కాలిక ప్రతిని (1880) ప్రచురించింది. దీనిని జాన్ హే మరోమారు సవరణ చేశారు. అదే సంవత్సరం ఈ ప్రతినిధి కమిటీ సవరణచేసిన *లూకాసువార్తను* విడిగా అచ్చువేశారు. ఆతర్వాత 1881 లో మద్రాసు సహాయక బైబిలు సొసైటి పాత, కొత్త నిబంధనలున్న '*ది హోలీ బైబిలు*' ను ప్రచురించింది.

1879 లో అనువాద సవరణ ప్రతినిధి బృందం రెండు విభాగాలుగా పనిచేయలానికి తీర్మానించుకుంది. అవి: అ) పాతనిబంధన విభాగం, ఆ)కొత్తనిబంధన విభాగం. ఈ ప్రతినిధి బృందానికి అధ్యక్షుడైన జ్.చాంబర్లేన్, సమావేశకర్త అయిన జాన్‌హే అనువాద శైలిలో ఏకరూపత సాధించటం కోసం ఈ రెండు విభాగాలవారితోని కలిసి పనిచేశారు. ఈ బృందం 1881 లో ఒక తాత్కాలిక ప్రతిని విడుదల చేసింది. జాన్ హే కొత్త నిబంధనను పూర్తిగానూ పాతనిబంధనలోని కొన్ని భాగాలనూ సవరించారు.

అనువాద సిద్ధాంతాలను వేదాంత విషయాన్ని, సాంకేతిక పరమైన అంశాలను దృష్టిలో ఉంచుకొని జాన్ హే కొత్తనిబంధనకు ముందుమాట రాశారు. దీని ప్రభావం తర్వాత అనువాదకులపైన, సవరణలపైన పడింది.

### కొత్తనిబంధన **(1881)**

1872 లో అనువాదం చేసిన ప్రతినే కొంత సవరించి అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ యూనియన్ (ఎ.బి.యం.యు.), కెనడియన్ బాప్టిస్ట్ మిషనరీలైన యల్.జెవెల్, డి.డౌని, ఆర్.ఆర్.విలియమ్స్, మరి ముగ్గురు సభ్యులు కలిసి ప్రచురించారు. దీనికి ఆర్థిక సహాయాన్ని ఎ.బి.యం.యు. సంస్థ అంద చేసింది.

### పాతనిబంధన భాగాలు **(1881 - 1904)**

1881 - 1904 ల మధ్యకాలంలో అచ్చయిన పాత నిబంధన భాగాలు కొన్ని ఉన్నాయి. అవి:*ఆది కాండము* (1883,1885), *నిర్గమ కాండము* (1885,1887), *యోబు* (1889), *కీర్తనలు* (1881,1883,1894), *యెషయా* (1890, 1892), *యోనా* (1892), *దానియేలు* (1893), మొదలైనవి.

### కొత్తనిబంధన భాగాలు **(1881 - 1904)**

1881 - 1904 ల మధ్యకాలంలో అచ్చయిన కొత్త నిబంధన భాగాలు కొన్ని ఉన్నాయి. అవి: *మత్తయి* (1894), *మార్కు* (1893,1900) , *లూకా* (1893), *రోమా* (1892), *గలతి* (1892), *యాకోబు పత్రిక* (1893), *యోహాను రెండవ పత్రిక* (1893) , *అపోస్తలుల కార్యాలు* (1888), మొదలైనవి.

ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం ప్రచురించినవి **(1890 - 1904)**

1890 - 1904 ల మధ్యకాలంలో సవరణల చిత్తుప్రతికి సంబంధించిన అనేక భాగాలను కేవలం ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం ప్రచురించారు. అవి: *నిర్గమకాండము*(1901), *లేవి కాండము*(1901), *సంఖ్యాకాండము* (1901), *ద్వితీయోపదేశకాండము*(1901), *యెహెజ్కేలు* (1891), *మత్తయి*(1899) *మార్కు*(1899) *లూకా*(1899) *యోహాను*(1899) సువార్తలు. *అపోస్తలుల కార్యాలు*(1894), *రోమా*(1898), *కొరింథీయులకు రాసిన మొదటి లేఖ* (1898) , *కొరింథీయులకు రాసిన రెండవ లేఖ* (1898).

కొత్తనిబంధన గ్రంథాన్ని ముద్రణాలయానికి పంపేముందే ఉమ్మడి ప్రతినిధుల బృందం *బాప్తీస్మం* (Baptism) అనే పదాన్ని లిప్యంతరీకరణ చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించింది.

మద్రాసు సహాయక బైబిల్ సొసైటి *కొత్తనిబంధన* (1904), *కీర్తనలు* (1905), *కొత్తనిబంధన*(1905), *మత్తయి సువార్త*(1906), *కీర్తనలు*(1907) మొదలైన గ్రంథాలను ప్రచురించింది.

1904 లో అనువాద సవరణ ప్రతినిధులబృందం నాలుగు సువార్తలను సవరణ చేసి, తొలి ప్రతిని సిద్ధంచేసింది. మిగిలినవి జాన్ హే చేసిన అనువాదం నుండి గ్రహించి *'ద హోలీ బైబిల్'* అనే గ్రంథాన్ని ప్రచురించారు. ఇదే సంవత్సరం *లూకా సువార్త* ద్విభాషా ప్రతి ఒకటి వెలువడింది. దీనిలో ఇంగ్లీషు, తెలుగు భాషల పాఠాలు ఎదురెదురు పుటలలో ఉన్నాయి.

1916 లో గ్రీకు నుండి అనువాదంచేసిన రెండు కొత్తనిబంధనలను మద్రాసు సహాయక బైబిలు సొసైటి ముద్రించింది. 1918 లో కొత్తనిబంధన తాత్కాలిక ప్రతిని అమెరికన్ బాప్టిస్ట్ తెలుగు మిషన్ వారు అచ్చు వేశారు. దీనిని ఎల్.జావెల్ గారు సవరించారు.

జాన్ హే సవరించిన *యోబు* (1889) *యిర్మియా* (1888), *విలాపవాక్యాలు* మొదలైనవి 1890 లో అచ్చు అయిన *దిహోలీ బైబిలు* లో చేర్చారు. 1891 లో కొత్తనిబంధన ను మద్రాసు సహాయక బైబిలు సొసైటి వారు అచ్చువేశారు. ఇది తొలి తెలుగు రిఫరెన్సు బైబిలు (కొత్తనిబంధన) 1893 లో *కొత్త నిబంధనను*, *లూకా సువార్తను* బైబిలు సొసైటీ వారు ప్రచురించారు. ఇందులో *లూకాసువార్త* తెలుగు-సంస్కృత భాషల పాఠాలు

ఎదురెదురు పుటలలో ప్రచురించిన ద్విభాషాప్రతి. 1891 లో జాన్ హే కాలధర్మం చెందారు.1893 లో ఈ ప్రతినిధి బృందం మిగిలిన *కొత్త నిబంధన* భాగాలను పూర్తి చేసింది.

1895 లో ఇ.లేవిస్ ప్రధాన సవరణకర్తగా నియమితులైనారు. ఈయన రెవరెండ్. డి.అనంతం అనే సి.యం. యస్ మిషనరీతో కలిసి పనిచేశారు. ఈ అనువాద సవరణ ప్రారంభించిన ఎనిమిది నెలలకు ఇ.లేవిస్ మరణించారు. ఆ తర్వాత డి.అనంతం జె.ఆర్.బేకన్ (J.R.Bacon), బి.సీనయ్య (B.Synayya) లు ఈ అనువాద కార్యక్రమాన్ని పూర్తిచేశారు.

బైబిలు సొసైటి వారు 1900లో *కొత్తనిబంధన, కీర్తనలు* కలిపి ఒక గ్రంథంగా ప్రచురించారు. ఇదే సంవత్సరం వారే పూర్తి తెలుగు బైబిలు గ్రంథాన్ని పునర్ముద్రించారు.

1901 లో వ్యాఖ్యానసహితమైన కొత్త నిబంధనను అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ వారు, ఎస్. పి. సి. కె. మద్రాసు వారు కలసి దీనిని అచ్చు వేశారు.

ప్రత్యేక సంపుటాలు **(1901-1906 )**

1901-1906 మధ్య కాలంలో ప్రత్యేకంగా ఆరు సంపుటాలు అచ్చు అయినాయి. వీటిలో వివరణాత్మక వ్యాఖ్యానం, రిఫరెన్సులూ ఉన్నాయి. అవి: అ) *మత్తయి సువార్త* - డా. జాన్ మెక్ లారిన్ (Dr.John Mc Laurin 1901), ఆ)*మార్కు లూకా సువార్తలు* - డబ్ల్యు.బి.బాగ్స్ (W.B.Boggs1903), ఇ) *యోహాను సువార్త* - డా. జాన్ మెక్ లారిన్ (Dr.John Mc Laurin 1905) , ఈ) *అపోస్తలుల కార్యాలు* - డా. జాన్ మెక్ లారిన్ (Dr.John Mc Laurin 1902), ఉ) *రోమా* - జె.హెన్రిచ్ (J.Heinrichs 1903), ఊ) *కొరింథీయులకు రాసిన మొదటి లేఖ నుండి ఫిలిప్పీయులవరకు* డా. జాన్ మెక్ లారిన్ (Dr.John Mc Laurin 1906) ఈ సంపుటాలు తర్వాత మళ్ళీ ఎప్పుడూ పునర్ముద్రణకు నోచుకోలేదు.

1904 లో పూర్తిగా సవరించిన తెలుగు బైబిలు అనువాదాన్ని మద్రాసు సహాయక బైబిలు సొసైటీ వారు అచ్చు వేశారు. ఈ బైబిలు అనువాదంలో సర్వేశ్వరుడు అనే పదాన్ని యెహోవా అనే పదానికి పర్యాయ పదంగా వాడారు. ఇది ఆనాటి క్రైస్తవ సంఘాలలో పెద్దదుమారం రేపింది. ధర్మశాస్త్రం అనే పదానికి బదులుగా మోషే న్యాయ ప్రమాణం అనే

పదాన్ని ప్రయోగించారు. 1911 వరకూ ఈ పదాలను తెలుగు బైబిలు అనువాదంలో ఉంచి 1912 లో సర్వేశ్వరుడు అనే పదాన్ని యెహోవా గా మార్చి ప్రచురించారు.

1910 లో ఎఫ్.ఎల్.మార్లెర్ (F.L.Marler) రాసిన *మార్కు సువార్త* వ్యాఖ్యానాన్ని క్రిష్టియన్ లిటరేచర్ సొసైటి మద్రాసు వారు ప్రచురించారు. దీనిలో వివరణాత్మక పాదసూచికలు ఉన్నాయి.

1911 లో *పాత నిబంధన* అనువాదాన్ని పునర్ముద్రించారు. ఈ సంవత్సరం లోనే దక్షిణ భారతదేశంలో చిన్న పిల్లలకు బహూకరించటానికి అనువైన పట్టప్రదాన ప్రతులను (Coronation Editions) అచ్చువేశారు.

1912 లో పునఃసవరణలతో తెలుగు బైబిలు అచ్చుఅయింది. ఈ సంవత్సరమే *కొత్తనిబంధన* అనువాదాన్ని కూడా ప్రచురించారు. *రోమీయులకు రాసిన లేఖ* కు వ్యాఖ్యానం కూడా అచ్చుఅయింది. ఈ వ్యాఖ్యానాన్ని రెవరెండ్. జె.అబెర్లీ (Rev. J.Aberly) గారు పి.ఫిలిప్ లైజరింగ్ (P.Philip Leisering) సహాయంతో రచించారు.

1913 లో *పరిశుద్ధగ్రంథమును* బైబిలు సొసైటి వారు ముద్రించారు. ఇదే సంవత్సరం *మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్త* లకు పద్యరచనలు వెలువడ్డాయి.

ఏలూరుకు దగ్గరలో ఉన్న లక్కవరం జమిందారు రాజా మంత్రిప్రగడ భుజంగరావు గారు ఈ సువార్తలను పద్యాలలో రాశారు. వీరి భార్య అనారోగ్యానికి గురి కావటంవల్ల గుంటూరులోని లూథరన్ మిషన్ ఆసుపత్రి (నేటి కుగ్లర్ ఆసుపత్రి) లో వైద్యంకోసం చేర్పించారు. అప్పుడు ఆ ఆస్పత్రి లోని డాక్టరు అయిన కుగ్లరు అమ్మగారు వారిపై చూపించిన ప్రేమ, చేసిన సేవ ఆయనను ఎంతగానో ప్రభావితుణ్ణి చేసి ఆయనను క్రైస్తవ మతం పట్ల, క్రైస్తవ మత గ్రంథాల పట్ల ఆకర్షితుణ్ణి చేశాయి. దాని ఫలితంగానే ఆయన ఈ సువార్తలను పద్యరూపంలో రాశారు. *మత్తయిసువార్త* పద్యగ్రంథాన్ని ముందు ప్రచురించారు. ఆతర్వాత *లూకాసువార్త పద్యగ్రంథాన్ని* ప్రచురించారు. *లూకాసువార్త* లో *మత్తయిసువార్త*లోని పద్యరచనా పద్ధతి మీద కొన్ని అభిప్రాయాలను వాటికి సంబంధించిన కొన్ని వివరణలను కూడా చేర్చారు. భుజంగరావు గారి *యోహాను సువార్త* పద్యగ్రంథానికి ఉపోద్ఘాతం ఇంగ్లీషు భాషలో రాయబడింది. ఆ సంవత్సరం

లోనే కొరింథీయులకు రాసిన లేఖకు వ్యాఖ్యానం అచ్చు అయింది. ఇదే సంవత్సరం రెవరెండ్ డబ్ల్యు. హోవార్డ్ కాంబెల్ (Rev.W.Howard Campbell) అనే లండను మిషనరీ మూడు పుస్తకాలు రాశారు. అవి: అ) దేవునిలో నమ్మకానికి పునాదులు,(Grounds for the Belief in God) ఆ) క్రైస్తవ అధారాలు (Christian Evidences) ఇ) క్రైస్తవ వేదాంతం(Christian theology).

1914 లో మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్తలను, అపోస్తలుల కార్యాలను లాటిన్ భాషనుండి రెవరెండ్ ఫాదర్ డి.థామస్ (D.Thomas) అనువాదం చేశారు దీనిలో వివరణలతో కూడిన వ్యాఖ్యానం కూడా ఉంది. సంవత్సరంలోనే భుజంగరావు గారి మార్కుసువార్త పద్యరచన అచ్చయింది. దీనిలో లూకా, యోహాను సువార్త లమీద ప్రముఖులు రాసిన అభిప్రాయాలూ, వివరణలూ ఉన్నాయి.వీటిని యస్. యన్.ప్రెస్.వారు ప్రచురించారు. రోమా (1915) రాజమండ్రి లోను గలతీయులు (1914) గుంటూరు లోనూ అచ్చు అయ్యాయి. తాతపర్తి. నారాయణస్వామి (Tataparti Narayana swaamy) గారు యోహాను సువార్తను పద్యాలలో రాశారు. దీనిని వైశ్యముద్రణాలయం మద్రాసువారు అచ్చు వేశారు.

1917 లో కొత్తనిబంధన రిఫరెన్సు బైబిలు ఎ.ఎం.బాగ్స్ (A.M.Boggs) గారు మరి కొంత మందితో కలిసి తయారుచేశారు. తర్వాత పాతనిబంధనరిఫరెన్సును కూడా పూర్తిచేసి సమగ్ర రిఫరెన్సు తెలుగు బైబిలు ను అచ్చు వేశారు.

1923 లో ఇ.ఒ.షుగ్రెన్ (E.O.Schugren) కొత్త నిబంధనలో కొంత భాగాన్ని గ్రీకు నుంచి అనువాదంచేసి దానికి, పూర్వపు అనువాదాలనుండి గ్రహించిన మిగిలిన భాగాలను చేర్చి ప్రచురించారు. ఇందులో రిఫరెన్సులు, వివరణ, ఉపశీర్షికలు పొందుపరచబడ్డాయి.

1924 లో ఎ.బి.యం కి చెందిన ఎఫ్.టి.షిఫామ్ (F.T.Shipham) లూకా, మార్కు సువార్తల ప్రతిని తయారుచేశారు. దీనికి మద్రాసు మిషనరీ సలహా ప్రతినిధులు సహాయపడ్డారు. ఇదే సంవత్సరం రాజా మంత్రిప్రగడ భుజంగరావు గారు రాసిన కొత్తనిబంధన పద్యప్రతి వెలువడింది. పద్యంలో ఉన్న మార్కు సువార్త, కీర్తనలు మద్రాసు వారు మళ్ళీ విడిగా ప్రచురించారు. లూకా, మార్కు సువార్త లు జోసఫ్ ఇండస్ట్రియల్ ప్రెస్ వారు నెల్లూరులో

అచ్చువేశారు.

1924 నుండి 1925 మధ్యకాలంలో *రోమా నుండి ప్రకటన* వరకు రెవరెండ్ ఫాదర్ డి. థామస్ గారు అనువాదం చేశారు. దీనిని నెల్లూరు లో ముద్రించారు. 1925 లో *అపోస్తలుల కార్యాలు* ప్రతిని మద్రాసు వారు అచ్చువేశారు. వీరే గ్రీకునుండి అనువాదంచేసిన కొత్తనిబంధనను ప్రచురించారు. డి.అనంతం, ఎ.యం.బాగ్స్, ఎఫ్.ఎల్.మార్లర్ కలిసి ఒక అనువాదం సిద్ధంచేశారు.

1926 లో మరో పరిశుద్ధగ్రంథ ముద్రణ జరిగింది. 1953 లో పాత, కొత్త నిబంధనలను 'రిఫరెన్స్'ల తో ప్రచురించారు. దీనికి ఎ.యం.బాగ్స్ ఆయన తల్లి ఎఫ్.ఇ.బాగ్స్, భార్య ఏ.యల్.బాగ్స్ లు పాతనిబంధన గ్రంథానికి రిఫరెన్స్‌లు తయారు చేశారు. 1939 లో అచ్చువేసిన కొత్తనిబంధన రిఫరెన్సు బైబిలునే మళ్ళీ ప్రచురించారు.

1960 లో *మార్కు సువార్త* ను బి.ఇ.దేవరాజ్ (వేదాంత పాఠశాల డోర్నకల్లు), యం.జె.ప్రకాశం (వయోజన విద్యా డైరెక్టరు), ఇ.ప్రకాశం ( బైబిలు సొసైటీ, సెక్రటరీ) మొదలైన వారు కలసి తయారు చేశారు.

1963 లో గుర్రం జాషువా గారు కొత్తనిబంధన గ్రంథాన్ని పద్యాలలో రాశారు. దీనికి *క్రీస్తు చరిత్ర* అని పేరు పెట్టారు. ఈ గ్రంథం కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి పొందింది. దీనిని మద్రాసు ఎస్.పి.సి.కే. వారు ప్రచురించారు.

1966 లో గుడిపాటి వెంకటాచలం (చలం) గారు కొత్త నిబంధన గ్రంథంలోని నాల్గు సువార్తలను అనువాదం చేశారు. దీనికి *శుభ వార్తలు* అని పేరు పెట్టారు. తెలుగులో ఇదే పూర్తి వ్యావహారిక భాషలో రాసిన తొలి బైబిలు. చలం *కొత్త నిబంధన* ఆధారంగా *జీసస్ జీవితం* అనే గ్రంథాన్ని స్వతంత్రంగా రచించారు. ఈ రెండు గ్రంథాలను రమణాస్థాన్ ప్రచురణలు, తిరువణ్ణామలై వారు ప్రచురించారు.

ఈ సంవత్సరంలోనే ఎ.కృష్ణమాచార్య గారు అనువదించిన *కీర్తనలు* గ్రంథం కూడా ప్రచురితమైంది. ఇందులోని 'కీర్తనలు' భారతీయ స్వర రాగాలకనుగుణంగా రూపొందించబడ్డాయి. దీనిలో రిఫరెన్స్‌లు, పాదసూచికలు, తప్పొప్పుల పట్టిక ఉన్నాయి.

1953లో ఇ.ప్రకాశం కమిటీ పరిష్కరించి ప్రచురించిన *పరిశుద్ధ*

గ్రంథం 1958 లో పునర్ముద్రించబడింది. ఇది మళ్ళీ కొన్ని సవరణల తోనూ, పాదసూచికలతోనూ 1967లో ఇంగ్లాండులో ముద్రించబడింది.

ఈ సంవత్సరంలోని *మార్కు సువార్త* చిత్తు ప్రతిని తెలుగు బైబిలు పునస్సమీక్షణ సంఘం ప్రజాభిప్రాయం నిమిత్తం విడుదల చేసింది. బైబిలు సొసైటీ, బెంగుళూరు వారి ఈ ప్రచురణ ఇంగ్లాండులో అచ్చు అయింది.

1971లో ఆంధ్ర కాథలిక్ బైబిల్ అనువాదక కమిటీ, గుంటూరు వారు *యోబు* గ్రంథాన్ని ప్రచురించారు. వీరే *మత్తయి సువార్త* ను 1972 లో ప్రచురించారు.

1972 లో పూదోట జోజయ్య నాగుళ్ళ గురుప్రసాదరావు గార్ల అనువాదం *ఆది కాండము* ఆంధ్ర కాథలిక్ బైబిల్ సొసైటీ వారు ప్రచురించారు. అదే సంవత్సరం *మార్కు, లూకా సువార్తలు* కూడా అచ్చు వేశారు.

ఈ సంవత్సరంలోనే వాడుక భాషలో *లూకా సువార్త* ను నుప్పోగు ఇశ్రాయేలు (Nuppogu Israel) గారి అనువాదాన్ని ఆంధ్రప్రదేశ్ సహాయక బైబిలు సొసైటి వారు అచ్చు వేశారు.

1973 లో కళాప్రపూర్ణ కొండవీటి వెంకటకవి అనువాదం వెలువడింది. దీనికి *క్రీస్తు సువార్త* అని పేరు పెట్టారు. ఈ కాథలిక్ పరిశుద్ధ గ్రంథ అనువాదాన్ని సెయింట్ మైకల్స్ ఇండస్ట్రియల్ స్కూల్ ప్రెస్, రింగ్ రోడ్, గుంటూరు వారు ప్రచురించారు. ఇందులో *మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్త* లున్నాయి. దీని 'సవరణ'ను ఫాదర్ గాలిబాలి, ఫాదర్ పాడిబండ్ల విలియం, సిస్టరు ఏరువ ఇగ్నేషియస్ గార్లు చేశారు.

1974 లో వచ్చిన *యోహాను సువార్త* ను ది గుడ్ న్యూస్ లిటరేచర్ సెంటర్ వారు *ది లివింగ్ బైబిల్* ఆధారంగా అనువాదం చేశారు. దీనిలో అక్కడక్కడ పాదసూచికలు ఉన్నాయి. పఠితల అవగాహనను పరీక్షించే ప్రశ్నలు కూడా ఒక పుటలో పొందుపరచబడ్డాయి.

1976 లో ఎస్. ఇశ్రాయేలు, రమాపతిరావు, హాల్, మిగిలిన కమిటీ సభ్యులు కలిసి *రూతు* గ్రంథాన్ని సంయుక్తంగా అనువాదం చేశారు. దీనిని బైబిలు సొసైటీ ఆఫ్ ఇండియా వారు అచ్చు వేశారు.

ఇదే సంవత్సరం కొత్త నిబంధన ను *క్రీస్తు జీవితం - సందేశం* అనే

పేరుతో గుడ్ న్యూస్ లిటరేచర్ సెంటరు సికింద్రాబాదు వారు అచ్చు వేశారు. దీనిలో అవసరమైన పదాలకు అర్థాలు, రిఫరెన్సులు, వివరణలు ఉన్నాయి.

1984 లో *పవిత్ర గ్రంథం* అనే పేరుతో వ్యావహారిక భాషలో వచ్చిన సమగ్రమైన బైబిలు అనువాదాన్ని గ్రేస్ మినిస్ట్రీస్, జి.ఆర్. క్రో (G.R.Crow) వారు అచ్చు వేశారు.

ఈ సంవత్సరం లోనే *పరిశుద్ధ బైబిల్* అనే పేరుతో మరొక అనువాదం కూడా వెలువడింది. దీనిని ఆర్.ఆర్.కె.మూర్తి గారు అనువాదం చేశారు. దీనిని లివింగ్ బైబిల్సు ఇండియా, సికింద్రాబాదు వారు అచ్చు వేశారు. ఏ కారణంవల్లనో మరి కొద్ది కాలానికే దీని పంపిణీని నిలిపివేశారు.

1990 లో *పవిత్ర గ్రంథము* అనే పేరుతో సంపూర్ణ కాథలిక్ అనువాదం వెలువడింది. దీనిలోని పాత నిబంధన భాగాన్ని పూదోట జోజయ్య గారు కొత్త నిబంధన భాగాన్ని బిషప్ గాలిబాలి, ఫాదర్ పాడబండ్ల విలియం, సిస్టర్ ఏరువ ఇగ్నేషియస్ అనువాదం చేశారు. ఇది సరళ గ్రాంథికంలో చక్కని తెలుగు నుడికారంతో సులభమైన శైలితో అందరూ అర్థంచేసుకొనేలా రచించబడింది. ఇదే తెలుగులో తొలి పూర్తి కాథలిక్ బైబిలు అనువాదం.

1992 లో *కొత్త నిబంధన* అనువాదాన్ని ట్రినిటేరియన్ బైబిల్ సొసైటి వారు ప్రచురించారు. దీని అనువాదకులు జి.ఆర్.లార్న్ (G.R.Lorne) గారు.

ఇదే సంవత్సరం వ్యావహారిక భాషలో మరొక కొత్త నిబంధన అనువాదం వచ్చింది. దీనిని డబ్ల్యు.బి.టి.సి. ఇండియా, బెంగుళూరు వారు ప్రచురించారు. 1993లో వ్యావహారిక భాషలో బైబిలు అనువాదకార్యక్రమం మరొకటి ప్రారంభమైంది. ఇది బైబిలు సొసైటీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో జరుగుతున్నది. ప్రొఫెసర్ జి.బాబురావు (క్రైస్తవ వేదాంత కళాశాల, సికింద్రాబాదు)గారు దీనికి సమన్వయ కర్త.

## ముగింపు

ఈ అధ్యాయంలో వివరించిన తెలుగు బైబిలు అనువాద చరిత్రను కూర్చటానికి ఈ పరిశోధకుని క్షేత్ర పరిశీలన(field work), ఈ కింది గ్రంథాలు తోడ్పడ్డాయి.

*1) Historical Catalogue of printed Christian Scriptrures in*

*the languages of Indian Sub-continent*. 1977.

2) *The Scriptures of the World*. 1991

3) J.S. M. Hooper's *Bible Translation in India, Pakistan and Ceylon*. 1963

4) Sunil Kumar Chatterjee's *William Carey and Awakening in India*. 1991.

5) టి. జాన్ రత్నంగారి *బైబిలు గ్రంథ చరిత్ర*. 1991,

6) యం. జోసయా రామాంజులు గారి *బైబిలు దొరికిన విధము*. 1952.

7) గుజ్జర్లమూడి కృపాచారి గారి *తెలుగు సాహిత్యానికి క్రైస్తవుల సేవ*. 1988.

ఇంకా తెలుగు బైబిలు అనువాదాలకు సంబంధిచిన అదనపు సమాచారం కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ఉన్నట్లు ఆ గ్రంథాలయ బైబిలు సొసైటిస్ విభాగపు అధికారి ది. రెవరెండ్ ఆలెన్ ఎఫ్. జెస్సన్ గారు ఈ పరిశోధకునిక రాసిన లేఖ (931/92/AFJ/CAC) లో పేర్కొన్నారు.

# మూడవ అధ్యాయం

# తెలుగు బైబిలు అనువాదాలు : చారిత్రక వర్ణనాత్మక భాషాంశాలు

# 3. తెలుగు బైబిలు అనువాదాలు : చారిత్రక వర్ణనాత్మక భాషాంశాలు

## తెలుగు లిపి

"లిపి అంటే లేపం చేయ బడేది, పూయబడేది. ప్రాచీన కాలంలో మొత్తం అక్షరాలకు ధ్వనులనో, స్వరాలనో వాడుక ఉండి ఉంటుంది. కనుక ఈ మాటల వ్యుత్పత్తిని బట్టి వర్ణ శబ్దం పురాతనమని, దానిని లేపనం చేయడం వల్ల లిపి అయిందని భావించవచ్చు". (రామచంద్ర1990 : 56)

ఒక భాషలోని ధ్వనులకు గల దృశ్యరూపం లిపి. ఇది క్రీస్తు పూర్వం ఆరేడు శతాబ్దాలకు ముందే మనకు ప్రచారంలో ఉంది. బుద్ధుని స్తూప స్తంభం మీద ఉన్న శాసనాలు, మహావీరుని సమాధి పైన ఉన్న శాసనాలు, మూడవ శతాబ్దపు అశోకుని శాసనాలు బ్రాహ్మీ లిపిలోను, ఖరోష్ఠి లిపిలోను ఉన్నాయి. బ్రాహ్మీ లిపి మన దేశంలోని లిపులన్నిటికి మూలమని పరిశోధకుల అభిప్రాయం. ఈజిప్టు వారి చిత్రలిపి ప్రపంచంలోని లిపులన్నిటికీ మూలమనే వాదం కూడా ఉంది. "మనలిపి కూడా చిత్ర లిపి నుండి రూపొందిందే". (రామచంద్ర:1990:51) ఈ చిత్రలిపే రేఖాలిపిగా పరిణమించి ఉండవచ్చునన్న అభిప్రాయం లిపిశాస్త్రజ్ఞులలో లేకపోలేదు. మొహంజోదారో, హరప్పలలో దొరికిన మట్టి ముద్రికల మీద లిపి రేఖారూపంలో ఉంది. అమరావతీ స్తూప శాసనాల లిపికి, అశోకుని శాసనాల లిపికి పోలికలు ఉన్నాయని, దక్షిణాది భాషల లిపులకు దక్షిణ బ్రాహ్మీ, ద్రావిడ బ్రాహ్మీ మూలమని పండితుల అభిప్రాయం. ఈ దక్షిణ బ్రాహ్మీ లిపినుంచే తెలుగు-కన్నడ లిపి, దక్షిణా పథంలోని లిపులు, బర్మా, సయాం, జావా,సింహళం లోని లిపులు ఏర్పడినాయి. "దక్షిణ బ్రాహ్మీలిపి నుంచే తెలుగు లిపి ఆవిర్భవించింది ".(రామచంద్ర:1979:345)

ఇక్ష్వాకులు, శాలంకాయనులు, విష్ణుకుండినుల కాలాలలో బ్రాహ్మీ

లిపి అనేక మార్పులు పొందింది. అక్షరాలపై అడ్డగీతలు పొడవవుతూ,వంకరవుతూ నేటి తలకట్టు గామారింది. చాళుక్యులు తెలుగులో వేయించిన శాసనాలలో అతి ప్రాచీనమైనది కుబ్జ విష్ణువర్ధనుని శాసనం. ఇది క్రీస్తు శకం 622 నాటిది. ఈ కాలపు లిపిని వేంగి చాళుక్యలిపి అంటారు. వేంగి చాళుక్యుల నాటి లిపి 11 - 12 శతాబ్దుల మధ్యకాలంలో కొంత మార్పుచెందింది. ఇదే రాయలనాటి తెలుగు - కన్నడ లిపులకు సన్నిహిత ప్రాచీన రూపం. ఆ తర్వాత 200 సంవత్సరాలకు - అంటే రెడ్డి రాజుల కాలంలో మొదలైన మార్పులు విజయనగర రాజుల కాలంనాటికి అధికమై తెలుగు-కన్నడ లిపులుగా విడిపోవటం మొదలైంది. అయినప్పటికి, 1746 లో రాసిన షూల్జి రచనలో (తొలి తెలుగు అచ్చు పుస్తకాలు) ఇంకా పాత లక్షణాలు (కన్నడ-తెలుగు పోలికలు) కనిపిస్తాయి. ఉదా: స ల. క్రమంగా అచ్చుయంత్రపు వాడుక పెరిగినకొద్దీ ఈ రెండు భాషల లిపుల మధ్య తేడాలు స్థిరపడి వేరువేరు లిపులుగా పరిణమించాయి.

## ముద్రణ

మన దేశానికి ముద్రణ యంత్రాన్ని తీసుకొచ్చినది పోర్చుగీసు వారు. భారతదేశపు ముద్రణ చరిత్ర ఆరంభమైంది వారితోనే. తెలుగులో అచ్చు అయిన తొలి పుస్తకం *మోక్షానికి కొంచుపొయ్యే దోవ* 1746 లో రెవరెండ్ బెంజమిన్ షూల్జి రచించి జర్మని లోని హాలే నగరంలో ముద్రించారు. 1772 నాటికి ముద్రణ యంత్రం చెన్న పట్నం చేరుకుంది. 1807లో తొలి తెలుగు వ్యాకరణం ప్రచురింపబడింది. 1830 నుండి అనేక నగరాలలో ముద్రణ యంత్రాలు నెలకొల్పబడ్డాయి.

## తెలుగు బైబిలు అనువాదాలు : లిపి విశేషాలు

### రాత పద్ధతి కంటె వేరుగా ఉండటం

అ) గుడి, ఎత్వం, ఏత్వం, ఒత్వం కుడివైపున ఇవ్వటం

| | | |
|---|---|---|
| గుడి : | ఇంటి కి | OT(1)-59 |
| | చీకటి | NT(2)-58 |

| | | |
|---|---|---|
| ఎత్వం : | ఈ నీళ్ళకం టె | OT(1) -1 |
| | ఒం టె లను | OT(8,9)-31 |
| ఏత్వం : | అనినదేమం టే | OT(1) -58 |
| | పొ ట్టే ళ్లకు | OT(10)-45 |
| ఒత్వం : | యొగుంట్టొ | OT(1)-56 |

'నొ,నో' లకు 'నొ, నో' లు రాయటం

| | | |
|---|---|---|
| నొ : | నొప్పి | OT(3) -51 |
| నో : | నోఖుడు (వ్యక్తి నామం) | OT(1)-8,12 |

'యొ' కు 'యొ' రాయటం

| | |
|---|---|
| మనిషి యొ క్క | NT(3) -42 |

ఒ ఓ లకు వొ వో లు రాయటం

| | |
|---|---|
| వొకటి | OT(1) -12 |
| వో తండ్రి | OT(2) -39 |

రేఫకు బదులుగా వలపలగిలక రాయటం

| | |
|---|---|
| అథ ౕము | OT(1)-21,52,61 |
| కతు ౕ ని | NT(1) -6,14 |

తెలుగు సంఖ్యలు - అరబిక్ సంఖ్యలు

తెలుగు బైబిలు అనువాదాల ఆరంభం నుండి పాత, కొత్త నిబంధనలో తెలుగు సంఖ్యలనే వాడారు. ఇవి 1881వ సంవత్సరంలో అరబిక్ సంఖ్యలుగా మారాయి.

| | |
|---|---|
| లూకా సువార్త 1812 | ౧౮౧౨ |
| లూకా సువార్త 1881 | 1881 |

| | | |
|---|---|---|
| ఆదికాండము | 1821 | ౧౮౨౧ |
| ఆదికాండము | 1881 | 1881 |

## తెలుగు బైబిలు అనువాదాలు : గుణింత (Spelling) విశేషాలు

ఒక మాటను ఉచ్చారణ విధేయంగా రాయటం అనే దశ నుండి ఒకానొక నిబద్ధమైన గుణింతం తో రాయటం అనే దశ భాషలో కొంత ప్రామాణికతను సూచిస్తుంది. లేఖన రూపంలోని భాష వాగ్రూపమైన భాషవలె మార్పులకు గురి కాదు కనుక, లేఖన సంప్రదాయకం కంటె భిన్న మైన ఉచ్చారణ (వ్యావహారిక భాషా లక్షణం) కాల క్రమేణ భాషలో చోటు చేసుకుంటుంది. ఇది లేఖన భాషకు వాగ్రూప మైన వాడుక భాషకు మధ్య కొంత 'ఎడం'సృష్టిస్తూ పోతుంది. ఈ ఎడం పెరిగి పెద్దదైన దశలోవ్యావహారిక భాషోద్యమం వంటి సంస్కరణ ఉద్యమాలు బయలుదేరుతాయి.

వాగ్రూపమైన భాషకు లేఖన సంప్రదాయానికి ఎడం పెరిగిన దశలో లేఖన సంప్రదాయాలలోకి కేవల వాగ్రూప లక్షణాలు - ఉచ్చారణ ప్రభావం వల్ల ప్రవేశిస్తాయి. అటు వంటి ఉచ్చారణ ప్రభావం శాసన భాషలోనే మనకు ఎన్నో చోట్ల దర్శనమిస్తుంది.

ఇటువంటివాటి వివరణలను బూదరాజు రాధాకృష్ణ (1964), కందప్పచెట్టి (1966), రంగనాథాచార్యులు (1987), వంటి భాషాశాస్త్ర విద్వాంసులు విపులంగా చర్చించారు. ప్రస్తుతఅధ్యాయంలో బైబిలు లోని లేఖన పద్ధతులలో కనిపించే ఉచ్చారణ విధేయతా లక్షణాలు ప్రదర్శించబడతాయి.

లేఖ్యాక్షర సంకోచం (Orthographic abreviation)

అ) ఉచ్చారణ సంబంధమైన లేఖ్యాక్షర సంకోచం

తన్ను (తనను) OT(1) -11

ఆ) ఉచ్చారణతో సంబంధంలేని లేఖ్యాక్షర సంకోచం.

తన్ను (తనువును) OT(1) -4

మూర్ధన్య హల్లుమీద దంత మూలీయాలు రాయటం ( ఇవి ఉచ్చారణలో మూర్ధన్యాలు)

పట్నము [పట్ణము] OT(2) -37
పట్నమందు NT(1) -12

అనునాసికానికి ముందు పూర్ణానుస్వారం అదనంగా రాయటం
అరంణ్యాము (అరణ్యాము ) NT(3) -17
చెస్తుంన్నాను (చేస్తున్నాను)NT(3) -41

వకారానికి ముందు పూర్ణానుస్వారం రాయటం
వాడుంవలె NT(2) -57

ద్విలిపి ప్రయోగం (use of digraph)
వాంఛ్య NT1 -50

శాసనభాషలో కూడా "తాలవ్య చకారోచ్చారణను, శకారోచ్చారణను సూచించటానికి చ, స లకు 'య' కార సంకేతాన్ని చేర్చటం క్వాచిత్కంగా కనిపిస్తుంది". (రంగనాథాచార్యులు 1974:174).

అర్ధానుస్వారం
దీనికి ప్రత్యేక చిహ్నం తెలుగు బైబిలు అనువాదాలలో వాడలేదు.
వాడుంవలె NT(2) -57

పూర్ణ బిందువు పూర్వక ద్విత్వ హల్లు ప్రయోగాలు.
అంత్తా నున్ను NT(1) -42,55
సంగ్గతి NT(3) -20

పూర్ణ బిందు పూర్వక హల్లును అద్విరుక్తంగా రాయటంకూడా కనిపిస్తుంది.
తప్పు లెకుండా NT(1) -1
వింటున్ను NT(1) -7

పూర్ణ బిందు పూర్వక అనునాసిక ద్విత్వం రాయటం.
మంమ్మును NT(3)-20

వుంన్నాను NT(3) -23

సంయుక్తాక్షరాలనడుమ ఒక అచ్చును చేర్చి ఉచ్చారణను సులభంచేసుకోవటం. దీనిని స్వర భక్తి అంటారు.

కిదరలా ఒమెరుడు (కెదొర్లాఒమెరు) T(1)-18)

ఒ-వ లకు వ, వొ రాయటం

| | |
|---|---|
| వకటిగా | OT(1)-24 |
| వొస్తాడు | NT(2) - 31 |
| వొంటిని | NT(2)-28 |

ఎ -కి య రాయటం

| | |
|---|---|
| యక్కువ తక్కువ | NT(1) -55) |

పదాది అగ్రాచ్చులకు ముందు ఉచ్చారణ సౌలభ్యంకోసం యకారం చేర్చటం

| | |
|---|---|
| యిద్దరు | NT(6)-36 |
| యీ యిద్దరున్ను | NT(1) -1 |
| యెన్నిక చేసి | NT(12)-44 |
| యేక పుత్రు విషయమై | NT(3)-23 |

పదాది ఓష్ఠ్యాచ్చులకు ముందు ఉచ్చారణ సౌలభ్యం కోసం వకారం చేర్చటం

| | |
|---|---|
| వుపకారం | NT(3) -15 |
| వూదా వస్త్రాలనున్ను | NT(3) -38 |

శాసనాలలో కూడా ''పదాదిలో తాలవ్యాచ్చులకు, ఓష్ఠ్యాచ్చులకు వరుసగా యకార పూర్వక తాలవ్యాచ్చులకు, వకార పూర్వక ఓష్ఠ్యాచ్చులకు భేదకత్వం లేదు.'' అన్నారు రంగనాథాచార్యులు (1989 : 175-176) గారు.

చేకారానికి చాకారం రాయటం.

| | |
|---|---|
| విచారాలచాతనున్ను | NT(1) -19 |
| వ్యాపారముల చాతనున్ను | NT(3) -19 |

"ఉచ్చారణ వశాన చెకార జెకారాలను తాలవ్యాలై అత్యవశిష్టాలైన చార జకారాలుగా మార్చుకొని వ్రాసుకొన్నట్లే చేకార జేకారాలను కూడా చాకార జాకారాలుగా మార్చి వ్రాస్తూఉండేవారు. ఈనాడు మనం నిత్యవ్యవహారంలో "చేత, చేప, చేరెడు, జేన" మొదలైన చేకార జేకారాలు గల పదాలను "చాత, చాప, చారెడు, జాన" మొదలైన చాకార జాకారాలు గల పదాలుగా వ్యవహరిస్తాము."

(గోపాల కృష్ణయ్య 1955 :274).

సి కి శి రాయటం (తాలవ్యాచ్చు అయిన ఇకార ప్రభావం వల్ల)

| | |
|---|---|
| తోలివేశి | NT(3)-21 |
| ఆయత్తము చేశి | NT(3)-39 |
| బయలికి తోశి | NT(1)-21 |

పదాది అకారానికి హకారం చేర్చటం

హాశ్చర్యపడినారు NT(1)-27 NT(3)-27

పదమధ్య వ్యస్తంగా అచ్చులు రాయటం

| | |
|---|---|
| కనఆనీయుడు | OT(1)-16 |
| శారాఇ | OT(1)-18 |
| కఈను | OT(1)-5 |
| రిఉని | OT(1)-15 |
| బిఎరశెబిఆ | OT(1)-28 |
| వెకలి ఐయెటట్టు | OT(1)-42 |
| ఫరఒహుడు | OT(1)-60; 61; 72 |

రుకారానికి ఋకారం రాయటం

"నన్నయ భట్టు కాలంలో ఋకారంలో వ్యవహరింపబడే "ఠ" కారానికి మారు దాని స్థానంలో "రు" కారం ప్రవేశించి క్రమక్రమంగా అదే వ్యాపించిఅనంతుని కాలానికి అంటే క్రి.శ.1435 ప్రాంతానికి విపరీతంగా పండిత కవుల చేత కూడా వ్యవహరింప బడుతుండేది. ఋ కార స్థానంలో "రు" కారాన్ని వ్యవహరించటమనేది విపరీతమవడంచేతనే యింకా "ఋ" కారం యొక్కడ వ్రాయాలో "రు" కారం యొక్కడ వ్రాయాలో తోచక దాని స్థానంలో దీన్ని. దీని స్థానంలో దాన్ని తారుమారుగా వ్రాస్తూండేవారు అంటే "ధృవ"అని "ధ్రు"కారం వ్రాయడానికి "ధృవ" అని ధృకారాన్ని.

"ధృత" అని "ధృ" కారం వ్రాయడానికి "ధ్రుత" అని "ధ్రు"కారాన్ని వ్యవహరిస్తుండేవారన్నమాట...."

(గోపాలకృష్ణయ్య 1955:75)

ఇదే పరిస్థితి 19 వ శతాబ్దపు ఆరంభం వరకు కొనసాగినట్లు తోస్తుంది. తెలుగు బైబిలు అనువాదకులు కూడా ఈ సందిగ్ధావస్థలో ఉన్నట్లు తోస్తుంది.

తలవెంట్రుకల NT(1)-18; దరిద్రులకు NT(1)-43

ఋకారోచ్చారణను సూచించటానికి యావత్తు ను వాడటం

న్యారము NT(1)-46

పద మధ్య వర్ణ లోపం జరగటం

ఇ గా (ఇదిగా) OT(1)-38

న ను ణ గా రాయటం

ఎఫరాణుడు OT(1)-30 కాణిక OT(1)-68

తెలుగు బైబిలు అనువాదాలలో కనిపిస్తున్న "పద మధ్య న, ణ లు : మూల ద్రావిడ* ణ కారం న కారంగా మారింది. ఈ మార్పు క్రీ. శ. ఏడవ శతాబ్ది లో మొదలై తొమ్మిదవ శతాబ్ది నాటికి పూర్తయినట్లు తెలుస్తుంది. ...........క్రీ.శ. తొమ్మిదవ శతాబ్ది నాటి శాసనంలో 'తన' శబ్దానికి బదులుగా 'తణ' (SII 10.639.11.825) అనే విలోమ లేఖనం కనిపిస్తుంది.ప్రాచీన ణ కారం లేఖనంలో క్రీ.శ. పదకొండో శతాబ్ది దాకా అక్కడక్కడ కనిపించినా (కొణం, పై.647.30, 1097) ధ్వని పరిణామం తొమ్మిదో శతాబ్దికే పూర్తయిందనాలి". రాధాకృష్ణ 1989 : 58-59). అయితే 1821వ సంవత్సరంలో అచ్చయిన తెలుగు బైబిలు (పాతనిబంధన) లో ఈ విలోమ లేఖన పద్ధతి కనిపిస్తుంది.

ణ ను న గా రాయటం

నా మొగున్ని OT(1)-43

పదమధ్య అచ్చు లోపం (Syncope)

చేస్తివని OT(1)-26 రక్షిస్తివి OT(2)-73

వస్తివా OT(3)-43 వెరిస్తిని OT(1)-4

ఒక పదంలో మధ్య అచ్చు ఉచ్చారణా వేగం వల్ల గాని లోపించటాన్ని పరమధ్య అచ్చులోపం అంటారు. ఇది శాసన కాలం నుండి వస్తున్నది.

"పూర్వయుగంలో కనిపించిన ఇస్తిమి, సమర్పిస్తిమి, చేస్తిమి వంటిరూపాలు ఈ యుగంలో స్థిరపడ్డాయి. అయినా ఇచ్చితిమి, సమర్పించితిమి వంటి రూపాలు చాలా క్వాచిత్కంగా కనిపిస్తాయి. సమర్పించితిమి SII 6.825.10./416) మొదలైనవి కందప్పశెట్టి. 1889 : 162 (వ్యా)".

"..........చేస్తిమి , చేస్తిమి వంటివి ఈ నాటికి కొన్ని మాండలికాలలో ముఖ్యంగా తెలంగాణా లో వ్యవహారంలో ఉన్నాయి". రంగనాథాచార్యులు 1989 : 199 (వ్యా).

ఫ కారాది పదం

ఫరో OT(2)-60 పరో OT(3)-60

ఫ కారాది పదం అన్యదేశ్య నామ వాచకాలలో కనిపిస్తుంది.

ఙ కార ఉచ్చారణ

భూత కాలిక క్రియాపదాలలో అర్ధవివృత అగ్రాచ్చు ఙ కార ఉచ్చారణ ఉన్నట్లుకూడా తెలుగు బైబిలు అనువాదాలలో కనిపిస్తుంది.

వ్యుంచాడు OT(8)-74

హ కారం

హకారం తెలుగు బైబిలు అనువాదాలలోనే అన్య దేశ్యాల లో ఖ, హ లుగా కనిపిస్తుంది.

రిఖొబొతు OT(1)-13 రెహొబోతు OT(2)-13

సంయుక్త వర్ణాలమధ్య అచ్చు రావటం

అమరాఫెలుడు (< అమ్రాఫేల్) OT(1)-18

అరెయోకు (< అర్యోక్) OT(1)-18

ఈ పద విశేషం మనకు శాసనాలలో కూడా కనిపిస్తుంది. "సంయుక్త వర్ణాలలో రెండో వర్ణం య కారం ఉంటే ఇ కారమున్నూ, తక్కినచోట్ల ఉ కారమున్నూ ఈ యుగపు శాసనాలలో కనిపిస్తుంది. య కారం ముందు *పరియంతము* (SII 10 : 340.12.1253.) : (<పర్యంతము), *సంధియ* (<సంధ్య) (ప్రై. 5.192.2.1228) మొ.వి" (కందప్ప శెట్టి 1989 : 112).

# వర్ణ నిరూపణ

తెలుగు బైబిలు అనువాదాలలోని వర్ణ నిర్మాణ భాషను రెండు విభాగాలుగా వర్గీకరించవలసి ఉంటుంది.

అ) దేశ్య-తద్భవ అన్యదేశ్యవిభాగం

ఆ) తత్సమ విభాగం

దేశ్య తద్భవ విభాగానికి చెందిన వర్ణాలు ఈ క్రింది విధంగా గుర్తించవచ్చు

హల్లులు

| | | ఓష్ఠ్యాలు | దంత్యాలు | దంతమూలీయాలు | మూర్ధన్యాలు | తాలవ్యాలు | కంఠ్యాలు |
|---|---|---|---|---|---|---|---|
| స్పర్శం | అల్పప్రాణం | ప్ బ్ | త్ ద్ | | ట్ డ్ | | క్ గ్ |
| | మహాప్రాణం | ఫ్ భ్ | థ్ ధ్ | | ఠ్ ఢ్ | | ఖ్ ఘ్ |
| స్పృష్టోష్మం | అల్పప్రాణం | | | | | చ్ జ్ | |
| | నాదం | | | | | ఛ్ | |
| అనునాసికం | | మ్ | | న్ | ణ్ | | |
| ఊష్మం | | | | స్ | (ష్) | (శ్) | హ్ |
| పార్శ్వికం | | | | ల్ | ళ్ | | |
| కంపితం | | | | ర్ | | | |
| అంతస్థం | | వ్ | | | | య్ | |

అచ్చులు

| | అగ్రాచ్చులు | పరాచ్చులు | |
|---|---|---|---|
| | | నిరోష్ఠ్యాలు | ఓష్ఠ్యాచ్చులు |
| సంవృతం | ఇ ఈ | | ఉ ఊ |
| అర్ధ సంవృతం | ఎ ఏ | | ఒ ఓ |
| వివృతం | | అ ఆ | |

సంధ్యక్షరాలు

ఐ ఔ అనే సంధ్యక్షరాలు తెలుగు బైబిలు అనువాదాలలో వాడబడినప్పటికీ వాటికి అయి అవు లతో పర్యాయత కనిపిస్తుంది.

| | |
|---|---|
| అయిశ్వర్యము | NT (3)-19 |
| వెకలి ఐయెటట్లు | OT(1)-42 |
| ఔచానున్ను | OT(1)-21 |
| యేలాలి వాడవునో | NT(5)-4 |

హల్వర్ణ వ్యాప్తి

తెలుగు బైబిలు అనువాదాలలో దేశ్య తద్భవఅన్యదేశ్య పదాలలోని హల్వర్ణ వ్యాప్తి ఈ విధంగా ఉంది.

అ) హల్లులన్నీ అచ్చులమధ్య వస్తాయి.

ఆ) పదాదిన ణ ళ తప్ప మిగిలిన హల్లులన్ని వస్తాయి.

ఇ) వ్యక్తుల స్థలాలపేర్లలో మాత్రమే పదాంతంలో హల్వర్ణాలు వస్తాయి.

| | |
|---|---|
| లోత్ (వ్యక్తి నామం) | OT (8) - 17 |
| రహోబోతు నగర్ | OT (8) - 13 |

ఈ) అనుస్వారం

ఆయా వర్గాలకు చెందిన స్పర్శవర్ణాలకు ముందు వచ్చే అనునాసికాలు అదే వర్గానికి చెందినవి అయి ఉంటాయి. కనుక వీటిని ప్రత్యేక వర్ణాలుగా గ్రహించనక్కరలేదు. ఇవి ఒకే అనునాసికవర్ణానికి సవర్ణాలు మాత్రమే. లేఖన సంప్రదాయంలో కూడా వీటిని ప్రత్యేక లిపి సంకేతాలుగా కాక ఒకే ఒక సాముదాయిక సంకేతంతో సూచించటం జరిగింది. ఆ సంకేతానే అనుస్వారం లేక సున్న అని వ్యవహరిస్తారు. బైబిలు అనువాదాలలో ఇదే సంప్రదాయం పాటించబడింది.

ఉ) శకట రేఫ

సాధురేఫకూ శకటరేఫకూ ఉచ్చారణలో భేదం లేకపోయినప్పటికీ, ప్రాచీన లేఖన పద్ధతిని అనుసరించి అందఱు [ OT (12) - 11], వెఱ్ఱి [ NT (6) -30] తెలుగు పదాలలోనూ, ఈ కింది ఒకేఒక అన్యదేశ్యంలోనూ శకటరేఫ వాడబడింది.

| | |
|---|---|
| గొమొఱ్ఱా | OT (9) - 25 |
| గొమొఱ్రా | OT (2) - 25 |

ఊ) హవర్ణం

1) పదాదిన "హ" వర్ణం తెలుగు భాషలో రాదు. ఇది కన్నడ భాషకు సహజం తెలుగు బైబిలు అనువాదాలలో "హ"వర్ణం రెండు చోట్ల మాత్రమే పదాదిన కనిపిస్తుంది.

హాశ్చర్య పడినారు NT (1) - 27

2) అన్య దేశ్య నామవాచికంలో పదాదిన హవర్ణం కనిపిస్తుంది.

హోగరు OT (3) - 20

3) అన్య దేశ్య నామవాచికంలో పదాంతంలో హవర్ణం కనిపిస్తుంది.

అహోలీ బామాహ OT (1) - 20

4) అన్య దేశ్య నామవాచికంలో పదాంతంలో హవర్ణం కనిపించని రూపాలు కూడా ఉన్నాయి.

ఒహోలీబామా OT (3) - 53

పదాది సంయుక్త వర్ణాలు

పదాదిన క్ త్ ప్ బ్ వ్ లతో రేఫకు సంయుక్తత కనిపిస్తుంది.

క్రింద OT (10) - 42; త్రాగు NT (19) - 40; ప్రొద్దెక్కినప్పుడు NT (4) - 14; బ్రతికించారు OT (10) - 73; వ్రాయపడిన NT (3) - 40

## భాషాగత భేదాలు

### వర్ణగత భేదాలు

చారిత్రక కారణాల వల్ల - అంటే కాలక్రమేణా వచ్చే ఉచ్చారణ భేదాలవల్ల, ఇతరభాషల ప్రభావం వల్ల భాషలోని వర్ణాలలో మార్పులు సంభవిస్తాయి. ఇతర భాషల ప్రభావం రెండు విధాలుగా ఉండవచ్చు. అ) వ్యవహర్తలు ఇతరభాషలలో విద్యావంతులు కావటం, ఆ) ఇతరభాషావ్యవహర్తలతో సహవాస సంబంధాలు. తెలుగు బైబిలు అనువాదాలలోని వర్ణపద్ధతిలో చోటుచేసుకున్న మార్పులను ఈ కింద ప్రదర్శించటం జరిగింది.

1) హ్రస్వదీర్ఘాచ్చుల పర్యాయత (హ్రస్వాచ్చులకు బదులు దీర్ఘాచ్చులు రాయటం)

అ/ఆ పదాది

ఆమ్ముతూనున్న NT (1) - 40

| | |
|---|---|
| అలక్ష్యము | NT (1) - 25 |
| ఇ/ఈ పదాది | |
| నీబద్ధి కలవారిని | NT (2) - 13 |
| ఇ/ఈ పదాంతం | |
| తిరిగి | NT (3) - 43 |
| మిక్కిలీ | NT (4) - 50 |
| ఉ/ఊ పదాది | |
| గూరించ్చి | NT (1) - 17 |
| అచ్చుల గుణాల ఆధారంగా జరిగిన రూపాంతరత | |
| అ/ఇ పదాది | |
| ప్రితి దినమందున్ను | NT (2) - 38 |
| అ/ఇ పదమధ్య | |
| అడివి | OT (1) - 35 |
| మూగిది | NT (1) - 27 |
| అ/ఇ పదాంతం | |
| ఆడి | OT (1) - 44 |
| పైని | OT (2) - 19 |
| అ/ఉ పదమధ్య | |
| కొనుటము | OT (1) - 76 |
| అందురున్ను | NT (4) - 11 |
| అ/ఎ పదాది | |
| జెనులందరున్ను | NT (3) - 45 |
| శెరీరమంతా | NT (2) - 28 |
| అ/ఎ పదమధ్య | |
| దగ్గెర | OT (6) - 22 |
| పట్టెటము | NT (2) - 46 |
| అ/ఎ పదాంతం | |
| కోరికె | NT (1) - 54 |
| గాడదె | OT (1) - 32 |
| పోలికె | OT (3) - 2 |

| | |
|---|---|
| అ/ఒ పదాది | |
| వొంటిని | NT (2) - 28 |
| వొస్తాడు | NT (2) - 31 |
| అ/ఒ పదాంతం | |
| పసులొ | OT (1) - 17 |
| ఆ/అ పదాంతం | |
| ఒ గురువ | NT (2) - 23 |
| పడుచ | NT (2) - 21 |
| ఇ/అ పదమధ్య | |
| చాకరివాడు | OT (1) - 32 |
| చదవెటంద్దుకు | NT (1) - 10 |
| ఇ/ఉ పదమధ్య | |
| తెలుపిరి | NT (1) - 32 |
| ఇ/ఎ పదమధ్య | |
| మళ్ళెన్న | NT (2) - 36 |
| ఈ/ఇ పదాది | |
| ని ఇంటికి | NT (2) - 18 |
| నివు | OT (1) - 5 |
| ఈ/ఇ పదమధ్య | |
| కన్నిళ్ళచెత | NT (2) - 18 |
| ఈ/ఇ పదాంతం | |
| ఒనాతండ్రి | OT (1) - 39 |
| ఉ/అ పదమధ్య | |
| కనిష్టడు | OT (2) - 64 |
| నలగురు | OT (1) - 18 |
| ఉ/అ పదాంతం | |
| మనస్స | NT (2) - 3 |
| ఉ/ఇ పదమధ్య | |
| కూచి "ండెను | OT (1) - 22 |
| వెకలిఐయెటట్లు | OT (1) - 42 |

| | |
|---|---|
| ఉ/ఒ పదాది | |
| కొమారుడు | NT (1) - 31 |
| ఉ/ఒ పదమధ్య | |
| కొట్టుకొపొచుంది | NT (2) - 49 |
| కొట్టుకొపొదు | NT (2) - 49 |
| ఊ/ఓ పదమధ్య | |
| సమొహము | NT (3) - 23 |
| ఎ/అ పదాది | |
| చంతకు | NT (2) - 16 |
| ఎ/అ పదమధ్య | |
| ఎడచను | OT (1) - 39 |
| చూచను | OT (1) - 25 |
| ఏ/ఆ పదాది | |
| చాయకండ్డ | NT (1) - 8 |
| ఏ/ఆ పదమధ్య | |
| భొంచాయబొయ్యేది | NT (1) - 39 |
| ఏ/ఈ పదాది | |
| నీనంత | OT (1) - 16 |
| ఏ/ఎ పదమధ్య | |
| అపెక్షను | NT (1) - 51 |
| ఆవెళప్పుడు | NT (1) - 32 |
| ఏ/ఎ పదాంతం | |
| అప్పుడె | NT (2) - 39 |
| నడచె | OT (1) - 2 |
| ఏఏ/ఎఎ పదాది | |
| చెసెటందుకొరకు | NT (2) - 12 |
| ఏ-ఏ/ఎ-ఎ | |
| చెశినదెమంట్లె | NT (1) - 41 |
| ఒ/అ పదమధ్య | |
| దిశమల | OT (1) - 4 |

ఒ/ఉ పదమధ్య

| | |
|---|---|
| కనుక్కునిం | NT (3) - 7 |
| కాచుకుని | NT (3) - 46 |

ఓ/ఆ పదమధ్య

| | |
|---|---|
| బతకకపాని | OT (1) - 46 |

ఓ/ఊ పదమధ్య

| | |
|---|---|
| సహాయారుడైన | OT (6) - 41 |

ఓ/ఒ పదాది

| | |
|---|---|
| ఒ కొడకా | NT (2) - 37 |

ఓ/ఒ పదమధ్య

| | |
|---|---|
| యింట్లోకి | NT (1) - 18 |
| నీతొడపుట్టిన | OT (1) - 72 |

ఓ/ఒ పదాంతం

| | |
|---|---|
| వించాడొ | NT (2) - 25 |

అచ్చులకుబదులు హల్సహితమైన అచ్చును రాయటం

ఇ/యి పదాది

| | |
|---|---|
| యిద్దరు | OT (2) - 24 |

ఈ/యీ పదాది

| | |
|---|---|
| యీ జీవము | NT (2) - 19 |

ఉ/వు పదాది

| | |
|---|---|
| వుపాది | NT (3) - 15 |

ఊ/వూ పదాది

| | |
|---|---|
| వూరికి | NT (4) - 10 |

ఎ/య పదాది

| | |
|---|---|
| యడారు | NT (4) - 10 |

ఎ/యె పదాది

| | |
|---|---|
| యెరుపు | OT (2) - 75 |

ఏ/యే పదాది

యేకపుత్రివిషయమై NT (3) - 23

ఒ/వ పదాది

వకడు NT (1) - 35

ఓ/వా పదాది

వాపురుషు NT (2) - 12

ఓ/వో పదాది

వో నాతండ్రి OT (2) - 39

హల్లులలో మార్పులు (ఒకహల్లుకు బదులు మరొక హల్లు)

క/ఖ పదమధ్య

వఖటికి NT (3) - 43

వఖడు NT (3) - 38

గ/క పదమధ్య

ఈ అరుకున్ను OT (1) - 47

గ/ఘ పదమధ్య

ఆరొాఘంట్ల NT (1) - 55

సఘము NT (3) - 43

గ/వ పదమధ్య

కనువింటిని OT (1) - 4

చ/ఛ పదాది

ఛెడ్డదైతే NT (3) - 28

చ/శ పదమధ్య

స్వస్తము శాయ NT (1) - 12

చ్చ/చ్ఛ పదమధ్య

ఇచ్ఛఇంచి NT (2) - 54

ట/చ పదమధ్య

తెలుసుకుంచాను OT (1) - 31

ట/త పదమధ్య

పెంతెమేకలన్ని OT (3) - 44

డ/ట పరమధ్య

ఉంటినట్లాయెనా NT (2) - 42

డ/ఢ పరమధ్య

ఫండెండు NT (3) - 43

డ/ద పరమధ్య

పిశాచి వదిచి పోయిన NT (1) - 27

ణ/న పరమధ్య

నిన ' యించి NT (3) - 54

ణ్ణి/ణ్ని పదాంతం

కుమారుణ్ని NT (3) - 43

మూగివాణ్ని NT (3) - 27

త/చ పరమధ్య

ఔచానున్ను OT (1) - 21

త/ద పరమధ్య

చిందింపకుడు OT (4) - 56

ధ/ద పదాది

దనము NT (1) - 19

ద్ధ/ద్ద పరమధ్య

అశుద్దురాలు OT (1) - 50

న/ణ పరమధ్య

కాణిక OT (1) - 66

ప/ఫ పదాది

ఫండెండు NT (3) - 43

ప/వ పదాది

వుట్టింతాము OT (1) - 2

బ/భ పరమధ్య

నీవు భాగా NT (3) - 18

మ/వ పరమధ్య

నిష్కలంకవైతే NT (3) - 28

ళ/ల పదాంత

వెల్లి NT (3) - 19

వ/ఒ పదాది

ఒర్దకు NT (7) - 16

స/శ పదాది

శలవు NT (1) - 13

స/శ పదమధ్య

తెలిశినవాడు OT (1) - 35

స/శ పదాంత

తోలివేశ NT (3) - 21

## సంధి

తెలుగు బైబిలు అనువాదాలలో సంధి కార్యం జరగని రూపాలు కూడా ఉన్నాయి. ఇవి ముఖ్యంగా తొలిదశలో వచ్చిన అనువాదాలలో కనిపిస్తున్నాయి.

చెప్పకలడు NT (2) - 39

తీసుకొపడకలడు NT (2) - 30

తెలియపడ వుండ్డెను NT (3) - 6

## పదాలు - పదబంధాలు

కృతక ప్రామాణిక రూపాలు వాడటం

| | | | |
|---|---|---|---|
| ఘాలి చాత | NT(1)-17 | ఛెడ్డ డైతె | NT(3)-28 |
| పంఢెండ్డు | NT(1)-42 | ఫంఢెండు | NT(3)-14 |
| భాగా | NT(3)-18 | | |

హలంత పదాలు వాడటం

| | | | |
|---|---|---|---|
| ఇస్రాయేల్ | OT(1)-74 | ఈజిప్ట్ | OT(8)-64 |
| ఏర్ | OT(8)-57 | తదాల్ | OT(8)-18 |
| ఫికోల్ | OT(8)-28 | రహోబోతునగర్ | OT(8)-13 |

శాబత్ NT(11)-10

ఈ హలంత పదాలు తెలుగు బైబిలు అనువాదాలలో ఎక్కువగా అన్యదేశ్య వ్యక్తి, స్థల దేశ్య నామాలలో కనిపిస్తుంది.

కొన్ని వైదిక బ్రాహ్మణ మాండలిక పదాలు

ఉంచ పడ్డము వంటి NT(2)-33
గృహింప పడ్డము వంటి NT(2)-33

ఇటు వంటి రూపాలు శాసనకాలం నుండి ఉండటం గమనార్హం "ఆధునిక కాలంలో కూడా కొన్ని బ్రాహ్మణ మాండలీకాలలో ఇటు, అటు మొదలైన పదాలలో ష కారం వినిపిస్తుంది" (రంగనాథాచార్యులు 1989 : 178). మైసూరులోని తెలుగు బ్రాహ్మణ కుటుంబాలలో ఈ రూపాలు ఇప్పటికీ నిలిచి ఉన్నట్లుగా రామనరసింహం గుర్తించారు.(రామనరసింహం1977: 88)

కొన్ని ప్రాచీన ప్రయోగాలు - వాటి రూపాంతరాలు

కండ్లు OT(1)-75 >కన్నులు OT(3)-75 >కళ్ళు OT(8)-75
కూతుండ్లు OT(1)-24 >కుమాతె లు OT(2)-24
>కుమార్తెలు OT(4)-24
>కూతుళ్లు OT(8)-24
పండ్లు OT(1)-75 >పంళ్లు OT(3)-75 >పళ్లు OT(4)-75
వాండ్లు OT(1)-35 >వారు OT(3)-35 >వాళ్ళు OT(8)-35

కొన్ని పదాల ను ప్రత్యేకమైన అర్థాలలో వాడటం

బొబ్బపెట్టిన (కేకలు పెట్టిన) NT(3)-23
మిథ్యాప వాదము (అన్యాయం) NT(2)-43
రాగాలు పెడుతు (కేకలు పెడుతూ) NT(2)-12

అరుదైన పదాలను ప్రయోగించటం

తొన్ను (కుష్టు) NT(2)-12
ముచ్చెనున్ను (చెప్పులు) NT(2)-51

రాతనపద/పదబంధ ప్రయోగం

ఘన పచు ' చూ NT(3)-3

మహామ పరుస్తూ NT(1)-3

తత్సమ సమాసాలు

వాక్కుదత్తము NT(1)-2

వాక్ + దత్తము అని ఉండగా

ఉగాగమంబును ద్విత్వంబును దుది హల్లునకగు( బాల. తత్సమ.69)

అనే సూత్రం చేత వాక్ శబ్దంలోని కడపటి హల్లుకు ఉగాగమం, ద్విత్వం వచ్చి వాక్కు + దత్తము అనే తత్సమ సమాసం ఏర్పడింది

మిశ్ర సమాసాలు

అన్యాయపు తప్పు NT(3)-8

అన్యాయము + తప్పు అని ఉన్నప్పుడు

కర్మధారయంబులందు మువర్ణకంబునకుం బుంపులగు (బాల. సంధి.32)

అన్యాయము శబ్దానికి తప్పు అనే పదం పరమైనప్పుడు మువర్ణకానికి పుంపు లు అదేశంగావచ్చి అన్యాయపు తప్పు అనే మిశ్రమ సమాసం ఏర్పడింది. అటువంటిదే మరొకటి:

సైన్యపు వాండ్లు NT(3)-8

సైన్యము శబ్దానికి వాండ్లు అనే పదం పరమైనప్పుడు మువర్ణకానికి పుంపు లు ఆదేశంగావచ్చి సైన్యపు వాండ్లు అనే మిశ్రమ సమాసం ఏర్పడింది.

ఆచ్ఛిక సమాసాలు

సన్నపు బట్టలు NT(3)-38

సన్నము + బట్టలు అని ఉండగా పైన పేర్కొన్న సూత్రం (బాల. సంధి.32)ప్రకారం సన్నపు బట్టలు అనే అచ్ఛిక సమాసం ఏర్పడింది.

నూతన పద/పదబంధ ప్రయోగాలు

తెలుగు బైబిలు అనువాదాలలో కొన్ని నూతన పదాలు, పదబంధ ప్రయోగాలు కూడా కనిపిస్తున్నాయి. సాధారణంగావాటిని రెండు వర్గాలుగా విభజించవచ్చు.

అ) అనువాదానికి అవసరమైనది

| | |
|---|---|
| పస్కా | NT (18) - 50 |
| మనుష్యకొమారుడు | NT (19) - 31 |

ఆ) లక్ష్య భాష లో అనువాదకుల అవగాహనకు సంబంధించినవి

మిధ్యాపవాదం NT (18) - 50

(అన్యాయం అనే అర్థంలో ప్రయోగించారు)

1. అశుద్ధురాలు OT (1) - 50

అశుద్ధ + ఆలు. = అశుద్ధురాలు

ఇది తెలుగులో సాధారణంగా కనిపించని ప్రయోగం. దీన్ని

ధీర + ఆలు = ధీరురాలు

గుణవంత + ఆలు = గుణవంతురాలు

అనే పదాల సామ్యంతో ప్రయోగించటం జరిగింది.

2. చాకరివాడు OT (1) - 32

చాకిరి అనే అమనుష్యనామాన్ని మనుష్యనామంగా మార్చటానికి -వాడు అనే సార్వనామిక ప్రత్యయం చేరి చాకరివాడు అనే రూపం ఏర్పడింది.

తెలుగులో వాడుతున్న 'చాకిరి' అనే పదం "చాకర్" అనే ఉర్దూ భాషా పదం. చాకిరి అంటే పని అని అర్థం. చాకిరి చేసేవాడు అనే అర్థంలో ఈ పదాన్ని వాడారు. ఇక్కడ -వాడు అనే సార్వనామిక ప్రత్యయం కర్త్రర్థం లో వాడబడింది.

కూలివాడు

పనివాడు

వంటవాడు,

వంటి పదాల సామ్యంతో దీన్ని రూపొందించటం జరిగింది.

(-వాడు కర్త్రర్థంలో కాక మతుబర్థంలో కూడా వస్తుంది.

ఉదా: ఇంటివాడు, బండవాడు మొ.)

3. జనాంగములు OT (2) - 14

జన + అంగములు = జనాంగములు

అంగం అంటే భాగం. మనుష్య జాతిలో భాగమని - అనగా మానవ సమూహం అని దీనికి అర్థం. ఇది షష్ఠీ తత్పురుషసమాసం. ఈ పదబంధం తెలుగు లోని క్రైస్తవ సాహిత్యంలో బాగా వాడుకలో ఉన్నది.

4.దొడ్డ ఉద్ధారము OT (1) - 69

'దొడ్డ' అన్న తెలుగుపదం 'ఉద్ధారము' అనే సంస్కృత పదం తో సమసించి మిశ్రమ సమాసం అయింది. ఈ ఉద్ధారము అనే పదం రక్షించుట, లేవనెత్తుట అనే అర్థంలో ప్రయోగించిన పదం.

5. నీ తల నెత్తువాడు OT (1) - 60

నీ తల నెత్తుతాడు అంటే దేవుడు నీ తలను ఎత్తుకునేటట్టు చేస్తాడు అనే భావంలో వాడిన పదబంధమిది. 'తలెత్తుకొని తిరగటం' అనే తెలుగు జాతీయానికి సమాజంలో గౌరవంగా జీవించటం అని అర్థం. దేవుడు నిన్ను సమాజంలో గౌరవంగా తిరిగేటట్లు చేస్తాడు అనే దానికి బదులుగా ఈ పదబంధాన్ని ప్రయోగించారు.

6. నూతి వాతమీదనుండ OT (3) - 41

వాత అనేది వాయి యొక్క ఔపవిభక్తిక రూపం మీద సప్తమీ విభక్తి చేరిన రూపం. నూయి యొక్క వాయిమీద అన్న భావంతో వాడిన పదబంధమిది. 'వాయి' అంటే నోరు. ఇక్కడ నూతిపై భాగమని భావం. నూతివాత అనేది ఒక విలక్షణ ప్రయోగం.

"విభక్తి పరంబగునపుడు గోయి ప్రభృతుల తుది యక్షరంబు తి వర్ణంబగు.''
(బాల. అచ్చిక.29)

| | ఔప విభక్తికరూపం | సప్తమీ విభక్త్యంత రూపం |
|---|---|---|
| చేయి : | చేత | చేతన్ |

| | | |
|---|---|---|
| గోయి : | గోతి | గోతన్ |
| నూయి : | నూతి | నూతన్ |
| నేయి : | నేతి | నేతన్ |

7. పరమాయువ OT (1) - 7

ఈ పదబంధం 'పూర్తి ఆయుష్షు' అన్న అర్థంలో అనువాదకులు వాడారు. పరమాయువు మీద ఏవార్థక ప్రత్యయం -అ చేరి ఈ రూపం ఏర్పడింది.

8. దండ గురికాని OT (1) - 61

రక్షక భటుడు అనే అర్థంలో ఈ పదబంధాన్ని అనువాదకులు ప్రయోగించారు. 'దండన గురికాడు' అంటే దండన (శిక్ష) లకు గురిచేవాడు = రక్షక భటుడు. దీని ఔపవిభక్తికరూపం *దండ గురికాని.*

*చెలికాడు, వేటకాడు, వ్యాయసకాడు* వంటి రూపాలు ఆధారంగా ఇది ఏర్పడింది.

"కా కర్తియ వర్ణకంబులు పుంస్త్వ స్త్రీత్వంబుల మతుబర్థంబునం దాలాదులకగు"

(బాల. తద్ధిత. 11)

9. బందుకట్టు OT (1) - 28

బందుకట్టు అనే పదబంధం 'ఒట్టు'/'ప్రమాణం' అనే అర్థంలో వాడారు. కాని తెలుగు నిఘంటువులలో ఈ అర్థం మృగ్యం.

10. యింటికారకుని OT (2) - 67

ఇది పనివాడు / సేవకుడు అనే అర్థంలో అనువాడకులు వాడిన పదబంధం. కారకుడు = చేసేవాడు. ఇది కర్త్రర్థక శబ్దం. ఈ పదాన్ని ఇక్కడ ఇంటి పని చేసేవాడు అనే అర్థంలో వాడటం విశేషం.

11. వ్రతమనుష్యుడు OT (1) - 67

ఇది 'పనివాడు' అనే అర్థంలో వాడబడింది. వ్రతం అనే పదానికి నోము అనేది ప్రసిద్ధమైన అర్థం. ఇది ఈఅర్థంలోనే జన వ్యవహారంలో వాడుకలో ఉంది. కాని ఈ పదానికి 'పని' 'కార్యం' అనే అర్థాలు కూడా

ఉన్నాయి. కనుక 'వ్రత మనుష్యుడు' అంటే వ్రతం చేయటానికి ఉద్దిష్ట మైన మనుష్యుడు/పనివాడు/సేవకుడు అనే అర్థంలోనే ఈ పదబంధం వాడబడింది. ఇక్కడ 'వ్రతం' అనే శబ్దం 'నోము' వంటి మౌలికార్థంలో వాడబడక అప్రసిద్ధార్థకమైన కార్యం, పని అనే అర్థాలలో ప్రయోగించటం విశేషం.

12. సహోదరుడైన OT (1) - 41

సహోదర శబ్దం క్రైస్తవులలో ఎక్కువ వాడుకలో ఉంది. ఇది సహ ఉదర అనే పదాల కలయిక. ఆంగ్లంలో *brother* అనే పదానికి సమానార్థకంగా అనువాదకులు వాడిన పదం.

> " సహ తుల్యే ఉదరే జాతః అని వ్యుత్పత్తి. తుల్యగర్భంలో జన్మించినవాడని అర్థం 'సహ' శబ్దానికి 'స' ఆదేశం వికల్పంగా వచ్చి సహోదరుడు, సోదరుడు అనే రూపాలు ఏర్పడతాయి. ... ( శ్రీహరి. 1995: 133)

తెలుగు భాషలో అన్న, తమ్ముడు అనే పదాలు ముందుపుట్టినవాడు, తరువాత పుట్టినవాడు అనే తేడాను సూచిస్తాయి. ఈ తేడా లేకుండా తోడబుట్టినవాడు అనే అర్థంలో వాడదగిన ఏక పదం ఏది తెలుగులో లేదు. అయితే *brother* అనే ఆంగ్ల పదంలో ఈ భేదం లేదు. ఈ కారణం వల్లనే అనువాదకులు సహోదర శబ్దాన్ని ప్రయోగించారు. ఇది ఈ రెండు భాషల మధ్య ఉన్న సాంస్కృతిక సమస్యగా గుర్తించవచ్చు.

## రూపనిర్మాణాంశాలు : నామం

బైబిలు అనువాదాలలో కనిపించే నామవాచక రూపాల నిర్మాణంలో లింగ వచన విభక్తులలోని విశేషాంశాలు ఇక్కడ వివరించటం జరుగుతుంది.

లింగం

మహదేకవచన ప్రత్యయంగా తత్సమాలమీద (సంస్కృతసమాలమీద) ఉత్వం, బిందుపూర్వక 'డు' చేరటం ప్రాచీన తెలుగు భాషా లక్షణం. ఆధునిక భాషలో బిందువు లోపించినా, ఉత్వం, డుకారం వాడుకలో ఉన్నాయి. ఈ ఉత్వ డుకారాలు చేరటం బైబిలులోని పురుష నామాలమీద - ఇవి అన్యదేశ్యాలు అయినప్పటికి - కూడా చేరటం కనిపిస్తుంది.

| | | | |
|---|---|---|---|
| గాబ్రియెలుడు | NT(2)-2 | పిలాతుడు | NT(2)-32 |

ఈ ప్రత్యయం స్థలనామాలమీద ఆ స్థలానికి చెందిన పురుషుడు అనే అర్థంలో కూడా చేరుతుంది. అష్షూర్ అనే అనేది ఒక దేశనామం.అష్షూర్‌దేశానికి చెందినవాడు అనేఅర్థంలో అశురుడు అనే ప్రయోగం OT(1)-13 లో కనిపిస్తుంది.

ఈ ప్రత్యయం లేని రూపాలు కూడా కనిపిస్తాయి.

| | | | |
|---|---|---|---|
| గబ్రియేలు | NT(4)-2 | పిలాతు | NT(1)-32 |

మహతీ వాచక శబ్దాలమీద గౌరవ సూచకంగా -అమ్మ అనే ప్రత్యయం చేరుతుంది.

మరియమ్మ NT(1)-3; NT(12)-3

వచనం

వచనంలో చెప్పుకోదగిన విశేషాలు లేవు. ఏక వచనం ప్రత్యయ రహితంగానూ, బహువచనంలో -ము, -రు, -ఱు, అనే ప్రత్యయాలు సర్వనామాల మీద, -లు అన్నిరకాల నామాల మీద చేరుతాయి.

| | | | |
|---|---|---|---|
| మనము | OT(1)-2 | అందరు | OT(7)-11 |
| అందఱు | OT(12)-11 | ఆజ్ఞలు | OT(1)-18 |
| కుమార్తెలు | OT(3)-24 | నిర్దోషులు | NT(2)-1 |

విభక్తి ప్రత్యయాలు

తెలుగు బైబిలు అనువాదాలలో విభక్తి ప్రత్యయాల ప్రయోగంలో కొన్ని విశేషాలు కనిపిస్తాయి.అవి ఈ దిగువన వివరించబడతాయి.

అ. ఉకారాంత పుంలింగ నామాలమీద వు చేరుతుంది. విష్ణు-వు, గురు-వు వంటి తత్సమపదాలలో వలెనే అన్యదేశాలలో కూడా జరగటం విశేషం.

| | | | |
|---|---|---|---|
| జేసువు | NT(11)-12 | యూదావు | NT(2)-57 |

ఆ. ద్వితీయా విభక్తి ప్రత్యయం -ని కి లోపం

నీ దాని తీసుకొనుమని OT(3)-46

ఇ. కరణార్థక ప్రత్యయమైన -అన్(ఉ) ను సహార్థక ప్రత్యయంగా వాడటం
హాగారను పోయెను (= *హాగారుతో పోయెను) OT(1)-20
* ఒక స్త్రీ పేరు.

ఈ. సంయుక్త ప్రత్యయాల(compound suffixes)ను ప్రయోగించటం

| | |
|---|---|
| ఆ దేశము వల్లనుంచి | OT(1)-13 |
| నీ వంశము వల్లనుంచి | OT(1)-29 |
| నూతి నోటి మీది వల్లనుంచి | OT(1)-41 |

ఉ. షష్ఠి విభక్తి ప్రత్యయం యొక్క ను ప్రయోగించటం

| | |
|---|---|
| సముద్రము యొక్క | OT(1)-2 |
| ప్రభువు యొక్క | NT(1)-4 |

సంబుద్ధి

సంబోధన పదం ఓ తోబాటుగా ఒ కూడాకనిపిస్తుంది. తక్కిన అంశాలు రూపాలు గ్రాంథికభాషలోవలెనే ఉంటాయి.

| | | | |
|---|---|---|---|
| ఒ అజ్ఞానుడా! | NT(2)-30 | ఒ బుద్ధిహీనుడా! | NT(3)-30 |
| ఓ వెర్రివాడా! | NT(4)-30 | ఓరి వెర్రివాడా! | NT(9)-30 |
| ఓరి అవివేకి! | NT(12)-30 | ఓరి అవివేకి! | NT(17)-30 |
| ఒ గురువ! | NT(2)-23 | ఒ ఈశ్వరుడా! | NT(2)-41 |
| ఒ నా కొడక! | OT(1)-38 | కొమరుడా | NT(1)-37 |

## సర్వనామాలు

ప్రథమపురుష మహదేక వచన సర్వనామం

గ్రాంథిక రూపాలైన వాండ్లు, వీండ్లు ప్రయోగించటం తొలి అనువాదాలలో కనిపిస్తుంది.

వాండ్లు OT(2)-24, 33

వీండ్లు OT(2)-24

ఆత్మార్థక సర్వనామం

ఆత్మార్థక సర్వనామాన్ని మధ్యమ పురుషలో వాడటం కనిపిస్తుంది.

తన కండ్ల నెత్తు చూడు (= నీ కండ్లను ఎత్తి చూడు)
OT (1) - 45

## సంఖ్యా వాచకాలు

ప్రాథమిక సంఖ్యావాచకాలు

అ. మహద్వాచకం

వకడు NT (1) - 35

వకరు NT(1) - 11

ఆ. మహతీతర అమహద్వాచకం

వకటి NT (1) - 75

వకటీ NT (1) - 53

తొమ్మది OT (8) - 9

ఇ. సంఖ్యావాచక విశేషణం

వక స్త్రీ OT (1) - 33

సంయుక్త సంఖ్యావాచకాలు

అ. సంకలనం చేత ఏర్పడేవి

ఆరు వందల యేండ్లు OT (9) - 9

ఆ. గుణకారంచేత ఏర్పడేవి

ఇన్నూట తొమ్మది ఏండ్లు OT (8) - 9

ఇ. అరబిక్ సంఖ్యల ప్రయోగం

600 ఏండ్ల వయస్సు OT (10) - 9

## సముచ్చయార్థకం

సముచ్చయార్థకం తెలుగు బైబిలు అనువాదాలలో ఆరు విధాలుగా కనిపిస్తుంది. అవి: న్ని, నిన్ని, ను, న్ను, నున్ను, నూ

న్ని: కాపరికన్ని OT (1) - 17

చంపిరిన్ని OT (1) - 51

దాగిరిన్ని OT (1) - 33

నిన్ని: తండ్రినిన్ని NT (4) - 35

తల్లినిన్ని NT (4) - 35

| | | |
|---|---|---|
| ను: | నన్నును | OT (1) - 39 |
| | బెన్యామీనును | OT (1-3) - 66 |
| (ఉ)న్ను | చుక్కలున్ను | NT (2) - 46 |
| | పాదరక్షలున్ను | NT (1) - 51 |
| | పాపులున్ను | NT (4) - 15 |
| | వాండ్లున్ను | NT (1) - 41 |
| | ఎంటున్ను | NT (1)- 7 |
| | వారందరున్ను | NT (4) - 4 |
| | తిదాలుతోనున్ను | OT (2) - 18 |
| | దూతలనున్ను | OT (1) - 43 |
| | కానుకనున్ను | OT (2) - 66 |
| | అంటినట్లుగానున్ను | OT (2) - 40 |
| | బెన్యామీనునున్ను | OT (2) - 66 |
| నున్ను | కొంటూనున్ను | NT (1) - 40 |
| | ముసలధారానున్ను | OT (1) - 10 |
| నూ | ఆడమేకనూ | OT (1)- 44 |
| | చారలునూ | OT (10) - 44 |
| | మేకపోతులునూ | OT (8) - 44 |

## రూపనిర్మాణాంశాలు : క్రియ

### భూతకాలం : గ్రాంథికరూపాలు

| | |
|---|---|
| వుండ్డరి (ఉండరి) | NT(1)-1 |
| ఉండరి | NT(2)-1 |
| అంప్పబడెను | NT(1)-2 |
| పంపబడెను | NT(3)-2 |
| సంపూర్ణమాయెను | NT(1)-5 |

భూతకాలం : మాండలిక రూపాలు

| | |
|---|---|
| చేస్తివని | OT(1)-26 |
| చేస్తివా | OT(2)-73 |
| వెరిస్తిని | OT(3)-43 |
| రక్షిస్తిరి | OT(1)-4 |

భవిష్యత్కాలం : గ్రాంధికరూపాలు

| | |
|---|---|
| నెరవేర్చబడును | NT(4)-42 |
| చెప్పునో | OT(3)-31 |
| కనుగొందువో | OT(3)-43 |
| చూతునో | OT(1)-68 |

భవిష్యత్కాలం : మాండలిక రూపాలు

| | |
|---|---|
| *దిగుచాను (= దిగుతాను) | OT(1)-23 |

* భవిష్యత్కాల ప్రత్యయం -చా మైసూరు తెలుగు మాండలికంలో నేలకి ఉన్నాట్లుగా రామనరసింహం గుర్తించారు. (రామనరసింహం 1977: 84)

| | |
|---|---|
| చెప్పుచాను | OT(1)-31 |
| తాగుచాను | OT(1)-31 |
| తెలుసుకుంచాను | OT(1)-31 |

అసమాపకక్రియ

| | |
|---|---|
| ఐ (నిరపరాధులై) | NT(4)-1 |
| వుంచ్చుకుని | NT(3)-4 |
| వుండ్డి | NT(1)-7 |
| ఉంచూ (ఉంచూ వుండిరి) | OT(1)-17 |
| కానకుండ్డా | NT(3)-6 |

క్రియాజన్య విశేషణాలు

| | |
|---|---|
| అంప్పిన (వాండు) | NT(1)-17 |
| వచ్చు (దాకా) | OT(9)-50 |
| తాగె (పర్యంతం) | NT(1)-39 |
| కనుపడని | NT(1)-28 |

# వాక్యం

## కర్మణి ప్రయోగాలు

వ్యావహారిక తెలుగులో కర్మణి ప్రయోగాలు వినిపించవు. గ్రాంథిక భాషా వ్యాకరణాలు కర్మణి ప్రయోగానికి లక్షణం చెప్పినప్పటికీ (బాలవ్యాకరణం క్రియాపరిచ్ఛేదం సూ.122) ఇది గ్రాంథిక భాషలోకూడా తక్కువగానే కనిపిస్తుంది. శాసనభాషలోకూడా మూడు ప్రయోగాలు మాత్రమే కనిపిస్తున్నాయి (రాధాకృష్ణ 1974: 99; రంగనాథాచార్యులు 1974: 202). కాని తెలుగు బైబిలు అనువాదాలలో అధికంగా కనిపించేది కర్మణి వాక్య ప్రయోగం.

> "ద్రావిడభాషలలో కర్మణ్యర్థక రచన లేదు. తరువాతి కాలములో సంస్కృత ప్రభావముచే నీభాషలయందు రచన ప్రవేశించినది. తుమ్మర్థకము నకు - 'పడు' అను అనుబంధ క్రియా ధాతువు చేరుట వలన కర్మణ్యర్థక రూపములేర్పడును. నన్నయభారతమునసంస్కృతమునుండి అనువదించు అతని భాషయందు కర్మణ్యర్థక రూపములెక్కువగా గలవు. నన్నెచోడుని భాషయందు ఒక్క కర్మణ్యర్థక రూపము మాత్రము కలదు. నాచన సోముని భాషయందు కర్మణ్యర్థక రూపం ఒకటి కూడా లేకుండుట గమనింప దగిన విషయము. ప్రాచీన మహాకవులలో కర్మణ్యర్థక రచన లేని కవి సాధారణముగ నుండడు. అట్టివారిలో నాచనసోమన ప్రథముడు.
>
> (శశికళ. 1986:226)

తెలుగు బైబిలు అనువాదాలలో కర్మణి ప్రయోగాలకు ఉదాహరణలు

అ. ఆకాశపు తూములును మూయబడెను. OT(3)-10

ఆ. ...సేతు కుమారులవద్ద కొనబడినవనెను. OT(4) - 76

ఇ. అందులో ఒక నిచ్చెన భూమి మీద నిలపబడి యుండెను OT(3) - 40

తెలుగులో కర్మణి ప్రయోగంలో క్రియ అన్నంతరూపం మీద పడు ధాతురూపాలు చేరి ఏర్పడుతుంది. అప్పుడు ద్రుతకార్యం కారణంగా పడు యొక్క పకారానికి బకారం వస్తుంది. కాని పకారరూపాలుకూడా కొన్ని బైబిలు అనువాదాలలో కనిపిస్తాయి.

అ) సేతుపుత్రులయొద్ద కొనపడెనని చెప్పెను. OT(2) - 76

ఆ) పృథివీమీద ఒక నిచ్చెన నిలపపడెను OT(1) - 40

ఇ) ఆపట్నము నేటివరకు బెయేషెబా అని పిలువపడెను.
OT(2) - 37

యత్తదర్థక ప్రయోగాలు

యత్తదర్థక వాక్యాలు తెలుగు బైబిలు అనువాదాలలో - కర్మణి ప్రయోగం కల వాక్యాల కంటె తక్కువగానే ఐనా - చాలా కనిపిస్తాయి.

> యన్నాళ్ళు పృథివి ఉంచుందొ అన్నాళ్ళు దున్నుటము పంట చలి వెడి యండ కాలము చలికాలము రాత్రి దినమున్ను లెకపొయ్యేది లేదు OT(1) - 11
> ......యెది తాను వెకలై ఉన్నదొ దాని చేత తనకు కర్తైన శారై తన దృష్టియందు అపమానముయ్య పడెను. OT(1) - 20
> ....... యెరొద నారగ్గిరికి వచ్చి ఉన్నదొ వారు అరొద కనుసారముగా చెస్తున్నారు దాని చూస్తాను ఒకవెళ కాకపొయనా దానిన్ని తెలుసు కుంచానున్ను OT(1) - 23

ఈ యత్తదర్థక ప్రయోగాలు సంస్కృత భాషలోని వాక్య నిర్మాణ పద్ధతి. ప్రాచీనాంధ్ర శాసనాలలోని భాష మీద పరిశోధన చేసిన బూదరాజు రాధాకృష్ణ ఈ వాక్యపద్ధతిని గురించి ఇట్లా అన్నారు:

> "సంస్కృత మర్యాదానుసారి అయిన యత్తదర్థక ప్రయోగం గల వాక్యాలు నాలుగే లభిస్తున్నాయి. ఈ రకం వాక్యాలు క్రీ.శ.9/10 శతాబ్దినుంచి మాత్రమే - అందులోనూ విరళాతి విరళంగా - కనిపిస్తున్నాయి." (రాధాకృష్ణ 1974 : 98)

తెలుగులో బైబిలు అనువాద యుగారంభం నాటి శాసనాల భాషపై పరిశోధన చేసిన కె. కె. రంగనాథాచార్యులు ఈ వాక్యపద్ధతి గురించి ఇట్లా అన్నారు:

> "ప్రాచీన శాసనాల్లో సంస్కృత ప్రభావం వల్ల కావ్య భాషలో ప్రవేశించిన యత్తదర్థక వాక్య ప్రయోగాలు నాలుగు మాత్రమే కనిపిస్తుండగా, ఈ కాలం*లో సుమారుగా శాప (imprecatory) వాక్యాలన్నీ యత్తదర్థక వాక్యాలుగా కనిపిస్తాయి." (రంగనాథాచార్యులు 1974 : 202)

* రంగనాథాచార్యులుగారు ప్రస్తావించిన శాసనాలకాలం క్రీ.శ. 1600-1899)

## అనుకృతి వాక్యాలు

తెలుగు బైబిలు అనువాదాలలో అనుకృతి వాక్య ప్రయోగాలుకూడా ఉన్నాయి.

ఈశ్వరుడు చెప్పెను నీళ్ళ నడుమ ఆకాశము కాని ఆనీళ్ళు ఈ నీళ్ళకంటె వెరు కాని అని. OT(1) - 1

అందుకు అతడు - నేను తోటలో నీ శబ్దము వినినప్పుడు, దిగంబరినై ఉన్నాను గనుక భయపడి దాగితిననెను. OT(4) - 4

## సామాన్య - సంశ్లిష్ట - సంయుక్త వాక్యాలు

బైబిలు అనువాదాలలోని వాక్యాలలోని సామాన్య వాక్యాలకు, సంశ్లిష్ట వాక్యాలకు, సంయుక్త వాక్యాలకు కొన్ని ఉదాహరణలు ఈ దిగువన ప్రదర్శింపబడతాయి.

### సామాన్య వాక్యాలు

అగాధ జలముల ఊటలు తగ్గెను. ఆకాశ రంధ్రములు మూతపడెను. OT(9) - 10

జలాగారం ఊటలు ఆగిపోయాయి. ఆకాశద్వారాలు మూసుకున్నాయి. ప్రచండ వర్షం వెలిసింది OT(10) - 10

ద్రాక్షరసం కంటే అతని కళ్ళు గాఢమైన రంగు గలవి. పాల కంటె అతని పళ్ళు తెల్లనివి. OT(8) - 75

### సంశ్లిష్ట వాక్యాలు

భూమి మీదికి జలప్రళయము వచ్చినప్పుడు, నోవహు ఆరునూరు సంవత్సరములు యీడుగలవాడై వుండెను OT(2) - 9

లాబాను చేసిందంతా నేను చూచాను. OT(10) -45

దయ్యం వదలిపోయిన తరువాత మూగవాడికి మాటలు వచ్చాయి. NT(13) -27

అది పిండిలో కలిపే పులుపు లాంటిది. NT(18) -33

ఈమె తన కన్నీలతో నా పాదములు తడిపి తన తల వెంట్రుకలతో వానిని తుడిచినది. NT(17) - 18

## సంయుక్త వాక్యాలు

అబ్రాము మందలు కాసేవాళ్ళకూ లోత్ మందలు కాసే వాళ్ళకూ మధ్య జగడం వచ్చింది OT(8) - 17

మానవుడు ఏదెనులోని తోటను సేద్యం చేస్తూ, భద్రంగా చూసుకోవాలని యెహోవా దేవుడు అతణ్ణి అందులో ఉంచాడు. OT(8) - 3

వాండ్లు అక్కడ వుండగా సంభవించునది మరియు ఆమెకనెటండ్కు దినములు సంపూర్ణ ˚ మాయను NT(1) - 5

ఆయనను మాటలలో ఎక్కించాలని ప్రయత్నించారు. NT(18) - 29

# నాల్గవ అధ్యాయం

# మత పరిభాష : సమానార్థకత్వ విశ్లేషణ

# 4. మత పరిభాష : సమానార్థకత్వ విశ్లేషణ

అభివృద్ధి చెందుతున్న శాస్త్ర విజ్ఞానంతోపాటు భాషాభివృద్ధి కూడా జరుగుతూనే ఉంటుంది. ఇది రెండు రకాలు. మొదలది అవసరాన్ని బట్టి, రెండవది సాంఘిక పరిస్థితుల ప్రభావంవల్ల. ఈ రెండింటికి తెలుగు భాష చక్కని నిదర్శనం. భాషా చారిత్రక పరిణామ దశలో తెలుగు శాసనాలలోని, సాహిత్యంలోని భాషలో సంస్కృత పదాలు ఎక్కువగా ఉండటం చూడవచ్చు. నన్నయ 'భారతం' ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. భాషలోని పదాలు స్థూలంగా రెండురకాలు. దేశీయపదాలు, ఇతర భాషల నుండి ఆభాషలో చేరిన పదాలు. భాషలో సహజంగా లేకుండా వచ్చి చేరిన పదాలనన్నిటిని అన్యదేశ్యాలంటారు. ఈ అన్య దేశ్యాలకు తెలుగు భాషా, వ్యాకరణ నియతి ననుసరించి లింగ, వచన, విభక్తి ప్రత్యయాలు చేర్చి తెలుగు లోకి తెచ్చుకుంటారు. కానీ కొన్నిసార్లు యథాతథంగా తెచ్చుకోటం మనకు కనిపిస్తుంది.

ఆంగ్లేయులు, ఇతర విదేశీయుల రాకతో భారతీయ భాషలు ఎంతో కొంత ఆంగ్లభాషా సంపర్కానికి గురిఅయ్యాయి. భారతీయభాషలనుండి కూడా ఆంగ్లనిఘంటువులలో చోటు చేసుకున్నాయి. ఆవిధంగా కొన్ని తెలుగు పదాలుకూడా ఆంగ్లభాషలో కూడా చేరాయి (Subbarao - 1969). తెలింగ (Telinga - 1689), పందికొక్కు (Bandicoot - 1789) మొదలైనవి తెలుగు పదాలు.

తెలుగు భాషలో ఆంగ్లపదాలు మనం ప్రతిరోజూ వాడు తున్నవే. బస్సు, రోడ్డు, గ్లాసు, సైకిలు మొదలైనవి. తెలుగుభాషలో ప్రాచుర్యం పొందిన ఇతర భాషాపదాలు కూడా ఉన్నాయి. అవి: బజారు, లుంగీ, పండిట్, రూపాయి, మేస్త్రీ, లోటా, రిక్షా. అంగవస్త్ర, ఆచార్య, ఆదివాసి, అధర్మ, అర్థశాస్త్ర, ఆయుర్వేద, బ్రహ్మచర్య, యోగా మొదలైన పారిభాషిక పదాలు,

భారతీయ ధర్మశాస్త్ర భావనలు (Concepts) ఆంగ్లభాషా నిఘంటువులలో చేరాయి.

NT(4, 5) : ..వొక మనుష్యునికి యిద్దరు కుమారులు వుండిరి.

NT(6) : ..ఒక మనుష్యునికి ఇద్దరు కుమారులు ఉండిరి.

NT(7, 8) : ..ఒక మనుష్యునికి ఇద్దరు కుమారులు కలరు.

NT(9, 10) : NT(6)వలెనే; కాని '... కుమారులుండిరి.'

NT(11) : ..ఒక అతనికి ఇద్దరు కొడుకులు.

NT(12, 17) : ..ఒకనికి ఇద్దరు కుమారులుండిరి.

NT(13) : NT(11)వలెనే, కాని 'ఒకతనికి ...'

NT(14, 16) : NT(7, 8)వలెనే; కాని ఇద్దరు --> యిద్దరు; కుమారులుండిరి

NT(15) : ..ఒక మనిషికి ఇద్దరు కొడుకులుండేవారు.

NT(18) : NT(12, 17) వలెనే; కాని లుండిరి --> లున్నారు

NT(19) : NT(6)వలెనే; కాని స్వరసంధితో: '...కిద్దరు కుమారులుండిరి'

ఈ అనువాద వాక్యాలకు మూలవాక్యం సంశ్లిష్ట వాక్యం కాగా అన్ని అనువాదాలలోనూ సామాన్య వాక్యాలే ప్రయుక్తమైనాయి.

NT(1)లో కలిగఉండు అనే సంయుక్త క్రియారూపం ప్రయోగించబడింది. ఇది సకర్మకక్రియ. కర్తను వక మనిషికి అని సంబంధ షష్ఠ్యంతంగా ప్రయోగించటం వల్ల ఇక్కడ సకర్మక క్రియను కాక అకర్మక క్రియనే ప్రయోగించాలి.తెలుగు వాక్యంలో కర్త సంబంధకారకం ఐనప్పుడు -కు ప్రత్యయాన్ని గ్రహిస్తుంది. అప్పుడు క్రియ అకర్మక క్రియలైన *ఉండిరి,* లేదా *కలరు* అనే అస్తిత్వవాచక క్రియ(existential verb) అయి ఉంటుంది. తక్కిన అనువాదాలలో కలరు లేదా ఉండిరి/ఉన్నారు అనే క్రియలే ప్రయుక్తమైనాయి. అయితే, ఇటువంటి వాక్యాలలో క్రియ వ్యతిరేకరూపంలో లేనప్పుడు - అంటే క్రియ నిర్ధారకం (affirmative) అయినప్పుడు వికల్పంగా లోపిస్తుంది. NT(11) లో ఈ విధంగా అస్తిత్వవాచక క్రియ వాడని వాక్యం ప్రయోగించబడింది.

**Luke 21:13**

This will be a time for you to bear testimony.

NT(1) : అయితే యిది మీకు సాక్షిగా కనపడును.

NT(2) : ఇదంతా మీకనుకులము ప్రమాణము నిమిత్తము కాగలదు.

NT(3) : అయితే యిది సాక్షి పలుకేటందుకై మీకు ప్రాప్తించును.

NT(4, 5, 6) : అది సాక్ష్యము కొరకు మీకు సంభవించును.

NT(7, 8) : NT(4, 5, 6)వలెనే; కాని, సాక్ష్యము కొరకు --> సాక్ష్యమునకై

NT(9, 10, 14, 16) : ఇది సాక్ష్యార్థమై మీకు సంభవించును.

NT(11) : నా విషయమై సాక్షులుగా నిలబడే భారం మీపైన పడుతుంది.

NT(12) : ఇది మీరు సాక్షులుగ నుండవలసిన కాలము.

NT(13) : దానివల్ల వారికి నన్ను గురించి సాక్ష్యం చెప్పే అవకాశం మీకు కలుగుతుంది.

NT(15) : దానివల్ల [నన్ను గురించి] సాక్ష్యం చెప్పే అవకాశం మీకు లభిస్తుంది.

NT(17) : NT(12)వలెనే; కాని, నుండ -->ఉండ; కాలము --> సమయము

NT(18) : తద్వారా వాళ్ళకు శుభవార్తను గురించి చెప్పే అవకాశం మీకు కలుగుతుంది.

NT(19) : సాక్ష్యమునకై యిది సంభవించును.

ఈ అనువాద వాక్యాలకు మూలవాక్యం సంశ్లిష్ట వాక్యమేకాని అది సమీకరణ వాక్యం (equational sentence), కారణం: ఇందులోని క్రియ *be* అస్తిత్వబోధక క్రియ కాదు; సంధాయక క్రియ(copula). కాని ఇది భవిష్యత్కాలంలో ఉంది. తెలుగులో సంధాయక క్రియ తద్ధర్మ కాలంలో ప్రయుక్తం కాదు కాని భవిష్యత్కాలంలో ప్రయోగించవలసిఉంటుంది. కాగా, NT(12), NT(17) లలో ఈ వాక్యం క్రియా రహితంగా ప్రయుక్తమైంది. ఐనప్పటికీ మూలవాక్యార్థానికి భంగం వాటిల్లలేదు. దీనికి కారణం ఉండవలసిన అనే క్రియాజన్య విశేషణాన్ని ప్రయోగించటం. ఈ పదబంధం వ్యాకరణరీత్యా భూతకాలమే అయినా, వ్యవహారజ్ఞాన (pragmatism) పరంగా ఇది భవిష్యదర్థకం. తక్కిన అనువాదాలు మాత్రం ఈ వాక్యాన్ని సమీకరణ వాక్యంగా కాక క్రియా సహితవాక్యంగా ప్రయోగించాయి.

NT(1) లోని వాక్యం మూలవాక్యార్థంతో పొంతనలేని విధంగా నిర్మించబడింది. సాక్షి అనే మాటకున్న అర్థాన్ని సరిగా గ్రహించకుండా ప్రయోగించటంవల్ల ఇది సంభవించింది. క్రియాపదం కనపడును అనేదాన్ని ఎంచుకోటంకూడా సరిగా లేదు. NT(2) లో కూడా పదాల ఎంపిక సరిగా లేదు. NT(3) లో కూడా సాక్షి అనే మాట పొసగటంలేదు. పలుకు అనే క్రియాపదానికి కర్త వెంటనే స్ఫురించే విధంగా లేదు. NT(4, 5, 6, 7, 8, 9, 10, 14, 16, 19) లలో కూడా సాక్ష్యం చెప్పవలసినది ఎవరో తెలియటంలేదు. NT(11) లో ఈలోపం సవరించబడింది. NT(12, 17) లలో మాత్రమే మూల వాక్యార్థానికి భంగం కలగకుండా తెలుగు నుడికారానికి విహితమైన వాక్యం ప్రయుక్తమయింది. NT(13, 15, 18) లలో మూలంలో లేని అవకాశం అనే మాట ప్రయుక్తమైంది. అల్లాగే, NT(18) లోని తద్వారా, శుభవార్త అనేది కూడా. మూలం లోని **time** అనే పదం NT(12, 17) లలో తప్ప, తక్కిన ఏ అనువాదంలోనూ అనూదితం కాలేదు.

మొత్తంమీద నిర్మాణపరంగానూ, సార్థక పదాల ఎంపిక విషయంలోనూ, మూల వాక్యంలోని సమాచారాన్ని సంపూర్ణంగానూ, స్పష్టంగానూ అందించే విషయంలోనూ NT(12, 17) లోని వాక్యాలు మాత్రమే లోపరహితంగా ఉన్నాయని చెప్పవచ్చు.

సంయుక్త వాక్యాలు

**Luke 5:32**

I have not come to call the righteous, but sinners to repentance.

NT(1) : నీతి వంతులను కాదు పాపాత్ములు గుణపడెటందుకు పిలువ వస్తిమి..

NT(2) : నేను నీబద్ధికల వారిని కూర్చి మనసు తప్పెటందుకొరకు పిలిచెలి రాలేదు యెమంటె పాపిష్టులను కూర్చి|

NT(3) : నీతిపరులను కాదు పాపాత్ములను పశ్చాత్తాపానికి పిలువ వస్తిమి...

NT(4, 5, 6) : మనస్సు తిప్పుకొనుటకు పాపులను పిలువ వచ్చితిని గాని నీతిమంతులను కాదు...

NT(7, 8) : మారు మనస్సునకై పాపులను పిలువ వచ్చితిని గాని నీతిమంతులను కాదు...

NT(9, 10) : మారుమనస్సు పొందుటకై నేను పాపులను..(NT(7, 8) వలెనే)

NT(11) : పుణ్యాత్ముల్ని కాదు, పాపుల్ని పశ్చాత్తాపపడమని పిలవడానికి వచ్చాను.

NT(12, 17) : హృదయ పరివర్తనము పొందుటకై పాపులను పిలువ వచ్చితిని, కాని నీతిమంతులను పిలుచుటకు నేను రాలేదు.

NT(13) : పాపాత్ములు పశ్చాత్తాపం పొందాలని వారిని పిలవడానికే వచ్చాను గాని ధర్మపరుల కోసం కాదు.

NT(14, 16) : NT(9) వలెనే; కాని, కాదని --> పిలువరాలేదని

NT(15) : పశ్చాత్తాపం పడేటందుకు పాపులనే పిలవడానికి నేను వచ్చాను గాని, న్యాయవంతులను కాదు.

NT(18) : నేను నీతిమంతుల్ని పిలిచి, వాళ్ళకు పశ్చాత్తాపం చెందమని చెప్పడానికి రాలేదు. పాపులకోసం వచ్చాను.

NT(19) : నేను పాపాత్ములను దుఃఖమనస్తాపమునకు పిలువ వచ్చితిని గాని నీతిమంతులను పిలువ రాలేదు.

క్రిందటి వాక్యంలో వలెనే NT(12, 17) అనువాదాలలో మూలంలోని అర్థానికి భంగంలేని, తెలుగు నుడికారానికి సహజమైన వాక్యం ప్రయుక్తమైంది. తక్కిన అనువాదాల లోని వాక్యాలు ఏదో ఒక కొరతను చూపుతున్నాయి. అనువాదం ఒకటి NT(1) లోని గుణపడటం అనే పదం వాడుకలో లేదు. కొత్తగా నిర్మించిన పదం. కనుక వెంటనే అర్థం స్ఫురించదు.

NT(2) లో - అంటే రెండవ అనువాదం లో - వాక్యనిర్మాణం చాలా లోపాలతో కూడుకొని ఉంది. ఇది తెలుగు భాష మీద సరైన అవగాహన లేని వారు చేసిన అనువాదం లాగా కనిపిస్తున్నది. కూర్చి అనే విభక్తి ప్రత్యయం ఇక్కడ అన్వయించదు. మనసుతిప్పటం అనే క్రియాపదం *మనసును మంచి మార్గంలో పెట్టటం* అనే అర్థంలో వాడబడింది. పిలిచెటి అనే రూపాన్ని రాలేదు అనే క్రియతో అన్వయించే విధంగా ప్రయోగించారు. కాని పిలిచెటి అనేది విశేషణం (ధాతుజ విశేషణం). దీన్ని క్రియావిశేషణంగా ప్రయోగించారు. యెమంటె అనేది ఇక్కడ ఉద్దిష్టార్థాన్ని అందించగల సముచ్చయం కాదు. *నిబద్ధత* అనే పదానికి బదులు నిబద్ధి అని ప్రయోగించారు. ఈ సంయుక్త వాక్యంలోని రెండవ ముఖ్యవాక్యకం(main clause) లోని సమాపక క్రియ అధ్యాహారం అయి వ్యవహారపు నుడికారానికి

దగ్గరగా ఉంది.

NT(3) లో - అంటే మూడవ అనువాదం లో - పశ్చాత్తాపానికి అనే క్రియాపదానికి *పశ్చాత్తాపం చెందమని కోరటానికి* అనే అర్థం ఉద్దిష్టం. కాని ఇక్కడ ఆ ఉద్దిష్టార్థం వెంటనే స్ఫురించటంలేదు. కారణం ఇక్కడ వాడిన విభక్తి ప్రత్యయం *-కి* అందుకు సమర్థమైనది కాదు.

NT(4, 5, 6) లలో - అంటే నాలుగు, ఐదు, ఆరు అనువాదాలలో - మనసు తిప్పుకొనుటకు అనే క్రియాబంధంలోని క్రియకు కర్త యెవరో బోధపడటంలేదు. ఇదే సమస్య NT(9, 10, 12, 14, 15, 16, 17 ) లలో కూడా ఉంది. NT(9, 10, 14, 16) లలో మారు మనస్సు పొందుటకై అనే క్రియాపదానికి, NT(12, 17) లలో హృదయ పరివర్తనము పొందుటకై అనే క్రియాపదానికి, NT(15) లో పశ్చాత్తాపం పడేటందుకు అనే క్రియా పదానికి కర్త యెవరో స్పష్టంగా తెలియటంలేదు.

NT(7, 8) లలో - అంటే ఏడు, ఎనిమిది అనువాదాలలో - *repentance* కు *పశ్చాత్తాపం* అనే పదం భాషలో ఉండగా, మారు మనస్సు అనే పదాన్ని కొత్తగా కల్పించి వాడటం జరిగింది. ఇది తర్వాత క్రైస్తవవ్యవహారంలో స్థిరపడింది. కాని, కై అనే విభక్తి ప్రత్యయం ఇక్కడ ఉద్దిష్టార్థబోధకు సహకరించటంలేదు. ఈ లోపాన్ని NT(9, 10) లలో - అంటే తొమ్మిది, పది అనువాదాలలో - మారుమనస్సు పొందుటకై అని సవరించుకోటం జరిగింది.

ఆంగ్ల వాక్యంలోని **to call** అనే క్రియకు NT(18) తప్ప తక్కిన అనువాదాలన్నీ పిలుచు అని సాధారణమైన అర్థాన్నే గ్రహించి అనువదించాయి. కాని ఆంగ్ల నుడికారం ప్రకారం ఇక్కడ *అర్థించు* లేదా *బోధించు* అనే అర్థం గ్రహించదగినది. ఈ విధంగా ఈ అనువాదాలన్నీ పిలుచు అనే క్రియాపదాన్ని ఎంపిక చేసుకోటంవల్ల మూలభాషలోని వాక్యానికి ఉద్దిష్టమైన అర్థం అనువాదంలో లోపించింది.

ఈ వాక్యానికి ఆంగ్ల మూలం సంయుక్త వాక్యం కాగా, దీన్ని అన్ని అనువాదాలూ సంయుక్త వాక్యం గానే తెలుగుచేశాయి. కాని, NT(1, 3, 11, 18) లలో సముచ్చయం వాడబడలేదు. NT(2)లో యెమంటె అనే పదబంధం, తక్కిన అనువాదాలలో కాని/గానిఅనే పదం సముచ్చయంగా వాడబడినాయి.

**Luke 21:33**

Heaven and earth will pass away, but my words will not pass away.

NT(1) : ఆకాశమున్ను భూమిన్ని సమశిపోవును అయితె మాయొుక్క మాటలు సమశి పోవు.

NT(2) : స్వర్గము పృథివీన్ని కొట్టుకొపొచుంది యెమంటె నామాట కొట్టుకొ పొదు.

NT(3) : ఆకాశం భూమి యివి తప్పిపోవును అయితె మా యొాక్క వాక్యములు తప్పిపోవు|

NT(4, 5) : ఆకాశమున్ను భూమిన్ని గతించును. అయితే నా మాటలు యెంత మాత్రమున్ను గతించవు.

NT(6, 7, 8) : ఆకాశము భూమియు గతించును గాని ఈ నా మాటలు ఏ మాత్రమును గతించవు.

NT(9) : NT(6, 7, 8) వలెనే; కాని '......మాటలేమాత్రమును గతింపవు.'

NT(10) : NT(9)వలెనే; కాని, 'భూమ్యాకాశములు గతించును గాని ...'

NT(11) : ఆకాశము, భూమి మాయం కావొచ్చును గాని నా మాటలు మాత్రం వృథా పోవు.

NT(12) : భూమ్యాకాశములు గతించిపోవును. గాని నామాటలు ఎన్నడు గతించిపోవు.

NT(13) : ఆకాశం, భూమి గతించిపోతాయి, గాని నామాటలు ఎన్నడూ గతించవు.

NT(14) : ఆకాశమును భూమియు గతించును కాని నా మాటలేమాత్రమును గతింపవు.

NT(15) : ఆకాశం, భూమి గతిస్తాయి గాని, నా మాటలు ఎన్నటికీ గతించవు.

NT(16) : NT(14)వలెనే; కాని, కాని --> గాని

NT(17) : భూమ్యాకాశములు గతించిపోవును. కాని, నా మాటలు ఎన్నటికిని గతించిపోవు.

NT(18) : ఆకాశం, భూమి గతించిపోవచ్చును కాని నా మాటలు చిరకాలం నిలిచిపోతాయి.

NT(19) : పరలోకమును భూలోకమును గతించును గాని నా మాటలు గతింపవు.

ఈ వాక్యాన్ని అన్ని అనువాదాలూ సంయుక్త వాక్యంగానే తెలుగు చేశాయి. పాత నిబంధనకు తొలి తరం అనువాదకులవలెనే, కొత్తనిబంధన తొలి తరం అనువాదకులు [NT(1 - 5)] కూడా సమానాధికరణ నామబంధాల (coordinative noun phrases)లో (ను)న్నూ/ (ని)న్ని అనే సముచ్చయాలను వాడటం కనిపిస్తుంది. (చూ.సామాన్య వాక్యాలలో Genesis 1:1 కి సంబంధించిన చర్చ, పుట *170* ) ఇది పంథొమ్మిదో శతాబ్దపు వ్యావహారికభాష లో కనిపించే నుడికారం.

NT(2)లో *యెమంటే* అనే సముచ్చయం *but* అనే ఆంగ్ల సముచ్చయానికి సమానార్థకంగా వాడటం కనిపిస్తుంది. ఇది మరే అనువాదంలోనూ కనిపించదు. *if* అనే పదానికి సమానర్థకంగా వాడ దగిన అయితే అనే పదాన్ని NT(1, 3, 4, 5) లో సముచ్చయంగా వాడటం జరిగింది. తక్కిన అనువాదాలు *'but'* కు సమానార్థకం అయిన కాని/గాని అనే పదాన్ని సముచ్చయంగా వాడాయి.

NT(2) లో వైదిక బ్రాహ్మణ మాండలిక రూపం ఐన పోచుంది (= *పోతుంది*) అనే రూపం కనిపిస్తుంది. ఈ లక్షణం NT(1)లో కూడా కనిపిస్తుంది. (చూ. భవిష్యత్కాలం : మాండలిక రూపాలు, పుట 78)

పదాల ఎంపికలో, పైన సామాన్య, సంశ్లిష్ట వాక్యాల దగ్గర చెప్పినట్లుగా, మొదటితరం అనువాదాలలో కొంత అవగాహనాలోపం కనిపిస్తుంది. **pass away** అనే ఆంగ్ల పదబంధాన్ని NT(1)లో సమశ*(సి)* పోవు, NT(2)లో కొట్టుకొనిపోవు, NT(3)లో తప్పిపోవు అనే క్రియాపదాలను ప్రయోగించి తెలుగుచేయటం జరిగింది. తక్కిన అనువాదాలలో గతించిపోవు అనే క్రియాపదాన్ని ఉపయోగించాయి.

పైన ఉదహరించిన కొత్తనిబంధన అనువాదాలలోని వాక్యాలను పరిశీలిస్తే ఈ దిగువ అంశాలను గుర్తించవచ్చు.

అ. NT(1, 2, 3, 4, 5, 11, 18) లలో వ్యావహారిక భాష వాడబడింది. కాని, NT(1, 2, 3) లలో మాట్లాడుతున్నట్లుగానే రాయాలని ప్రయత్నించినప్పటికి నుడికారంపట్ల భాషా స్వరూపం పట్ల సరైన అవగాహన లేనివారు చేసిన అనువాదాలు కావటంవల్ల కృతకత్వం చోటుచేసుకున్నది. అది క్రమంగా ఉత్తరోత్తరం మెరుగుపడింది.

ఆ. NT(1, 2)లలో అన్ని పదాలలో దీర్ఘాచ్చులకు బదులు హ్రస్వాచ్చులు వాడటం కనిపిస్తుంది; ఇది ముఖ్యంగా గుణింతంలో కనిపిస్తుంది. ఉదా: తప్పు లెకుండా; నిర్దొషులు, మొ.

ఇ. NT(1 - 5)లలో గ్రాంథిక వ్యావహారిక శైలుల సాంకర్యం కనిపిస్తుంది. ఉదా.: ...నడుస్తూ నీతిమంతులై యుండిరి.

ఈ. సమానార్థక పదాల ఎంపికలో సమస్యలు. ఉదా: repentance : మనసు తిప్పటం; మారుమనస్సు.

ఉ. పందొమ్మిదో శతాబ్దపు వ్యావహారిక భాషలో కనిపించే సముచ్చయిం (ను)న్ను/ (ని)న్ని ని వాడటం.

తెలుగు బైబిలు కొత్తనిబంధన అనువాదాలలో ప్రయుక్తమైన వాక్యగత సమస్యలపై ఇంతవరకు జరిగిన చర్చలో సామాన్య, సంశ్లిష్ట, సంయుక్త వాక్యాలలోని నిర్మాణం, పదాల ఎంపిక, వ్యావహారిక గ్రాంథిక శైలి మొదలైన అంశాలను స్థూలంగా నిరూపించటం జరిగింది.

## వాక్యం : అనువాద పరిశీలన

ఇంతవరకు బైబిలు అనువాదాలలోని వాక్యాలను భాషా పరంగానూ, కొంతవరకు సమానార్థక పదాలను ఎంపిక చేసుకోటంలోనూ కనిపించే సమస్యలను పరిశీలించటం జరిగింది. ఈ విభాగంలో అనువాద వాక్యాలను అనువాద దృష్టితో వాక్య లక్షణపరంగానూ, విషయాన్ని అందించటంలోనూ మూల వాక్యాలతో పోల్చి ఫలితాంశాలను రెండు పట్టికలలో ప్రదర్శించటం జరుగుతుంది.

### అనువాదం : వాక్య లక్షణాలు

తెలుగు అనువాదాలలో కొందరు అనువాదకులు తెలుగు వాక్యాలలో ఆంగ్ల వాక్య లక్షణాలను కొన్నిటిని ప్రవేశపెట్టటం కనిపిస్తుంది.

ఉదా: Genesis 1:6 : And God said, "Let there be a firmament

in the midst of the waters, and let it separate the waters from the waters."

OT(10) : దేవుడు అన్నాడు ''నీళ్ళ మధ్య విశాలం కలగాలి. నీళ్ళనుంచి నీళ్ళు వేరు కావాలి.''

ఈ విధంగా మూలవాక్య లక్షణాలను కలిగి వాక్యాలు ఏవి, ఏయే అనువాదాలలో ప్రయోగించబడ్డాయి, లక్ష్య భాషా లక్షణాలు ఎక్కువగా కల వాక్యాలు ఏయే అనువాదాలలో ఉన్నా యి, మిశ్రమ లక్షణాలు కల వాక్యాలు ఏయే అనువాదాలలో ఉన్నాయి అనే సమాచారాన్ని మొదటి పట్టికలో పొందుపరచటం జరిగింది (1పుటలు 189 - 198). ఈ విశ్లేషణకై మూలవాక్యాలు 135 - పాతనిబంధన లోనించి 77, కొత్తనిబంధన లోనించి 58 - గ్రహించచటంజరిగింది. వాటికి అన్ని అనువాదాలలోని తెలుగు వాక్యాలతోనూ పోల్చటం జరిగింది. ఈ విధంగా విశ్లేషించిన అనువాద వాక్యాల సంఖ్య 1872. (పాత నిబంధన వాక్యాలు 77 x 10 = 770, కొత్తనిబంధన వాక్యాలు 58 x 19 = 1102).

యథా  నువాదం : స్వేచ్ఛానువాదం **(literal and free translation)**

అల్లాగే, విషయాన్ని తెలుగులోకి తేవటంలో కూడా యథానువాదం (literal translation) చేసిన అనువాదాలు, స్వేచ్ఛానువాదం (free translation) చేసిన అనువాదాలు, అందులో కూడా యథానువాదంలోనూ, స్వేచ్ఛానువాదం లోనూ మూలవిషయాన్ని కొంత వదలివేసి తెలుగు చేసినవి (under translation) మూల విషయాన్ని ఎక్కువచేసి తెలుగు చేసినవి (over translation) కనిపిస్తాయి. ఈ విశ్లేషణకై మూలవాక్యాలు ముప్పై - పాతనిబంధనలోనించి పదిహేను, కొత్తనిబంధన లోనించి పదిహేను గ్రహించబడ్డాయి. వాటిని అన్ని అనువాదాలలోని తెలుగు వాక్యాలతో పోల్చి రెండవ పట్టికలో ప్రదర్శించటం జరిగింది (పుటలు 199, 200). ఈ విధంగా విశ్లేషించిన అనువాద వాక్యాల సంఖ్య 435. (పాత నిబంధన వాక్యాలు 15 x 10 = 150, కొత్తనిబంధన వాక్యాలు 15 x 19 = 285).

## పట్టికలు : పట్టికలలో వాడిన సంకేతాల వివరణ

**పట్టిక 1** (అనువాదం : వాక్య లక్షణాలు)

సంకేతాలు

మూ : వాక్యనిర్మాణంలో మూలభాషా వాక్య లక్షణాలను కలిగి ఉండటం

ల : వాక్యనిర్మాణంలో లక్ష్య భాషా వాక్య లక్షణాలను కలిగి ఉండటం

మి : వాక్యనిర్మాణంలో రెండుభాషల వాక్యలక్షణాలను కలిగి ఉండటం

**పట్టిక 2** (అనువాదం : విషయాన్ని అందించటం)

సంకేతాలు

య : యథామూలానువాదం. మూల వాక్యాన్ని పదానికి పదంగా అందిస్తూ విషయాన్ని పూర్తిగా అందించటం

య+: మూలవాక్యాన్ని పదానికి పదంగా అందిస్తూ విషయాన్ని అదనంగా అందిచటం

య-: మూల వాక్యాన్ని పదానికి పదంగా అందిస్తూ విషయాన్ని కొంత వదిలివేయటం

స్వే : స్వేచ్ఛానువాదం. మూల వాక్యానికి స్వతంత్రమైన అనువాదం చేస్తూ విషయాన్ని పూర్తిగా అందించటం

స్వే+ : మూల వాక్యానికి స్వతంత్రమైన అనువాదంచేస్తూ విషయాన్ని అదనంగా అందించటం

స్వే -: మూలవాక్యానికి స్వతంత్రమైన అనువాదం చేస్తూ విషయాన్ని కొంత వదిలివేయటం

| క్రమ సంఖ్య | డేటాలోని వాక్యసంఖ్య | బైబిలు వాక్యసంఖ్య (ఆదికాండము) | పాతనిబంధన అనువాదం : వాక్యలక్షణాలు | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1. | OT-1 | 1:6 | మూ | మి | మూ | ల | ల | ల | ల | మూ | ల | మూ |
| 2. | OT-2 | 1:26 | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 3. | OT-3 | 2:15 | మి | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | మూ | మి |
| 4. | OT-4 | 3:10 | మూ | మి | ల | ల | ల | ల | ల | ల | ల | మి |
| 5. | OT-5 | 4:6 | మి | మి | మి | ల | ల | ల | ల | ల | మి | మూ |
| 6. | OT-6 | 4:26 | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల |
| 7. | OT-7 | 5:20 | ల | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | మి |
| 8. | OT-8 | 6:8 | మూ | ల | ల | ల | ల | ల | ల | మి | ల | ల |
| 9. | OT-9 | 7:6 | మి | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 10. | OT-10 | 8:2 | మూ | మూ | ల | ల | ల | ల | ల | మి | ల | మి |
| 11. | OT-11 | 8:22 | మూ | ల | ల | ల | ల | ల | ల | మూ | మి | మి |
| 12. | OT-12 | 9:20 | ల | మూ | ల | ల | ల | మూ | మూ | ల | ల | మి |
| 13. | OT-13 | 10:11 | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల |
| 14. | OT-14 | 10:31 | ల | మూ | ల | ల | ల | ల | ల | మూ | ల | మి |
| 15. | OT-15 | 11:19 | ల | ల | మూ | మూ | మూ | మూ | మూ | ల | మి | మి |

మూ : మూలభాషా వాక్యలక్షణాన్ని ఎక్కువగా అనుసరించినవి; ల : లక్ష్యభాషా వాక్యలక్షణాన్ని అనుసరించినవి; మి = రెండు భాషల వాక్య లక్షణాలు కలిగినవి

| క్రమ సంఖ్య. | డేటాలోని వాక్యసంఖ్య | బైబిలు వాక్యసంఖ్య (ఆదికాండము) | పాతనిబంధన అనువాదం : వాక్యలక్షణాలు | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 16. | OT-16 | 12:7 | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | మి |
| 17. | OT-17 | 13:7 | ల | ల | ల | ల | ల | ల | ల | మి | | |
| 18. | OT-18 | 14:9 | మి | మి | ల | ల | ల | ల | ల | ల | మి | మి |
| 19. | OT-19 | 15:5 | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | మి |
| 20. | OT-20 | 16:4 | మి | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | మి |
| 21. | OT-21 | 17:8 | మి | మి | ల | ల | ల | ల | ల | మి | ల | మి |
| 22. | OT-22 | 18:1 | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | మి | మి |
| 23. | OT-23 | 18:20 | మూ | ల | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల |
| 24. | OT-24 | 19:9 | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మి |
| 25. | OT-25 | 19:29 | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 26. | OT-26 | 20:11 | మూ | మి | ల | ల | ల | ల | ల | మూ | మి | మి |
| 27. | OT-27 | 21:13 | మూ | మూ | ల | ల | ల | ల | ల | మూ | మి | మి |
| 28. | OT-28 | 21:33 | మూ | మూ | ల | ల | ల | ల | ల | మూ | ల | మి |
| 29. | OT-29 | 22:19 | మూ | మూ | మి | ల | ల | ల | ల | మి | మి | ల |
| 30. | OT-30 | 23-15 | మి | ల | మి | మి | మి | మి | మి | ల | మి | ము |

మూ : మూలభాషా వాక్యలక్షణాన్ని ఎక్కువగా అనుసరించినవి; ల : లక్ష్యభాషా వాక్యలక్షణాన్ని అనుసరించినవి; మి = రెండు భాషల వాక్య లక్షణాలు కలిగినవి

| క్రమ సంఖ్య. | డేటాలోని వాక్యసంఖ్య | బైబిలు వాక్యసంఖ్య (ఆదికాండము) | పాతనిబంధన అనువాదం : వాక్యలక్షణాలు | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 31. | OT-31 | 24:15 | మి | మూ | ల | ల | ల | ల | ల | మి | ల | మి |
| 32. | OT-32 | 24:35 | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | మి |
| 33. | OT-33 | 24:55 | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మి |
| 34. | OT-34 | 25:8 | ల | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మి | మి |
| 35. | OT-35 | 25:28 | మూ | ల | మూ | మూ | మూ | ల | ల | ల | ల | మి |
| 36. | OT-36 | 26:13 | మి | మి | ల | ల | ల | ల | ల | ల | మూ | ల |
| 37. | OT-37 | 26:33 | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | మి |
| 38. | OT-38 | 27:19 | మూ | ల | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | మి |
| 39. | OT-39 | 27:39 | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | మి |
| 40. | OT-40 | 28:13 | మూ | ల | మూ | మూ | మూ | ల | మూ | ల | ల | మి |
| 41. | OT-41 | 29:11 | ల | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | మి |
| 42. | OT-42 | 29:31 | మి | మూ | ల | ల | మూ | మూ | మూ | ల | ల | మి |
| 43. | OT-43 | 30:16 | మూ | మి | మూ | మూ | మూ | ల | ల | ల | ల | మి |
| 44. | OT-44 | 30:36 | మి | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | ల |
| 45. | OT-45 | 31:13 | మి | ల | ల | మూ | మూ | మూ | మూ | ల | ల | మి |

మూ : మూలభాషా వాక్యలక్షణాన్ని ఎక్కువగా అనుసరించినవి; ల : లక్ష్యభాషా వాక్యలక్షణాన్ని అనుసరించినవి; మి = రెండు భాషల వాక్య లక్షణాలు కలిగినవి

| క్రమ సంఖ్య. | డేటాలోని వాక్యసంఖ్య | బైబిలు వాక్యసంఖ్య (ఆదికాండము) | పాతనిబంధన అనువాదం : వాక్యలక్షణాలు | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 46. | OT-46 | 31:33 | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | మి |
| 47. | OT-47 | 31:53 | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | మూ | మి |
| 48. | OT-48 | 32:18 | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | ల |
| 49. | OT-49 | 33:6 | మి | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మి |
| 50. | OT-50 | 34:6 | మి | మూ | మూ | మూ | మూ | ల | ల | ల | ల | మి |
| 51. | OT-51 | 34:26 | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | మి |
| 52. | OT-52 | 35:15 | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | మి |
| 53. | OT-53 | 36:6 | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మి |
| 54. | OT-54 | 36:26 | మూ | ల | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | ల |
| 55. | OT-55 | 37:3 | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | మి |
| 56. | OT-56 | 37:23 | మూ | ల | ల | ల | ల | ల | ల | మి | మి | మి |
| 57. | OT-57 | 38:7 | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 58. | OT-58 | 38:27 | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | మూ | మి |
| 59. | OT-59 | 39:17 | మూ | మూ | మూ | ల | ల | ల | ల | మూ | మూ | ల |
| 60. | OT-60 | 40:14 | మూ | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల |
| 61. | OT-61 | 41:11 | మూ | మి | మూ | మూ | మూ | ల | ల | ల | ల | మి |

మూ : మూలభాషా వాక్యలక్షణాన్ని ఎక్కువగా అనుసరించినవి; ల : లక్ష్యభాషా వాక్యలక్షణాన్ని అనుసరించినవి; మి = రెండు భాషల వాక్య లక్షణాలు కలిగినవి

| క్రమ సంఖ్య. | డేటాలోని వాక్యసంఖ్య | బైబిలు వాక్యసంఖ్య (ఆదికాండము) | పాతనిబంధన అనువాదం : వాక్యలక్షణాలు | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 62. | OT-62 | 41:31 | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | మి |
| 63. | OT-63 | 41:51 | మూ | మూ | ల | ల | మూ | మూ | మూ | మూ | ల | మి |
| 64. | OT-64 | 42:14 | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | మి |
| 65. | OT-65 | 42:34 | మూ | ల | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | మి |
| 66. | OT-66 | 43:6 | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | మి |
| 67. | OT-67 | 44:2 | మూ | మూ | ల | ల | ల | ల | ల | మూ | మూ | మూ |
| 68. | OT-68 | 44:22 | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | మూ |
| 69. | OT-69 | 45:8 | ల | మూ | ల | ల | ల | ల | ల | మూ | ల | మి |
| 70. | OT-70 | 45:28 | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 71. | OT-71 | 46:20 | మూ | ల | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మి |
| 72. | OT-72 | 47:6 | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | ల |
| 73. | OT-73 | 47:26 | మూ | మూ | ల | మూ | ల | ల | ల | ల | ల | ల |
| 74. | OT-74 | 48:15 | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | మూ | ల |
| 75. | OT-75 | 49:12 | మూ | ల | ల | ల | ల | ల | ల | మి | మి | మి |
| 76. | OT-76 | 49:32 | మి | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మి | ల | మి |
| 77. | OT-77 | 50:20 | మూ | ల | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | మి |

మూ : మూలభాషా వాక్యలక్షణాన్ని ఎక్కువగా అనుసరించినవి; ల : లక్ష్యభాషా వాక్యలక్షణాన్ని అనుసరించినవి; మి = రెండు భాషల వాక్య లక్షణాలు కలిగినవి

| క్రమ సంఖ్య | డేటాలోని వాక్యసంఖ్య | బైబిలు వాక్య సంఖ్య (లూకా) | కొత్త నిబంధన అనువాదం : వాక్యలక్షణాలు | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 1. | NT-1 | 1:16 | ల | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 2. | NT-2 | 1:26 | మి | ల | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | మూ | ల | ల | ల | ల |
| 3. | NT-3 | 1:46 | మూ | మూ | ల | ల | ల | ల | మూ | మూ | మూ | మూ | ల | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ |
| 4. | NT-4 | 1:66 | మూ | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మూ |
| 5. | NT-5 | 2:6 | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | ల | ల | ల | మి | ల | ల | ల | ల | ల | ల |
| 6. | NT-6 | 2:26 | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 7. | NT-7 | 2:46 | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మూ | ల | ల | మూ | ల | ల | ల | ల |
| 8. | NT-8 | 3:14 | మి | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మూ | ల |
| 9. | NT-9 | 3:34 | మూ | ల | ల | మూ | మూ | ల | ల | ల | ల | ల | * | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 10. | NT-10 | 4:16 | ల | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 11. | NT-11 | 4:36 | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 12. | NT-12 | 5:12 | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 13. | NT-13 | 5:32 | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మూ | ల |
| 14. | NT-14 | 6:13 | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 15. | NT-15 | 6:33 | మూ | ల | మూ | మూ | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మి | ల | ల | ల | ల |

మూ : మూలభాషా వాక్యలక్షణాన్ని ఎక్కువగా అనుసరించినవి; ల : లక్ష్యభాషా వాక్యలక్షణాన్ని అనుసరించినవి; మి = రెండు భాషల వాక్య లక్షణాలు కలగినవి

| క్రమ సంఖ్య | డేటాలోని వాక్యసంఖ్య | బైబిలు వాక్య సంఖ్య (లూకా) | కొత్త నిబంధన అనువాదం : వాక్యలక్షణాలు | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 16. | NT-16 | 7:4 | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మూ | ల | ల | ల | మూ |
| 17. | NT-17 | 7:24 | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మూ |
| 18. | NT-18 | 7:44 | మూ | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 19. | NT-19 | 8:14 | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 20. | NT-20 | 8.34 | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మూ | ల | మూ | ల | ల | ల | ల |
| 21. | NT-21 | 8:54 | ల | మూ | ల | ల | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 22. | NT-22 | 9:18 | ల | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 23. | NT-23 | 9:38 | మూ | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 24. | NT-24 | 9:58 | ల | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మూ | ల | ల | ల | ల | ల | ల | ల |
| 25. | NT-25 | 10:16 | మూ | మూ | ల | ల | ల | ల | మూ | మూ | మూ | మూ | ల | ల | మూ | మూ | మూ | ల | ల | ల | ల |
| 26. | NT-26 | 10:36 | ల | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 27. | NT-27 | 11:14 | మూ | మూ | ల | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | * |
| 28. | NT-28 | 11:34 | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మూ | ల | * |
| 29. | NT-29 | 11:54 | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 30. | NT-30 | 12:20 | మూ | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మూ |

మూ : మూలభాషా వాక్యలక్షణాన్ని ఎక్కువగా అనుసరించినవి; ల : లక్ష్యభాషా వాక్యలక్షణాన్ని అనుసరించినవి; మి = రెండు భాషల వాక్య లక్షణాలు కలిగినవి

| క్రమ సంఖ్య | డేటాలోని వాక్యసంఖ్య | బైబిలు వాక్య సంఖ్య (లూకా) | కొత్త నిబంధన అనువాదం : వాక్యలక్షణాలు | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 31. | NT-31 | 12:40 | మూ | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మూ | ల | ల |
| 32. | NT-32 | 13:1 | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 33. | NT-33 | 13:21 | ల | ల | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 34. | NT-34 | 14:6 | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మూ | ల | ల | మూ | ల | మూ | మూ | మూ | మూ | మూ |
| 35. | NT-35 | 14:26 | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 36. | NT-36 | 15:11 | ల | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | మూ | ల | మూ | ల | ల | మూ |
| 37. | NT-37 | 15:31 | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 38. | NT-38 | 16:19 | మూ | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 39. | NT-39 | 17:8 | మి | మి | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 40. | NT-40 | 17:28 | ల | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మూ |
| 41. | NT-41 | 18:11 | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 42. | NT-42 | 18:31 | ల | మూ | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 43. | NT-43 | 19:8 | ల | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 44. | NT-44 | 19:28 | ల | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 45. | NT-45 | 19:48 | మి | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మి | ల | ల | ల | ల |

మూ : మూలభాషా వాక్యలక్షణాన్ని ఎక్కువగా అనుసరించినవి; ల : లక్ష్యభాషా వాక్యలక్షణాన్ని అనుసరించినవి; మి = రెండు భాషల వాక్య లక్షణాలు కలిగినవి

| క్రమ సంఖ్య | డేటాలోని వాక్యసంఖ్య | బైబిలు వాక్య సంఖ్య (లూకా) | కొత్త నిబంధన అనువాదం : వాక్యలక్షణాలు | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 46. | NT-46 | 20:20 | మి | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 47. | NT-47 | 20:40 | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 48. | NT-48 | 21:13 | మి | మి | మి | మి | మి | మి | మి | మి | మి | మి | మి | మి | మి | మి | మి | మి | మి | మి | మి |
| 49. | NT-49 | 21:33 | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ | మూ |
| 50. | NT-50 | 22:15 | మి | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మూ | ల | మూ | ల | ల | ల | మూ |
| 51. | NT-51 | 22:35 | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 52. | NT-52 | 22:55 | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 53. | NT-53 | 23:4 | ల | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | మూ | ల | ల | ల | ల | ల | ల |
| 54. | NT-54 | 23:24 | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 55. | NT-55 | 23:44 | ల | మి | మి | ల | ల | ల | ల | మి | మి | మి | మి | మి | మి | మి | మి | మి | మి | మి | మి |
| 56. | NT-56 | 24:8 | ల | ల | ల | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 57. | NT-57 | 24:28 | ల | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| 58. | NT-58 | 24:48 | మూ | ల | మూ | మూ | మూ | మూ | మూ | మూ | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల | ల |
| | | | | | | | | | | | | | | | | | | | | | |

మూ : మూలభాషా వాక్యలక్షణాన్ని ఎక్కువగా అనుసరించినవి; ల : లక్ష్యభాషా వాక్యలక్షణాన్ని అనుసరించినవి; మి = రెండు భాషల వాక్య లక్షణాలు కలిగినవి

| క్రమ సంఖ్య | డేటాలోని వాక్యసంఖ్య | బైబిలు వాక్యసంఖ్య (ఆదికాండము) | పాతనిబంధన : యథామూల/స్వేచ్ఛానువాదాలు | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1. | OT-1 | 1:6 | య- | య- | స్వే- | స్వే- | స్వే- | య- | య- | స్వే- | స్వే- | స్వే- |
| 2. | OT-2 | 1:26 | య | య | య- | య- | య- | య- | య- | స్వే- | స్వే- | స్వే- |
| 3. | OT-3 | 2:15 | య- | య | య | య | య | స్వే | స్వే- | స్వే | స్వే | స్వే- |
| 4. | OT-4 | 3:10 | య | య- | య- | య- | య- | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే |
| 5. | OT-5 | 4:6 | య | య- | య- | య- | య- | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే |
| 6. | OT-6 | 4:26 | య- | య- | య- | య- | య- | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే- |
| 7. | OT-7 | 5:20 | య- | య | య- | య- | య- | య- | య- | స్వే- | స్వే- | స్వే- |
| 8. | OT-8 | 6:8 | య | య | య- | య- | య- | య | స్వే- | స్వే- | స్వే- | స్వే- |
| 9. | OT-9 | 7:6 | య- | య | య- | య- | య- | స్వే- | స్వే- | స్వే | స్వే | స్వే- |
| 10. | OT-10 | 8:2 | య- | య | య | య | య | య | య- | స్వే- | స్వే- | స్వే- |
| 11. | OT-11 | 8:22 | య- | య | య | య- | య- | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే- |
| 12. | OT-12 | 9:20 | య- | య- | య- | య- | య- | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే- |
| 13. | OT-13 | 10:11 | య- | య- | య- | య- | య- | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే- |
| 14. | OT-14 | 10:31 | య- | య | య- | య- | య- | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే- |
| 15. | OT-15 | 11:19 | య- | య- | య- | స్వే- | య- | య- | య- | స్వే | స్వే | స్వే- |

య: విషయం సమానంగా గల యథానువాదం; స్వే: విషయం సమానంగా గల స్వేచ్ఛానువాదం; + అదనపు విషయం; - విషయం కొంత వదలివేయటం

| క్రమ సంఖ్య | డేటాలోని వాక్యసంఖ్య | బైబిలు వాక్య సంఖ్య (లూకా) | కొత్త నిబంధన :యథామూల/ స్వేచ్ఛానువాదాలు | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 1. | NT-1 | 1:16 | య | య- | య | య | య | య | య | య | య | య | స్వే- | స్వే- | స్వే- | స్వే | స్వే | స్వే | స్వే- | స్వే+ | య |
| 2. | NT-2 | 1:26 | య+ | య- | య | య- | య- | య- | య- | య- | య- | య- | స్వే- | స్వే | స్వే | స్వే- | స్వే- | స్వే- | స్వే+ | స్వే+ | య- |
| 3. | NT-3 | 1:46 | య- | య- | య- | య- | య | య | య | య | య | య | స్వే+ | స్వే+ | స్వే+ | స్వే+ | స్వే+ | స్వే+ | స్వే+ | స్వే- | య- |
| 4. | NT-4 | 1:66 | య | య- | య | య | య | య | య | య | య | య | స్వే+ | స్వే- | స్వే+ | స్వే | స్వే | స్వే | స్వే- | స్వే- | య- |
| 5. | NT-5 | 2:6 | య+ | య+ | య+ | య | య | య | య- | య- | య- | య- | స్వే- | స్వే | స్వే- | స్వే- | స్వే+ | స్వే- | స్వే- | స్వే- | య- |
| 6. | NT-6 | 2:26 | య- | య- | య | య | య | య | య | య | య | య | స్వే+ | స్వే | స్వే | స్వే | స్వే | స్వే | స్వే+ | స్వే+ | య |
| 7. | NT-7 | 2:46 | య+ | య | య+ | య | య | య | య | య | య | య+ | స్వే+ | స్వే+ | స్వే | స్వే+ | స్వే+ | స్వే+ | స్వే | స్వే- | య |
| 8. | NT-8 | 3:14 | య- | య | య+ | య+ | య+ | య+ | య+ | య+ | య+ | య+ | స్వే- | స్వే- | స్వే- | స్వే | స్వే+ | స్వే | స్వే+ | స్వే+ | య+ |
| 9. | NT-9 | 3:34 | య | య | య | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే- | * | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే | య- |
| 10. | NT-10 | 4:16 | య- | య | య- | య- | య- | య- | య- | య- | య- | య- | స్వే- | స్వే- | స్వే+ | స్వే- | స్వే- | స్వే | స్వే+ | స్వే+ | య- |
| 11. | NT-11 | 4:36 | య- | య | య+ | య- | య- | య- | య- | య- | య | -య- | స్వే- | స్వే | స్వే+ | స్వే- | స్వే- | స్వే | స్వే+ | స్వే+ | య- |
| 12. | NT-12 | 5:12 | య- | య- | య- | య- | య- | య- | య- | య- | య- | య- | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే- | య- |
| 13. | NT-13 | 5:32 | య- | య- | య- | య+ | య+ | య+ | య+ | య+ | య+ | య+ | య- | స్వే+ | స్వే | +స్వే+ | స్వే+ | స్వే+ | స్వే+ | స్వే+ | య+ |
| 14. | NT-14 | 6:13 | య+ | య+ | య+ | య+ | య+ | య+ | య+ | య+ | య+ | య+ | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే | స్వే- | స్వే- | య+ |
| 15. | NT-15 | 6:33 | య- | య | య- | య- | య- | య- | య- | య- | య- | య- | స్వే- | స్వే- | స్వే- | స్వే- | స్వే | స్వే- | స్వే- | స్వే | య- |

య: విషయం సమానంగా గల యథానువాదం; స్వే: విషయం సమానంగా గల స్వేచ్ఛానువాదం; + అదనపు విషయం; - విషయం కొంత వదిలివేయటం

# ఆరవ అధ్యాయం

# పర్యాలోకనం

# 6. పర్యాలోకనం

ఈ అధ్యాయంలో పరిశోధనకై గ్రహించి అధ్యయనం చేసిన ముఖ్యవిషయాలను, పరిశోధన లో వెలువడిన అంశాలనూ క్రోడీకరించటం జరుగుతుంది. పరిశోధనాంశం *తెలుగు బైబిలు : అనువాదాలు భాషాపరిశీలన* గనుక అనువాదాలలోని భాషకు సంబంధించిన విశేషాంశాలను మాత్రమే చర్చించి, అనువాద సమస్యలమీద దృష్టిని ఎక్కువగా కేంద్రీకరించటం జరిగింది. ముఖ్యంగా మతపరిభాషను సూక్ష్మంగా విశ్లేషించటం జరిగింది.

## అధ్యయన సారాంశం

మొదటి అధ్యాయం : *పరిచయం*

పరిచయంలో ఈ కింది అంశాలు పొందుపరచబడ్డాయి :

'తెలుగు' పద వ్యుత్పత్తి పరిచయం --

'బైబిలు' పద వ్యుత్పత్తిని పరిచయంచేసి కాథలిక్, ప్రొటెస్టంట్ శాఖల వారి బైబిలు లోని పాత, కొత్త నిబంధనలు ఒక పట్టికలో ప్రదర్శించబడ్డాయి.

అప్రమాణ (Apocripha) బైబిలు గ్రంథాల పట్టిక --

1995వ సంవత్సరం ఆరంభానికి ప్రపంచంలోని 2173 భాషలలోనికి

కొన్నింటిలో పూర్తిగాను/ కొన్నింటిలో పాక్షికంగానూ (కొంత భాగంమాత్రమే) - అనువాదంచేశారన్న సమాచారం --

'అనువాదం' నిర్వచనాలు --

మతగ్రంథానువాదానికి సంబంధించిన చర్చ - అనువాద వాఙ్మయ విభజన: అ) శాస్త్రగ్రంథాలు, ఆ) మతగ్రంథాలు, ఇ) మతప్రచార గ్రంథాలు ఈ) సాహిత్య గ్రంథాలు --

అధ్యయన ప్రణాళిక

భారతదేశంలో అందుబాటులో ఉన్న పాతనిబంధన గ్రంథానికి 10 అనువాదాలు, కొత్త నిబంధన గ్రంథానికి 19 అనువాదాల వివరాలు --

క్షేత్రపరిశీలనలో భాగంగా సందర్శించిన గ్రంథాలయాల పట్టిక --

రెండవ అధ్యాయం : *బైబిలు అనువాదాల చరిత్ర*

బైబిలు అనువాదాల చరిత్రలో ఈ క్రింది అంశాలు పొందు పరచబడ్డాయి:

ప్రపంచ బైబిలు అనువాదాల చరిత్రకు సంబంధించిన ముఖ్య ఘట్టాలు-

ఇతర భాషలలో వచ్చిన అనువాదాల సమాచారం --

ఆంగ్ల బైబిలు అనువాదాల ముఖ్యఘట్టాలు --

వీటి సమీక్షతో పాటు తెలుగు బైబిలు అనువాదాలను గురించిన సమగ్రమైన చర్చ --

తెలుగు బైబిలు అనువాదాల ముద్రణ ఆరంభం (1812) నుంచి 1993 వరకు వచ్చిన అనువాదాల చరిత్రను తెలుపుతూ స్థూల మైన చర్చ --

బెంజమిన్ షూల్జి, ఫిలిప్ ఫెబ్రియస్, కెప్టెన్ డాడ్స్, విలియం కేరీ, అగస్టస్ డెస్ గ్రాంజెస్, జార్జిక్రెన్, చార్లెస్ ఫిలిప్ బ్రౌన్, జాన్ గోర్డన్, ఎడ్వర్డ్ ప్రిచెట్, జె.యస్. వార్డ్‌లా, విలియంహోవెల్, మొదలైన విదేశీఅనువాదకుల కృషి -

సంస్థలు చేయించిన అనువాదాలు: బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా, మద్రాస్ సహాయక సొసైటీ, గ్రేస్ మినిస్ట్రీస్, ఆంధ్ర కాథలిక్ బైబిలు సంఘం, లివింగ్ బైబిల్ ఇండియా, వరల్డ్ బైబిల్ సొసైటీ, గాస్పల్ లిటరేచర్, ఆడిసన్ అండ్ కో, సెయింట్ జాన్స్ ప్రెస్, ట్రినిటేరియన్ బైబిల్ సొసైటీ, సెరంపూర్ మిషన్ ప్రెస్, మొదలైనవాటి అనువాదాల చరిత్ర --

1835, 1844, 1865, 1879, 1894,1904 లలో సవరణసంఘాలకృషి -

కొండవీటి వేంకటకవి, గుడిపాటి వెంకలాచలం, జి.ఆర్.లార్స్, ఫాదర్ పూదోట జోజయ్య, మొదలైన దేశీయ అనువాదకులు తెలుగుచేసిన బైబిలు గ్రంథాల చరిత్ర --

మూడవ అధ్యాయం - *తెలుగు బైబిలు అనువాదాలు : చారిత్రక వర్ణనాత్మక భాషాంశాలు*

మూడవ అధ్యాయంలో ఈ కింది అంశాలు చర్చించబడ్డాయి.

తెలుగు బైబిలు అనువాదాలలోని లిపి విశేషాలు:

అ) గుడి, ఎత్వం, ఏత్వం, ఒత్వం, కుడివైపు రాయటం, ఆ) రేఫకు బదులు వలపల గిలక రాయటం -

గుణింతం: లేఖ్యాక్షర సంకోచం - అ)ఉచ్చారణ సంబంధమైనవి ఆ) ఉచ్చారణతో సంబంధంలేనివి --

వర్ణ నిరూపణ : అ) దేశ్య, తద్భవ అన్యదేశ్యవిభాగం ఆ) తత్సమ విభాగం అచ్చుల, హల్లుల పట్టికలు --

భాషాగతభేధాలు - అన్యదేశ్యాలలోని వర్ణ/లేఖన విశేషాలు --

వర్ణాలలో మార్పులు: ఒక అచ్చుకు బదులు వేరొక అచ్చునూ, హల్లుకు బదులు వేరొక హల్లునూ రాయటం --

పదాలూ పదబంధాలూ: కృతక ప్రామాణిక రూపాలను, హలంత పదాలను వైదిక బ్రాహ్మణ మాండలికరూపాలను తత్సమ, మిశ్రమ, ఆచ్ఛిక సమాసాలను, నూత్న పదాలను పదబంధాలను ప్రయోగించటం --

రూప నిర్మాణాంశాలు : నామం

అ) మహదేక వచన ప్రత్యయంగా తత్సమాలమీద ఉత్వం, బిందుపూర్వక 'డు' చేరటం ఆ) దేశ నామానికి 'డు' చేరటం ఇ)సంయుక్త ప్రత్యయాలను ప్రయోగించటం,

రూప నిర్మాణం : క్రియ అ) భూతకాలిక గ్రాంథిక రూపాలను వాడటం ఆ) భూతకాలిక మాండలిక రూపాలను వాడటం --

నాల్గవ అధ్యాయం - మతపరిభాష : సమానార్థకత్వ విశ్లేషణ

ఈ అధ్యాయంలో కింది అంశాలు చర్చించబడ్డాయి.

క్రైస్తవ మత సంబంధమైన పారిభాషిక పదాలను విశ్లేషించటానికి ఎన్నుకొన్న నాలుగు సీమలు:

అ) రూప సంబంధి అంశాలు ఆ) ప్రమేయాత్మక అంశాలు, ఇ) అర్థపరమైన అంశాలు, ఈ) సమానార్థక అంశాలు.

ఇవి భాషావిజ్ఞానం, వ్యవహార విజ్ఞానం(pragmatics), అర్థ విజ్ఞానం, అనువాద విజ్ఞానం అనే నాల్గు ప్రధాన క్షేత్రాల నుంచి 33 కొలమానాలను గ్రహించి వాటిని ఆధారంచేసుకొని అధ్యయన సామగ్రిలో వచ్చిన మత పారిభాషిక పదాలను విశ్లేషించి పట్టికలో ప్రదర్శించటం జరిగింది.

ఐదవ అధ్యాయం : వాక్యగత సమస్యలు

ఈ అధ్యాయంలో కింది అంశాలు చర్చించబడ్డాయి.

వాక్యగతమైన అనువాద సమస్యలు - సామాన్య వాక్యాలు సంశ్లిష్ట వాక్యాలు, సంయుక్త వాక్యాలు అనే భేదాలను ప్రమాణంగా తీసుకొని మూల వాక్యాలతో పోల్చి భాషాపరమైన సమస్యలను విశ్లేషించటం జరిగింది. అధ్యయన సామగ్రిలోనించి కొన్ని వాక్యాలను మచ్చు(sample) గా గ్రహించి, అనువాదాలలోని వాక్యాలు మూలభాషలోని వాక్యనిర్మాణ లక్షణాలను కలిగి ఉన్నాయా లక్ష్య భాషాలక్షణాలను కలిగిఉన్నాయా? అనే అంశాలను, అనువాదకులు యథానువాద పద్ధతిలో తెలుగు చేశారా? లేక స్వేఛానువాదాన్ని అనుసరించారా? అనే అంశాలను వేరువేరుగా అధ్యయనం చేసి ఆ ఫలితాలను రెండు పట్టికలలో పొందు పరచటం జరిగింది.

## అధ్యయనంలో తేలిన అంశాలు

బైబిల్ గ్రంథాన్ని తెలుగుచేయలానికి మొదట పూనుకున్నవారు విదేశీయులైన క్రైస్తవ మిషనరీలు. వారు భారతదేశానికి వచ్చిస్థానికులతో కలిసి మెలసి పనిచేస్తూ వారి భాషలను నేర్చుకొని వారికి బైబిలును వారివారి భాషలలో అందించాలనే ఉద్దేశంతో ఆయా భాషలలోనికి బైబిలు గ్రంథాన్ని అనువదిచే పనిని చేపట్టారు. సాధారణ ప్రజానీకంతో కలిసి పనిచేయటం వల్ల, అలా పనిచేస్తూ వారి భాషలను నేర్చుకొనటంవల్ల, ఈ విదేశీయ మిషనరీలు నేర్చుకున్న స్థానిక భాషలలో కేవలం సామాన్య ప్రజల వాడుక నుడికారమే చోటుచేసుకున్నది. అందువల్ల సామాన్యంగా పండితులు ఆదరించే గ్రాంథిక భాష వీరికి దూరంగానే ఉండిపోయింది. ఈ లక్షణం మొదటి తరం అనువాదాలలో స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. ఈ విధంగా అనువదించబడ్డ అనువాదాలు *పాత నిబంధన* మొదటి రెండు అనువాదాలు [OT(1, 2)], *క్రొత్త నిబంధన* మొదటి మూడు అనువాదాలు[NT(1, 2, 3)].

అనువాదకులు విదేశీయులు కావటంవల్ల వారి భాషలోని అచ్చులలో లేని హ్రస్వ దీర్ఘ భేదాన్ని గుర్తించలేకపోవటం ఈ అనువాదాలలో చాలా సందర్భాలలో కనిపిస్తుంది.

భాష మీద సరైన అవగాహన లేకపోవటంవల్ల భాషకూ శైలికి సంబంధించిన కొన్ని ప్రత్యేకమైన లక్షణాలు చోటు చేసుకున్నాయి. వాటిలో ముఖ్యమైనవి:

అ) వ్యావహారిక - గ్రాంథిక సాంకర్యం ఆ) వ్యావహారిక నుడికారానికై ప్రయత్నించి విఫలమైన వైనం. ఇ) గ్రాంధిక - వ్యవహారిక శైలి సాంకర్యం వల్ల ఏర్పడిన కృత కత్వం. ఈ) ఉచ్చారణావిధేయంగా రాయటానికి ప్రయత్నించటం. ఉ) పదాల ఎంపికలోనూ వాటి ప్రయోగంలోనూ కొన్ని లోపాలు, ఊ) విభక్తి ప్రత్యయాలనూ, సముచ్చయాలనూ ప్రయోగించటంలో లోపాలు.

ఆ తరువాత భాష మీద అధికారాన్ని పెంపొందించుకొని ఈ అనువాదాలకు సవరణలు చేయటం జరిగింది. అల్లా వెలువడిన అనువాదాలు NT(4, 5). ఇంతవరకు బైబిలు అనువాదాలలో మొదటి దశగా గుర్తించవచ్చు.

రెండవ దశలో గ్రాంథిక శైలి చోటుచేసుకోటం కనిపిస్తుంది. ఇందులోకూడా కొంత గ్రాంథిక వ్యావహారిక మిశ్రమం OT(3), తర్వాత వాటిని సవరించుకొని లక్షణబద్ధమైన గ్రాంథిక శైలిని అనుసరించటం కనిపిస్తుంది. ఈ అనువాదాలలో విద్యావంతులైన స్థానికుల పాత్రకూడా ఉంది.

మూడవ దశలో వ్యావహారిక భాషలో బైబిలును తెలుగుచేయటం కనిపిస్తుంది. సాధారణంగా ఇవి వ్యక్తులు చేపట్టిన అనువాదాలు. ప్రసిద్ధ రచయిత గుడిపాటి వెంకటచలం (చలం) చేసిన అనువాదం NT(11) ఇందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చు.

నాల్గవ దశలో మళ్ళి సరళ గ్రాంథికం ఉపయోగించబడింది. నేడు ప్రచారంలో ఉన్నది, పాత నిబంధన కొత్త నిబంధన కలిపి 1990 లో ముద్రించబడినవి అయిన బైబిలు గ్రంథం [OT(9), NT(17)] ఈ దశకు చెందినదే.

ఐదవ దశ కూడా ప్రారంభమైంది కాని అది ఇంకా స్థిరపడలేదు. పూర్తిగా వ్యావహారిక శైలిలో తెలుగు నవలలలోని శైలి వంటి శైలితో అనువదించటం ఈ దశ లక్షణంగా చెప్పవచ్చు. 1990 లో వెలువడిన

OT(10), 1993 లో వెలువడిన NT(18) ఈ దశకు చెందినదే. ఈ అనువాదాలు అంతగా ప్రజాదరణ పొందలేదు.

# ఉపయుక్త గ్రంథ సూచి

# ఉపయుక్త గ్రంథ సూచి

## తెలుగు


1. అనంతరామశాస్త్రి, నేతి. 1982. *శ్రీనాథ భాషా పరిశీలన*. గుంటూరు: అరుణ పబ్లికేషన్స్.

2. ఆరుద్ర. 1990. *సమగ్రాంధ్ర సాహిత్యం*. తొమ్మిదవ సంపుటం. విజయవాడ : ప్రజాశక్తి బుక్ హౌస్.

3. కందప్పచెట్టి, ఎమ్. 1982. 'శాసనభాషా పరిణామం'. కృష్ణమూర్తి 1979 లో. పుటలు 103 - 172.

4. కృపాచారి, గుజ్జర్లమూడి. 1988. *తెలుగు సాహిత్యానికి క్రైస్తవుల సేవ*. గుంటూరు : రచయిత.

5. కృష్ణమూర్తి, భద్రిరాజు (సం.). 1979. *తెలుగు భాషా చరిత్ర*. హైదరాబాదు : ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమీ.

6. గోపాల కృష్ణయ్య, వడ్లమూడి. 1955. *ధ్వని - లిపి పరిణామం*. విజయవాడ : ఆంధ్ర గ్రంథాలయ ట్రస్టు.

7. చిన్నయ సూరి, పరవస్తు. *బాలవ్యాకరణము*.

8. జాన్‌రత్నము, టి. 1963. *బైబిలు గ్రంథచరిత్ర*. గుంటూరు: క్రైస్తవ మత విద్యా వాఙ్మయ బోర్డు, ఆంధ్ర ఇవాంజలికల్ లూథరన్ సంఘం.

9. జోగి సోమయాజి, గంటి. 1947. *ఆంధ్ర భాషావికాసము*. వాల్తేరు: ఆంధ్ర విశ్వకళాపరిషత్.

10. జోసయా రామాంజులు, ఎం. 1952. *బైబిల్ దొరికిన విధము*. మద్రాసు: ది క్రిష్టియన్ లిటరేచర్ సొసైటి ఫర్ ఇండియా.

11. దొణప్ప, తూమాటి. 1972. *భాషాచారిత్రక వ్యాసావళి*. హైదరాబాదు: అభినందన సమితి

12. నారాయణరావు, చిలుకూరి. 1937. *ఆంధ్ర భాషా చరిత్రము*. వాల్తేరు: ఆంధ్ర విశ్వకళాపరిషత్.

13. పెద్దన, ఎన్నకోట. *కావ్యాలంకార చూడామణి*.

14. రంగనాథాచార్యులు, కె.కె. 1979. 'శాసనభాషా పరిణామం'. కృష్ణమూర్తి 1979 లో. పుటలు 173 - 205.

15. రాధాకృష్ణ, బూదరాజు.1979 'ప్రాచీనాంధ్రం : 'శాసనభాషా పరిణామం'. కృష్ణమూర్తి 1979 లో. పుటలు 52 - 102.
16. రామచంద్ర, తిరుమల. 1990. *మన లిపి పూర్వోత్తరాలు.* హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
17. రామనరసింహం, పరిమి. 1977. 'మైసూరు తెలుగు'. *అనంతరాగం.* (సం.) ఆర్వీయస్. సుందరం, ఘట్టమరాజు అశ్వత్థనారాయణ, శివలెంక శ్రీరామచంద్రమూర్తి. బెంగుళూరు : రాళ్ళపల్లి అభినందన సమితి.
18. రామారావు, చేకూరి. 1975 *తెలుగు వాక్యం.* హైదరాబాదు : ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమీ.
19. విద్యానాథుడు. *ప్రతాపరుద్రీయము.*
20. వీరభద్ర రావు, కొత్తపల్లి.1963 *సి.పి.బ్రౌన్.* హైద్రాబాదు : ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ.
21. శశికళ, పి. 1986 *నాచనసోముని ఉత్తరహరివంశము - భాషానుశీలనము.* (పి ఎచ్.డి సిద్ధాంత గ్రంథం, అముద్రితం) మద్రాసు విశ్వవిద్యాలయం, మద్రాసు.
22. శ్రీహరి, రవ్వా. 1995 *వాడుక తెలుగులో అపప్రయోగాలు.* హైద్రాబాదు : వరరుచి పబ్లికేషన్స్.
23. హనుమచ్ఛాస్త్రి, జానమద్ది. 1992. *సి.పి. బ్రౌను చరిత్ర.* హైదరాబాదు : తెలుగు అకాడెమి.

ENGLISH

1. Barber, Charles. 1975. *The Story of English Language.* London : ELBS and PAN Books.
2. Baugh, Albert C. and Cable, Thomas. 1983. *The History of English Language.* London : Roulted and Kegan Paul.
3. Catford, J.C. 1965. *A Linguistic Theory of Translation.* London: Oxford University Press.
4. Clerk, John Williams. 1970. *Early English : A Study of Old and Middle English.* London : Tombridge Printers.
5. Crystal, David. 1987. *The Cambridge Encyclopaedia of Language.* Cambridge : Cambridge University Press.
6. *Historical Catalogue of Printed Christian Scriptures in the Languages of Indian Sub-Continent.* London : The Brit-

ish and Foreign Bible Society.
7. Hooper, J.S.M. 1963. *Bible Translation in India, Pakistan and Ceylon.* London: Oxford University Press.
8. Newmark, Peter. 1981. *Approaches to Translation.* Oxford : Pergamon Press.
9. Nida, E.A. 1961. *Bible Translating.* London : United Bible Societies.
10. Nida, E.A. 1964. *Towards a Science of Translation.* Leiden : E.J. Brill
11. Nida, E.A. and Taber, Charles R. 1974. *The Theory and Practice of Translation.* Leiden : E.J. Brill.
12. *The Scriptures of the World.* United Bible Societies, London. 1991.
13. Subbarao, G. 1954. *Indian Words in English - A Study in Indo-British Cultural and Linguistic Relations. London :* Oxford University Press.
14. Sunilkumar Chattergy. 1991. *William Carey and Awakening in India.* Unpublished work. (Carey Library, Serampur).
15. *The American Heritage Dictionary of the English Language.*
Ed. William Morris. American Heritage Publishing Co., Inc. New York. 1969-70.
16. Wrenn, C.L. 1978. *The English Language.* Cambridge : Cambridge University Press.